# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురు వారం, ఫిబ్రవరి 23, 2012

పదహారవ సమావేశము, సంపుటము I I, న ంబరు. 7

ఖరనామ సం. మాఘ శు. 2

**THURSDAY, THE 23RD FEBRUARY, 2012**

**SIXTEENTH SESSION, VOLUME I I, NO. 7**

**4 PALGUN, 1933 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ బి. చెంగల్‌రాయుడు<br>శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ జి. వెంకటక్రిష్ణ<br>శ్రీ బాలకృష్ణమాచార్యులు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర్ రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్.ఎ. షఫీ<br>శ్రీ ఎమ్. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |

శ్రీ సూరజ్ బహదూర్

శ్రీ కె. రాజ్‌కుమార్

శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి

శ్రీ ఎస్. రామనరసింహం

| | | |
|---|---|---|
| **మార్షల్** | ః | శ్రీ సి.హెచ్.వి. శెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పి. శివదీక్ష |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## గురువారం, ఫిబ్రవరి 23, 2012

## విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః

    విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.

3. పిటీషన్స్ .

4. బడ్జెటుపై సాధారణ చర్చ.

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## 2012, ఫిబ్రవరి 23వ తేది, గురు వారం

## పదహారవ సమావేశపు ఏడవ రోజు

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

– – –

MR.CHAIRMAN: Now, Question Hour. All the five Adjournment Motions have been disallowed.

The first adjournment motion notice given by Sri Jalli Wilson Garu regarding the need to enhance the Age limit to 39 years for the candidates appearing for all the Government and Teachers Posts has been disallowed.

The second adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding the need to regularise the services of outsourcing employees working in Universities and in Government has been disallowed.

The third adjournment motion notice given by Sri Naradasu Laxman Rao Garu regarding the need to discuss about the Implementation of Assurances given by the Government during Sakala Janula Samme has been disallowed.

The fourth adjournment motion notice given by Sri M.V.S. Sarma Garu regarding the need to regularize the Services of Contract and Outsourcing Employees working in various Departments and to implement the G.O.Ms.No.3 has been disallowed.

The fifth and the last adjournment motion notice given by Sri K.S. Lakshmana Rao Garu regarding the need to fill-up the vacant Lecturer Posts in various Aided Degree Colleges in the State has also been disallowed.

(టీఆర్ఎస్ సభ్యులు శ్రీ నారదాసు లక్ష్మణరావు "తెలంగాణ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి" అనే ప్లకార్డ్‌ను ప్రదర్శించసాగారు.)

(ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ చేరుపల్లి సీతారాములు, జల్లి విల్సన్, ఎం.వి.ఎస్. శర్మ శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు తమ, తమ స్థానాలలో నిలబడి తామిచ్చిన వాయిదా తీర్మానాలపై మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరసాగారు.)

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా..

మిస్టర్ ఛైర్మన్ : సీతారాములు గారూ, రూల్ బుక్‌ను ప్రక్కన పెట్టండి. నా మాట విను.

శ్రీ జల్లి విల్సన్ ః అన్ని రూల్ ప్రకారమే అంటే ఎలా?

మిస్టర్ ఛైర్మన్ ః సీతారాములు గారూ, మీ ప్రక్కన ఉన్న వ్యక్తిని చూడండి. ప్లకార్డ్ పట్టుకొని ఉన్నారు. విల్సన్ గారు ఒక నిమిషం మాట్లాడండి.

శ్రీ జల్లి విల్సన్ ః అధ్యక్షా, ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో ఓబీసీలకు వయోపరిమితి 34 సంవత్సరాలని నిర్ధారణకు రావడం జరిగింది. గతంలో 2004 నుండి 2011 వ సంవత్సరం వరకు ఓసీలకు వయోపరిమితి పెంచడం జరిగింది. అప్పుడు పెంచిన విధంగా, 39 సంవత్సరాలుగా ఉన్న వయోపరిమితిని ఇప్పుడున్న ప్రభుత్వం 34 సంవత్సరాలు చేసి మరల రెండు సంవత్సరాలు పెంచి 36 సంవత్సరాలు చేశామని చెప్పడం జరుగుతోంది. ఇప్పుడు ఓబీసీలకు వయోపరిమితిని 39 సంవత్సరాలకు పెంచవలసిందిగా, అలాగే ఎస్సీ,ఎస్టీ, బీసీ అభ్యర్థుల వయోపరిమితిని 44 సంవత్సరాలుగా నిర్ధారించి ప్రభుత్వ ఉద్యోగాలకు నియామకం చేసుకోవలసిందిగా ఈ సందర్భంగా తీర్మానం చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను. దీనిని దయచేసి యాక్సెప్ట్ చేసి ప్రభుత్వానికి తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ శాఖలలో షుమారు 5.50 లక్షల కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్స్‌లో పనిచేస్తున్న వారున్నారు. వీరందరూ దాదాపు 3 నుండి 10 సంవత్సరాల కాలంగా పనిచేస్తున్నారు. అయితే, ఈ మధ్యకాలంలో ప్రభుత్వం కొన్ని ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేయాలనే ఉద్దేశంతో నోటిఫికేషన్లు ఇస్తుంది. ఆ నోటిఫికేషన్స్‌కు సంబంధించి వివిధ శాఖలలో 3 నుండి 10 సంవత్సరాల కాలంగా కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్స్‌లో పనిచేస్తున్న వారిలో అర్హులైన వారున్నారు. వీరందరినీ రెగ్యులరైజ్ చేయాలనేది వాళ్ల జనరల్ డిమాండ్. వీరిలో అర్హులైన అభ్యర్థులతో ఖాళీలను భర్తీ చేయవచ్చు. కాని, ఆ అవకాశం వారికి ఇవ్వకుండా ప్రయత్నం చేస్తున్నటువంటి పరిస్థితి ఉంది. అందుచేత, రెగ్యులరైజ్ చేయాలని చాలా కాలం నుండి వాళ్లు పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తున్నారు. ఈ రోజు కూడా "చలో అసెంబ్లీ" కార్యక్రమం పెట్టారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని మీ ద్వారా కోరుతున్నాను.

మరొక విషయం.. కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్స్‌లో పనిచేస్తున్న వారిలో దాదాపు 1.50 లక్షల మంది మహిళలు కూడా ఉన్నారు. వీరికి మెటర్నిటీ లీవ్ కూడా ఇవ్వడం లేదు. లెక్క ప్రకారం జీతంతో కూడిన 180 రోజులు లీవ్ ఇవ్వాలి. కాని జీతం లేని 120 రోజులు మాత్రం లీవ్ ఇస్తున్నారు. ఇది చాలా అన్యాయం. మహిళల విషయంలో కూడా ఈ ప్రభుత్వం కనికరం చూపడం లేదు. అందుకని జీవో నెం.3ను అమలు పరచాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః సీతారాములు గారూ, నో మైక్. ఇంత సమయాన్ని తీసుకుంటే ఎలా? నీ ప్రక్కన ఉన్న విల్సన్ గారు ఎంత సమయాన్ని తీసుకున్నారు? మీరెంత సమయాన్ని తీసుకుంటున్నారు?

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, ఒక్క నిమిషం.

MR. CHAIRMAN: No Mike, Seetha Ramulu Garu. Presentation should be made in one or two minutes.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ః అధ్యక్షా, గత సంవత్సరంలో జరిపిన సకల జనుల సమ్మె సందర్భంగా సమ్మెను విరమింపచేయడానికి ఈ ప్రభుత్వం వాళ్లతో ఒక ఒప్పందం కుదుర్చుకొని కొన్ని హామీలను ఇవ్వడం జరిగింది. 42 రోజుల సమ్మె కాలాన్ని హాఫ్ పే లీవ్‌గా, ఎల్జిబుల్ లీవ్‌గా ప్రకటిస్తామన్నది. ఉద్యోగుల మీద పెట్టిన కేసులను ఎత్తి వేస్తామన్నది. సిక్స్ పాయింట్ ఫార్ములాకు వ్యతిరేకంగా డెప్యుటేషన్లను రద్దు చేస్తామన్నది. సహాయ నిరాకరణ సమయం లోపల జుడిషియల్ కమీషన్‌ను వేస్తామన్నది. ఉద్యోగుల మీద జరుపుతున్న వేధింపులను ఆపుతామన్నది. ఇంతవరకు ఆ హామీలను ఈ ప్రభుత్వం నెరవేర్చలేదు. వాళ్లు మరల సమ్మె చేయడానికి సిద్ధమై నిన్న మధ్యాహ్నం కూడా టోకెన్ స్ట్రైక్ చేయడం జరిగింది. కాబట్టి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః లక్ష్మణరావు గారూ, దీనిని గవర్నర్ ప్రసంగంపై మాట్లాడినప్పుడు ప్రస్తావించవచ్చు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, ఈరోజు కొన్ని వేల మంది కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్స్ ఉద్యోగులు హైదరాబాద్ వచ్చారు. కొన్ని సంవత్సరాలుగా వాళ్లు వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ, ఇప్పుడు ఏ ఉద్యోగానికి బయట అప్లయ్ చేసుకోవడానికి అర్హత లేని పరిస్థితిల్లో వాళ్లున్నారు. వారికి భవిష్యత్‌లో దారి చూపించాలనీ, జీవో నెం.3ను అమలు జరపాలని వారు కోరుతున్నారు. అదే విధంగా, పి.ఎఫ్., ఈఎస్ఐ., సెలవులు మొదలైన సౌకర్యాలను అమలు జరపాలని కోరుతున్నారు. కొత్త ఉద్యోగాలను కల్పిస్తామని చెప్పినప్పుడు.. ఇప్పటికే పనిచేస్తున్న వాళ్లకు ఉద్యోగ భద్రతను పశ్చిమ బెంగాల్ మరికొన్ని ఇతర రాష్ట్రాలు కలుగజేస్తున్నాయి. ఆ రాష్ట్రాలు కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్స్‌లో పని చేస్తున్న ఉద్యోగులను రిటైర్‌మెంట్ వయస్సు వచ్చే వరకు కొనసాగించి టైం స్కేల్, జీతాలు ఇచ్చే విధంగా జీవోలు తెచ్చాయి. అక్కడ సాధ్యమైనప్పుడు ఇక్కడెందుకు సాధ్యం కాదని ఈ 5.50 లక్షల మంది అడుగుతున్నారు. వాళ్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. సంక్షేమ పథకాలన్నింటిని

రాష్ట్రంలో చాలా పెద్ద ఎత్తున అమలు చేస్తున్న వారిలో వీరు కూడా ఉన్నారు. అయినా, వీరి సంక్షేమాన్ని ప్రభుత్వం పట్టించుకోకపోవడమనేది చాలా అన్యాయం కాబట్టి మంత్రివర్గం దీనిపై వెంటనే ఆలోచించి, వీళ్లందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నాం. వీరికి ఉద్యోగ భద్రత కల్పించడానికి ప్రభుత్వాన్ని ఒక రూపాయి కూడా అదనంగా ఖర్చు పెట్టమని మేము అడగడం లేదు. వీళ్లను "రోడ్డు మీదకు నెట్టం" అని ఒక హామీని ప్రభుత్వం ఇచ్చినట్లయితే, ఈ రోజు కొన్ని లక్షల కుటుంబాలు సంతోషంగా ఉంటాయి. మీరు దయచేసి దీనిని పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు ః అధ్యక్షా, రాష్ట్రంలో 179 ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలున్నాయి. వాటిలో గత 15 సంవత్సరాలనుండి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయలేదు. ప్రస్తుతం దాదాపు 4వేల లెక్చరర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ అంశంపై ఈరోజున పెద్ద ఎత్తున ఇందిరాపార్క్ దగ్గర ఆందోళన జరుగుతోంది. దీని మీద చర్చకు అనుమతించాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN ః Now, Question Hour, L.C.Q. No.6035 (51) is postponed at the request of the Member. Question No.3.

## టిటిడి ఆస్థులను లీజకిచ్చుట

ప్రశ్న నెం.6032(53)

శ్రీ రెడ్డి వారి రెడ్డప్ప రెడ్డి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) తిరుమల, తిరుపతి దేవస్థానం సొంతంగా కలిగివుండి నిర్వహిస్తున్న సికిందరాబాదు, బోయినపల్లిలోని శ్రీ వెంకటేశ్వర వేదాంత వర్ధిని కళాశాల దాని భవనాలలో కొన్నింటిని, కొంత స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు / సంస్థలకు లీజుకు ఇచ్చిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ సి. రామచంద్రయ్య)

అ) అవునండీ.

ఆ) సికిందరాబాదులో, బోయినపల్లిలోని శ్రీ వేంకటేశ్వర వేదాంత వర్ధిని కళాశాలలోని భవన నిర్మిత ప్రాంతం 1051.99 చదరపు మీటర్లు, ఖాళీ స్థలం 5097 చదరపు మీటర్ల విస్తీర్ణాన్ని మూడు సంవత్సరాల కాలపరిమితికి ఉచిత అద్దె ప్రాతిపదికపై శ్రీ మహర్షి రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వేదిక్ టెక్నాలజి (ఎస్ఆర్ఐవిటి) వినియోగించుకోవడానికి టి.టి.డి అనుమతించింది.

శ్రీ రెడ్డి వారి రెడ్డప్ప రెడ్డి : అధ్యక్షా, బోయినపల్లిలో టి.టి.డి కళాశాల దాదాపు ఆరు ఎకరాల స్థలంలో ఉంది. వేదిక్ స్టడీస్ పేరుతో ఒక ప్రయివేట్ వ్యక్తికి ఆ భవనాలను, ల్యాండ్‌ను ఇచ్చే అవసరం ఉందా? టి.టి.డి కి తిరుపతిలో సపరేట్‌గా వేదిక్ యూనివర్శిటీ ఉన్నప్పుడు, ఇక్కడ వందలాది మంది విద్యార్థులున్న కాలేజీలో టీటీడీ భవనాలను, స్థలాలను ప్రయివేట్ వ్యక్తులకు ఉచితంగా ఇచ్చే దానికి ప్రభుత్వానికి ఏ ఉద్దేశ్యం ఉంది? అతను ఏ వేదాలను రీసెర్చ్ చేస్తాడు సార్? తిరుమలలో దీనిపై టి.టి.డికి ఒక యూనివర్శిటీ ఉంది. Who has given this land and who is responsible for using the T.T.D Properties for their personal use? We want an assurance from the Hon'ble Minister that the properties will be taken back and handed over to the college for the purpose of hundreds of students and that such mistakes will not be committed in future Sir.

Sri C. Rama Chandraiah : Sir, T.T.D has got certain important objectives. One among which is propagation of Vedic Knowledge. So, in pursuance of that policy the then advisor to Dharmik Parishad i.e., P.V.R.K. Prasad has mooted an idea that he happened to visit the place and they are developing a NANO technology which is the need of the hour…..

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, తెలుగులో సమాధానమివ్వమని చెప్పండి. సార్, మొన్న తెలుగు భాషా దినోత్సవరం రోజున తెలుగులో మాట్లాడాలని మీరు కూడా చెప్పారు. మరల మంత్రివర్యులు ఇంగ్లీషులోనే మాట్లాడుతున్నారు.

శ్రీ సి. రామచంద్రయ్య : (రాజకుమారి గారిని ఉద్దేశించి) సప్లమెంటరీ ఇంగ్లీష్‌లో వచ్చింది కాబట్టి ఇంగ్లీష్‌లో రిప్లయ్ ఇస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : తెలుగులో సమాధానమిస్తారు. రాజకుమారి గారు కూర్చోండి.

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, దేవస్థానానికున్న కొన్ని ఆశయాలు, లక్ష్యాల మేరకు టి.టి.డి బోర్డు దీనిని చేపట్టడం జరిగింది. దీనిలో వేదిక్ నాలెడ్జ్‌ని ప్రపంచానికి ప్రాపగేట్ చేసే ఆబ్జెక్ట్‌వ్ ఇమిడి ఉంది. ఇంతవరకూ వేదిక్ జ్ఞాలెడ్జ్‌ను పరిరక్షించడం, ప్రజలకు తెలియచెప్పడంలోనే ఉన్నాం కాని వేదిక్ నాలెడ్జ్‌ను ప్రాక్టికల్‌గా లేబరేటరీలో ఇంప్లిమెంట్ చేసి ఆధునిక ప్రపంచానికి ఏ విధంగా ఉపయోగపడాలనే దాని మీద మొదటి సారిగా ప్రయత్నం జరుగుతోంది. ఆ సందర్భంగానే అప్పట్లో ఉన్నటువంటి ధార్మిక పరిషత్ అడ్వైజర్ శ్రీ పి.వి.ఆర్.కె. ప్రసాద్ గారు ఒక కమిటీనీ ఏర్పాటు చేశారు. ఆ కమిటీ చేసిన రికమండేషన్స్ ప్రకారం.. It's a Metallurgical Vedic. Nano is a scientific term. It is bigger than atom and smaller than micron. అంటే , దీని ప్రకారం 44 సార్లు కాస్ట్ ఎఫ్‌క్టివ్, ఎఫిషియంట్ ఎఫెక్టివ్ ఉంటుంది. ఈరోజున మార్కెట్‌లో దొరికే కాపర్ కంటే నానో కాపర్ 44 సార్లు అధికంగా ఎఫ్‌క్టివ్‌గా ఉంటుంది. ధర కూడా తగ్గుతుంది. దీని తయారీ కోసం మార్కెట్‌లో ఈరోజున మనం రూ.5లక్షలను ఖర్చు పెడితే నానో టెక్నాలజీ వల్ల అది రూ.15,000/-లు మాత్రమే అవుతుంది. ఇదంతా ఒక లక్ష్యంతో ఇవ్వబడింది. ఇది మామూలు పరిస్థితుల్లో ఇచ్చినటువంటి విషయం కాదు. భారతదేశంలో ప్రఖ్యాతి గాంచిన సైంటిస్టులతో ఏర్పాటు చేయబడిన కమిటీ చేసిన రికమండేషన్ల ప్రకారం దీనిని ఇవ్వడం జరిగింది.

Those eminent persons are :

1. A. Raghavan, Former Director I.I.T.C Hyderabad.
2. Dr. B. Manukondaiah, Director D.M.R. Hyderabad.
3. Prof. S. Mohan, Department of instrumentation, IISC, Bangalore
4. Dr. B.S. Murthy, Head Nano Material, IIT Chennai
5. Dr. Mohan Rao Director CCMB, Hyderabad
6. Dr. K.P. Sivasuki, IPS., Addl. CCF
7. Devestanam Executive Officer

ఈ ఏడుగురితో ఏర్పాటు చేయబడిన కమిటీ ఇవ్వన్నీ పరీక్షించి చేసిన రికమండేషన్స్ ఇవి . అందువల్ల....

శ్రీ రెడ్డి వారి రెడ్డప్ప రెడ్డి ః అధ్యక్షా, అవసరమైతే వేదిక్ యూనివర్శిటీలో అతనిని అడ్వైజర్‌గా తీసుకోవచ్చు. TTD has got a separate Vedic University. అటువంటప్పుడు టీటీడీ కాలేజీలను, ఇతర ప్రదేశాలలో ఉన్న స్థలాలలను, భవనాలను లీజ్‌కు ఇచ్చే అవసరం ఏమున్నది? He is a great man. నానో టెక్నాలజీలో ఎక్స్‌పర్ట్ అయితే అతనిని టి.టి.డి యూనివర్శిటీలో అడ్వైజర్‌గా తీసుకోండి. Let him have a separate position in the university. But, misusing the properties is not correct. It is not in the public interest and it is not in the interest of Vedas. Its the individual interest. Prima facie we can see it sir.

మిస్టర్ ఛైర్మన్ ః (మంత్రిగారిని ఉద్దేశించి)దీనికి వేదాంత వర్ధిని కళాశాల ఆవరణలో ఇచ్చారు. అది కూడా వేదాంతి, ఇది వేదాంతం.

శ్రీ సి. రామచంద్రయ్యః అధ్యక్షా, ఇక్కడ ఇష్యూ ఏమిటంటే.. ఇప్పటివరకు ఈ ఇన్‌స్టిట్యూట్ దాదాపు ఒక లక్ష పేజీల వరకు డిజిటైజ్ చేయడం జరిగింది. 150 మానుస్క్రిప్ట్స్‌ను బయటకు తీసుకురావడం జరిగింది. నానో కాపర్‌ను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దాని మీద అథర్వణ వేదంలో భరద్వాజ మునీంద్రుడు వ్రాసారనే విషయం బయటకు వచ్చింది. దాని ప్రకారం వీళ్లు తయారు చేస్తున్నారు. అతనిని అడ్వైజర్‌గా తీసుకోవచ్చు. కాదు, అటువంటి ప్రతిపాదనలు వచ్చినప్పుడు ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుంది. Government definitely will think over. But, you can't force the particular individual to come to your terms. When the technology is available with the private individual, his consent has to be needed and you can't force them to come our terms. Otherwise we have to discard the project. Once it is discarded the very object of the TTD to propagate the Vedas to bring the Vedas to the modern use of the world will be lost. దీనివల్ల పెద్దగా నష్టమేమి లేదు. ఆ కాలేజీలో ఉన్న ఒకటిన్నర ఎకరాల స్థలాన్ని, దానితోపాటు కన్‌స్ట్రక్షన్ చేసిన ఒక భవనాన్ని వారికి ఇవ్వడం జరిగింది. దానిలో కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇది కేవలం మూడు సంవత్సరాలకు మాత్రమే ఇవ్వబడింది. మూడు సంవత్సరాల తరువాత వారు ఎంత వరకు డెవలప్ చేశారో, రిజల్ట్స్ చూచుకొని మరల రెన్యువల్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః అధ్యక్షా, వేదిక్ యూనివర్శిటీ ఈ మధ్యకాలంలో వేదిక్ ఫిజిక్స్ మీద, కెమిస్ట్రీ మీద, ఇతర టెక్నాలజీలకు సంబంధించి సిరీస్ ఆఫ్ బుక్స్‌ను తీసుకు వచ్చింది. వారు తీసుకువచ్చింది వేదాంత గ్రంథాలు, ఉపనిషత్ గ్రంథాలు కాదు. ప్రాచీన భారతీయ వేదాంత శాస్త్రాలలో, బ్రాహ్మణికాలలో కూడా ఉన్నటువంటి శాస్త్ర పరిజ్ఞానం ఏమిటనే దానిమీద సిరీస్ ఆఫ్ బుక్స్‌ను వేదిక్ యూనివర్శిటీ తీసుకువచ్చింది. అది ఒక్క పండితులు తీసుకువచ్చింది కాదు. శాస్త్రవేత్తలతో కలసి తీసుకువచ్చారు. దీని మీద అంత పెద్ద అధ్యాయనం చేసి అంత మెటీరియల్‌ను తీసుకువచ్చిన వేదిక్ యూనివర్శిటీని కాదని బయట ఉన్న ఒక వ్యక్తికి ఆ టెక్నాలజీ లేక ఆ శాస్త్రం ఉందనే పేరు మీద పరిశీలించేదానికి ఎందుకివ్వాలి? దీనిలో పాయింటే లేదు. దీనిని వేదిక్ యూనివర్శిటీలోనైనా పెట్టవచ్చు.

రెండవది, తిరుపతి తిరుమల దేవస్థానానికి తమ ఆస్తులను లేక భవనాలను లీజుకిచ్చే సందర్భంలో ఏదైనా పాలసీ అంటూ ఉందా? టి.టి.డి కళ్యాణ మండపాలను, స్థలాలను లీజుకు ఇచ్చేస్తున్నారు. రేపు కొండను కూడా లీజుకు ఇస్తారేమోననే భయం మాకున్నది. అసలు దీనికున్న పాలసీ ఏమిటి? I know Vedic University is great University. I am associated with that university. ఆ పుస్తకాలన్నింటిని నాకు ఇవ్వడమే కాకుండా వివరించారు కూడా. నాదగ్గర ఆ పుస్తకాలన్నీ ఉన్నాయి.

అంతపెద్ద కృషి చేసిన వేదిక్ యూనివర్శిటీని వదిలేసి వేరే ప్రయివేట్ వ్యక్తికి ఇచ్చారు. దీనిలో సిసిఎంబి డైరక్టర్ మోహన్‌రావు గారు కూడా ఉన్నారని మంత్రి గారు చెబుతున్నారు. Really I am astonished. మోహన్‌రావు గారు దీనితో అసోసియేట్ అవుతారని నేను అనుకోవడం లేదు. ఆయన నాకు చాలా దగ్గర వ్యక్తి. ఆయన గారు జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షుడుగా కూడా ఉన్నారు. మేము దీనితో డెఫర్ అవుతున్నాం. వేదిక్ యూనివర్శిటీకి ఆ అర్హతలన్నీ ఉన్నాయి కాబట్టి దయచేసి వేదిక్ యూనివర్శిటీ ద్వారానే ఈ పనులను చేయించేటట్లుగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.
10.20am

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ : అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం వారు దేశ వాప్తంగా కావచ్చు, రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా, మండల హెడ్‌క్వార్టర్స్‌లలో కావచ్చు, టి.టి.డి. కళ్యాణ మండపాలు ప్రజల అవసరాల కొరకు చాలా కట్టారు. ఇప్పుడు కట్టినటువంటి కళ్యాణ మండపాలలో చాలా వాటిలో వసతులు సరిగా లేక, మేనేజ్‌మెంట్ సరిగా లేక ఈ కళ్యాణ మండపాలు పందుల నివాసాలకు నిలయమై, అరాచకాలు మరియు అక్కడ వేరే రకమైన కార్యక్రమాలు జరగడానికి ఉపయోగపడుతున్నాయి. ఇప్పుడు టి.టి.డి. బోర్డు గాని, గవర్నమెంటు గాని ఏదైనా పాలసీ డెషిషన్ తీసుకొని హైదరాబాద్ హెడ్ క్వార్టర్స్‌లోని వేదాంత వర్ధిని కళాశాలకు ఉన్నటువంటి నియమాల లాగా ప్రైవేటు వాటికి కూడా ఇటువంటి నియమాలు వర్తించే విధంగా ఏమైనా నిర్ణయం తీసుకుందా? ఆ నియమాలను ఇంకా ఏమైనా ఆధునీకరించే ఆలోచనలో ఉన్నదా?

SRI C. RAMACHANDRAIAH: Now, I will read out the Committee's Resolution which has been Constituted as per the Proceedings in ROC. DEO-09, dated 19-11-2010. The Members were also appointed in the Scientific Committee i.e. Srimaharshi Research Institute of Vedic Technology (SRIVT). This Committee will monitor the functioning of the Institute and also they will review periodically. ఈ కమిటీ 2010లో మూడు సంవత్సరాల కొరకు అనుమతినిచ్చింది, ఈ కమిటీ పిరియాడికల్‌గా మానిటర్ చేసి రిజెల్ట్సుని దృష్టిలో పెట్టుకొని టి.టి.డి. బోర్డు నిర్ణయం తీసుకొంటుంది. I had also admitted that the TTD had got very sweeping powers in alienation of the property. It was there earlier. మా డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ గారితో కూర్చోని దీన్ని ఏ విధంగా రెగ్యులరైజ్ చేయాలి, కంట్రోల్ చేయాలి అనేది మేము ఆలోచించుకొని తగిన నిర్ణయం తీసుకుంటాం. తొంభై తొమ్మిది సంవత్సరాలుగా టి.టి.డి. బోర్డు పబ్లిక్ పర్పస్‌గా subject to the ratification of the Government, they can lease out the properties. టి.టి.డి. కి చాలా పవర్స్ ఉన్నాయి, ఈ పవర్స్ చాలా అబ్‌నార్మల్‌గా కనిపిస్తున్నాయి, ఇటువంటి పవర్స్ గవర్న్‌మెంటుకు కూడా ఉన్నాయో? లేదో? కూడా తెలియదు, వీటన్నీటి మీద రెవ్యూ చేసి త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటాము.

MR. CHAIRMAN: Any decision must go in the interest of TTD.

శ్రీ బి. చెంగల్ రాయుడు ః టి.టి.డి. కేవలం ఖాళీ జాగా బిల్డింగ్‌నే ఇచ్చిందా? నిధులు కుడా సమకూర్చిందా? నాకు డౌటేంటంటే, టి.టి.డి. దార్మిక పరిషత్తు ద్వారా నిధులు కుడా సమకూర్చి ఉంటుంది. దేవుని సొత్తు ఈ రూపంలో కుడా పోగొట్టే ప్రయత్నాలు జరిగి ఉంటాయి. ప్రభుత్వ స్థలాన్ని పెట్టుకొని, the very purpose of donating the Lands and Buildings to the TTD will be defeated. It is being entrusted to the private parties. గవర్నమెంటు జాగాలోకి మూడు సంవత్సరాల తర్వాత అయినా షిఫ్టు చేయండి.

శ్రీ ఎస్. రామచంద్రయ్య ః ఈ స్థలాన్ని డొనేట్ చేయలేదు, ఇది మూడు సంవత్సరాలు రెంటు ఫ్రీ బేసిస్ మీదనే ఉంది. మూడు సంవత్సరాల తరువాత రెవ్యూ చేస్తాం, మూడు సంవత్సరాల తరువాత డిజైర్డ్ రిజల్ట్స్ రాకున్నట్టయితే రద్దు చేసే అవకాశం కూడా ఉంది. ఇంకా పది లక్షల రూపాయలు కూడా ఇచ్చాము.

MR. CHAIRMAN: Now, Question No.6010 (54).

ప్రశ్న నెం.6010 (54)

శ్రీ నారదాసు లక్ష్మణ్ రావు ః అధ్యక్షా, గౌరవనీయులైన సెకండరీ విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఎ) కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ఒక సైనిక్ పాఠశాలను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా ;
బి) అయితే, ఆ పాఠశాలను తెలంగాణ ప్రాంతంలో ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

సెకండరీ విద్యా శాఖ మంత్రి - ( శ్రీ కె. పార్థ సారధి)

ఎ) అవునండీ .
బి) లేదండీ .

శ్రీ నారదాసు లక్ష్మణ్ రావు ః అధ్యక్షా, మంత్రిగారు చెప్పినటువంటి సమాధానంలోనే సైనిక్ పాఠశాలను తెలంగాణాలో పెట్టేది లేదు అని స్పష్టంగా చెప్పడం జరిగింది. అయితే దీనిలోపలే మనకు తెలంగాణా మీద ఎంత వివక్ష చూపిస్తున్నారనేటువంటిది అర్థం అవుతుంది. విజయనగరం జిల్లాలో

ఎన్నడో ప్రారంభించినటువంటి కోరుకొండ సైనిక్ పాఠశాల ఉంది, దాని తరువాత 2006లో అప్పటి పార్లమెంటు సభ్యుడైన వినోద్‌కుమార్ గారు కేంద్ర మంత్రిగా ఉన్నటువంటి పళ్లం రాజు గారితో మాట్లాడుతూ ఒక సైనిక పాఠశాలను మా తెలంగాణా ప్రాంతమైన కరీంనగర్‌లో పెట్టాలని రిప్రజెంటేషన్ ఇస్తే, కేంద్ర మంత్రి గారైన పళ్లంరాజు గారు ల్యాండ్ మరియు అకామ్‌డేషన్ ప్రొవైడ్ చేస్తే సైనిక్ స్కూల్ పెడతామని అప్పటి ముఖ్యమంత్రి గారైన వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారికి లేఖ వ్రాయడం జరిగింది. అప్పటివరకు సైనిక్ పాఠశాలను కడపలో పెట్టాలనే ఆలోచన లేకున్నప్పటికీ, అప్పటి ముఖ్యమంత్రి గారైన వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు, మేము ప్రయత్నము చేసిన తరువాత, ముఖ్యమంత్రి గారికి ఆలోచన వచ్చి మంజూరు అయినటువంటి సైనిక్ పాఠశాలను కడపలో పెట్టుకోవడం జరిగింది. మళ్లీ కేంద్ర ప్రభుత్వం ఒక సైనిక పాఠశాలను మంజూరు చేస్తే, ఇప్పుడున్న ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు చిత్తూరులో పెట్టుకోవడం జరిగింది. ఆ విధంగా ఆంధ్రలో ఒక పాఠశాల, రాయలసీమలో రెండు పాఠశాలలు పెట్టుకోవడం జరిగింది. తెలంగాణాలో ఇంతవరకు ఒక్క సైనిక్ పాఠశాల కూడా లేదు. మా జిల్లా మంత్రి గారైన శ్రీధర్‌బాబు గారిని ఎన్నో జెడ్‌పీ సమావేశాలలో మరియు ఇతర సమావేశాలలో ఈ సైనిక్ పాఠశాల గురించి విన్న వించడం జరిగింది. అయితే, ఇప్పటికైనా ఒక సైనిక్ పాఠశాలను తెలంగాణాలో పెట్టే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా? లేదా? అని మీ ద్వారా మంత్రిగారిని అడుతున్నాను.

శ్రీ కె. పార్థ సారథి ః దీంట్లో నిర్లక్ష్యం ఏమీ లేదు, మేము 2007లో చీఫ్ సెక్రటరీ ద్వారా కరీంనగర్ కలెక్టర్ గారికి 38 ఎకారాల ల్యాండ్ ఐడెంటిఫై చేసి ఇవ్వమని లేఖ వ్రాయడం జరిగింది. కాని ఇప్పటివరకూ దానిమీద సమాధానం లేదు, కలెక్టర్ గారు కూడా తహసీల్దార్ గారికి లేఖ వ్రాయడం జరిగింది కాని అక్కడ ల్యాండ్ లేకపోవటం లేదా పబ్లిక్ రిప్రజెంటేటీవ్స్ నుండి సరియైన పర్స్యుయేషన్ లేకపోవడం గాని, ఏదైనా కారణం గాని, ఇంతవరకు ల్యాండ్ అలాట్ అయినట్టు మా దగ్గరకు ఏ లేఖ రాలేదు. దాని తరువాత చిత్తూరునుండి సైనిక్ స్కూల్ కావాలని రెక్వెస్టు చేశారు, వెంటనే ల్యాండ్ కూడా చూపించారు, వారికి ఇవ్వడం జరిగింది. ఇప్పుడు కూడా తెలంగాణాలో ల్యాండ్ చూపిస్తే అక్కడ సైనిక్ పాఠశాల ఏర్పాటు చేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరం ఏమీ లేదు, దానిని కూడా పరిశీలిస్తాము.

***ఉ.10.30***

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా! జనరల్‌గా సైనిక్ స్కూల్ అనగానే దానికి ఒక ప్రత్యేక మైన గుర్తింపు ఉంది. విజయనగరం జిల్లాలో సైనిక్ స్కూలు ఏర్పాటు చేసినపుడు చాలా మంది తల్లితండ్రులు తమ పిల్లలను ఆ స్కూల్‌లో చేర్చాలి అని తహ తహ లాడారు. అయితే తరువాత కేంద్ర మంత్రులు మన రాష్ట్రం నుంచి డిఫెన్సు మినిస్టరు ఉండటం ప్రయత్నం చేయడం కాలేజీలు రావడం జరిగింది. ఇప్పుడు మంత్రి గారు ఏమంటున్నారంటే కరీంనగర్‌లో ల్యాండు ఇవ్వలేదు దానికోసం వేరే ప్రదేశానికి మార్చాము అంటున్నారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్‌లలో ఎక్కడైనా ల్యాండు ఇప్పించడానికి సిద్ధంగా

ఉన్నాము. కేంద్రంలో మన మినిస్టరు ఉన్నారు. సైనిక స్కూలు మంజూరు చేయించే అవకాశం వుందా అని మీ ద్వారా అడుగుతున్నాను. ఎందుకంటే మూడు ప్రాంత్రాలలో (తెలంగాణ రాయలసీమ ఆంధ్ర) మూడు స్కూళ్ళు ఉంటే బాగుంటుంది. తెలంగాణా ఉద్యమం జరుగుతుంది మీకు తెలియంది కాదు. తెలంగాణాకు ఇప్పటికే మొండి చేతులు చూపిస్తున్నారు. మీకు అన్నీ తెలుసు కాబట్టి ఇక్కడ కూడ ఒక పాఠశాల పెడితే బాగుంటుందని ఆలోచన.

డా కె.నాగేశ్వర్: అధ్యక్షా!

MR CHAIRMAN: Dr. K. Nageshwar let the Minister answer.

డా కె.నాగేశ్వర్: అధ్యక్షా! ఎంత సెన్సిటివ్ ఎన్విరాన్‌మెంట్ లో అయినా ప్రభుత్వానికి బ్యాలెన్స్ ఉండాలి. ఒక ప్రాంతంలో ఆల్‌రెడీ ఉంది కాబట్టి మరొక ప్రాంతంలో ప్రతిపాదించినపుడు కలెక్టరు, పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ సరిగా లేరని మంత్రిగారే చెపుతున్నారు. మరి కలెక్టరు ద్వారా పర్స్యూ చేయించాల్సింది ఎవరు ప్రభుత్వమా, మేమా? ప్రభుత్వం కలెక్టరు మీద ఒత్తిడి తెచ్చి తొందరగా ల్యాండు వచ్చే ప్రయత్నం చేయమనండి. కరీంనగర్ లో ఎక్కడా భూమిలేదని ప్రభుత్వం చెపుతుందా. తెలంగాణా ప్రాంతంలో ఇవ్వకపోవడానికి కారణం ఏమిటి. మూడవ స్కూలు ఇస్తాము అంటున్నారు. అది ఇచ్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా కేంద్రం ఇస్తుందా? ప్రాణహిత, చేవెళ్ళ జాతీయ ప్రాజెక్టు లాగా ఇది కూడా అవుతుందా.

శ్రీ నారదాసు లక్షణరావు: అధ్యక్షా! మంత్రిగారు భూమి లేదని అబద్దాలు చెపుతున్నారు.

MR CHAIRMAN: Don't bring all these things here. I am not allowing you Mr. Laxman Rao.

శ్రీ కె. పార్ధసారథి: అధ్యక్షా! దీనిమీద వివాదం అక్కరలేదు. ఇప్పుడు కూడా చెపుతున్నాము . . .

(సభ్యులు శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు, పోట్ల నాగేశ్వర్, పొగాకు యాదగిరి తదితరులచే అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: కూర్చోండి, కూర్చోండి. Otherwise, I will postpone the question. మినిస్టరుగారిని ఆన్సర్ చెప్పనీయండి.

డా కె. నాగేశ్వర్: కరీంనగర్ లో 38 ఎకరాలు లేదా, పోనీ నిజామాబాద్ లో పెట్ట మనండి. చిత్తూరులో, కడపలో, రాయలసీమలో పెడతారా? కలెక్టరు గారు పర్యా్ర్య చేయలేదని మంత్రిగారు చెపుతున్నారు.

శ్రీ పొగాకు యాదగిరి: కలెక్టరు గారు పర్యా్ర్య చేయడంలేదని చెప్పడం సిగ్గిచేటు.

శ్రీ చేరుపల్లి సీతారాములు: సమాధానం నిర్లక్ష్యంగా ఉంది.

శ్రీ డి. శ్రీధర్ బాబు: నాగేశ్వర్ గారూ కూర్చోండి. నేను కరీంనగర్ జిల్లా కు సంబంధించిన మంత్రిని నేను మాట్లాడతాను. కూర్చోండి.

మిస్టర్ ఛైర్మన్: నాగేశ్వర్ గారూ, దయచేసి కూర్చోండి. మినిస్టరుగారు ఆన్సర్ ఇస్తారు. You don't want answers from the Minister. Only you want to talk. ఏంటి నాగేశ్వర్ గారూ, మంత్రిగారిని జవాబు చెప్పనీయండి. మీ వర్షన్ మీరు చెప్పారు కదా. He is also ready to give reply. వినడానికి ఏమిటండీ. మీ వర్షనే రికార్డులో పోవాలా. Let him come with the reply. Still decision has not yet taken. మంత్రిగారు జవాబు ఇస్తే మీరు ఇంకా మాట్లాడటానికి అవకాశం ఉంటుంది కదా. అయినా ఫలానా చోట ఆ స్కూలు పెట్టాలి అని ఇంకా నిర్ణయించనేలేదు.

శ్రీ కె. పార్ధసారథి: అధ్యక్షా! మేము కరీంనగర్ లో పెట్టము అనడం లేదు.

మిస్టర్ ఛైర్మన్: ఎక్కడ పెట్టాలో నిర్ణయించారా? నిర్ణయించలేదుకదా.

శ్రీ కె. పార్ధ సారథి: తెలంగాణాలో కరీంనగర్‌లో పెట్టాలని చెప్పి మేము కలెక్టరు గారికి ల్యాండు అక్విజిషన్ చేయమని ఆర్డరు ఇచ్చాము. ల్యాండు అక్విజిషన్ కాలేదు. ఇప్పటికైనా ల్యాండు ఉంటే తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు: ల్యాండుది ఏముంది అధ్యక్షా, 38 ఎకరాలు కూడా ఉండదా?

(అంతరాయం)

MR CHAIRMAN: I called Mr. Sridhar Babu only. No mike to anyone.

శ్రీ పొగాకు యాదగిరి:  24 గంటల్లో ల్యాండు ఇప్పించండి సార్.

శ్రీ డి. శ్రీధర్ బాబు:  అధ్యక్షా!  ఒక్క నిమిషం.  నాగేశ్వర్ గారూ,  ఇన్‌చార్జ్ మంత్రిగారు ఏమి చేస్తున్నారని అన్నారు.  లక్ష్మణరావు గారేమో  అప్పుడు ఉన్న ఎం.పి గారి క్రెడిట్ రావాలని మాట్లాడారు. కరీంనగర్‌కి అక్కడ వున్న విద్యార్థులకు సంబంధించి ప్రస్తుత ఎం.పి గారి చొరవ వల్ల కేంద్రీయ విద్యాలయాన్ని మేము తీసుకువచ్చాము.  ఇప్పుడు కూడా  రెండు, మూడు ప్రాంతాల నుంచి ల్యాండు అక్విజిషన్ కార్యక్రమాన్ని తీసుకున్నాము.  గవర్నమెంటు ల్యాండు బ్యాంకులో ఈ విద్యాలయానికి సంబంధించి వారు చెప్పిన స్పెసిఫికేషన్ ప్రకారం  ల్యాండు అక్విజిషన్ చేసే స్కోపు ఉంది దానికి  ప్రభుత్వ పరంగా నిధులు కావలసి వస్తుంది.  ఆ నిధులను అమర్చమని కోరడం జరిగింది.  మేము స్పష్టంగా ఆలోచన చేస్తున్నాము వెనకాడటం లేదు.  ల్యాండు అక్విజిషన్‌కు డబ్బులు కావలసి ఉంటుంది.  స్కూలు ఎడ్యుకేషన్ పరంగా అక్కడ డబ్బులు లేవు.  ల్యాండు అక్విజిషన్ పరంగా నిధులు ఇవ్వమని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాము.  ఈ కార్యక్రమాన్ని  తొందరగా పూర్తి చేయమని మొన్న కేంద్ర మంత్రి పల్లంరాజు గారిని కోరడం జరిగింది.  తెలంగాణాలో రాలేదు, ఆంధ్రలో వచ్చింది అనే మాట సత్యదూరమైంది.  ఈ రోజు తెలంగాణాకు సంబంధించి ఇంకా ప్రతిపాదన ఫైనలే కాలేదు.  విషయాన్ని రాజకీయం చేస్తున్నారు.  నేను కరీంనగర్‌జిల్లాకు  సంబంధించిన మంత్రిని. వారందరికంటే మాకు ఎక్కువగా ఉంటుంది.  స్కూలు ప్రతిపాదన గురించి కేంద్ర ప్రభుత్వంతో, గౌరవ మంత్రి పల్లంరాజుగారితో మాట్లాడేటప్పుడు మనందరం కూడా  పోయి మన జిల్లాకు సంబంధించిన ఈ పాఠశాల ఇక్కడే ఏర్పాటు చేయాలని గట్టిగా కోరుతున్నాము. అవసరం ఉంటే  మీ సహకారం కూడా తీసుకుంటాము తప్పకుండా ముందుకు తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తాం.  ఆ విషయంలో మాదగ్గర స్పష్టత ఉంది.

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు :  అధ్యక్షా! పరిశీలనలో ఉందనే విషయం  చెప్పవచ్చుకదా. ఏమిటి సార్ ఇది.  మా ఓపిక నశిస్తుంది.

మిస్టర్ ఛైర్మన్:  మీరు కూర్చోండి మీ తరపున నేను మాట్లాడతాను కదా.  వారేమన్నారంటే తెలంగాణాలో ఆ ప్రతిపాదన లేదు అని చెప్పిన దానికి వారు అబ్జక్షన్ తీసుకున్నారు.  The objection was taken that there is no proposal in favour of the Telangana.

శ్రీ చేరుపల్లి సీతారాములు:  అనుకున్న ప్రతిపాదన ఇస్తారా? ఇవ్వరా?

మిస్టర్ ఛైర్మన్:  మీరు కూర్చోండి.

శ్రీ కె. పార్ధ సారథి: అధ్యక్షా! కడప, చిత్తూరు, రాయలసీమలలో ఇచ్చారు అన్నారు కానీ అది కరెక్టు కాదు. కడపలో సైనిక్ స్కూలు లేదు. తప్పకుండా తెలంగాణా ప్రాంతంలో సైనిక్ స్కూలు తీసుకురావడానికి మేము అన్ని విధాలా ప్రయత్నం చేస్తాము. ఇంతకు ముందు కలెక్టరు గారికి అడ్రస్ చేసాము మళ్ళీ అడ్రస్ చేస్తాము.

(అంతరాయం)

10.40a.m

MR. CHAIRMAN: Government came with a reply that they have initiated measures to develop an Institution...what is there? I am going to next question. Kanukula Janardhan Reddy, please put your question.

## హైదరాబాద్‌లో ఆరోగ్య అవగాహనా కార్యక్రమాలు

ప్రశ్న నెం.5991 (55)

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన వైద్య విద్య, ఆరోగ్య వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) "ఎన్ఆర్‌హెచ్ఎం" (జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్) పథకం క్రింద హైదరాబాదు పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా వివిధ ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను చేపట్టిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, సదరు పథకం ఫలితాలతోపాటుగా అమలు చేసిన కార్యక్రమాల వివరాలు ఏమిటి

ఇ) గత ఐదు సంవత్సరాలుగా హైదరాబాదు ప్రాంతంలో వ్యాధి నిరోధక టీకాల కారక్రమాలను అమలు చేయడంలో అనేక అవకతవకలు చోటు చేసుకున్న విషయం వాస్తవమేనా;

ఈ) అయితే, అవకతవకల వివరాలు ఏమిటి; అందుకు బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్య ఏమిటి?

**గౌరవనీయులైన వైద్య విద్య, ఆరోగ్య వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు ః శ్రీ కొండ్రు మురళీ మోహన్**

అ) అవునండీ.

ఆ) వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ ) లేదండీ.

ఈ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

కార్యక్రమంలో భాగంగా పునరుత్పత్తి, శిశు ఆరోగ్య విషయాలపై అవగాహనను కల్పించేందుకు చేపట్టిన అనేక కార్యకలాపాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. కిశోర బాలికల సంరక్షణ, వారి పౌష్టికాహారంపై శ్రద్ధ వహించడం.
2. కిశోర బాలికల వ్యక్తిగత పరిశుభ్రత, విద్య.
3. బాల బాలికల వివాహ వయో పరిమితి
4. ప్రసవ పూర్వ సంరక్షణ, జననీ సురక్ష యోజన (జెఎస్వై )
5. సంస్థాగతమైన ప్రసవాల ప్రాముఖ్యత
6. సంస్థాగతమైన ప్రసవాలకు సంసిద్ధం చేయడం, ప్రేరేపించడం
7. బాలింతల సంరక్షణతో సహా ప్రసవానంతరం సంరక్షణ
8. తల్లిపాల పోషణ, పోషణ, పోషణా పద్ధతుల ప్రాముఖ్యత
9. నవజాత / శిశు సంరక్షణ
10. శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం
11. ఎక్యూట్ రెసిపరేటరీ ఇన్ఫెక్షన్స్ / ఓరల్ రీహైడ్రేషన్ థెరఫీ (ఎఆర్ఐ / ఓఆర్టి )
12. ప్రీ – కన్సెప్షన్, ప్రీనాటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్యాక్ట్ (పిసి & పిఎన్డిటి చట్టం )
13. కుటుంబ నియంత్రణ – బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం పాటించే పద్ధతులను, పురుషుల భాగస్వామ్యాన్ని మెరుగుపరచడం.

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, ఈ జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ పథకమన్నది ఏడు సంవత్సరాల ప్రాజెక్టు. 2005లో ప్రవేశపెట్టబడిన ఈ పథకం 2012 నాటికి పూర్తి స్థాయిలో అమలు చేయ వలసి వుంది. వీకర్ సెక్షన్స్కు, బలహీన వర్గాలకు, పేద ప్రజలకు ఉద్దేశించిన ఈ పథకంలో అవ కతవకలు జరిగాయి. హైదరాబాదు డిహెచ్యంఓ లో అవకతవకలు జరిగాయి, దాని గురించి కొన్ని విషయాలు నేను చెప్పదలుచుకున్నాను. ఈ పథకం క్రింద పదమూడు అంశాలు నమోదై వున్నాయి. అయితే 104, 108 సర్వీసులు మాత్రం ఇందులో రాలేదు . గత ఏడు సంవత్సరాల నుంచి ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాల సంఖ్య ఎంత? శిక్షణ పొందిన వారిని గాకుండా కాంట్రాక్ట్ బేసిస్ మీద తీసుకుని వారి సేవలను పోలియో కేంద్రాలలో ఉపయోగించుకున్న విషయం వాస్తవం కాదా? సరైన శిక్షణ లేని

వాళ్ల ఈ పోలియో కేంద్రాలలో పిల్లలకు పోలియో చుక్కలు వేయడం వల్ల మరణాలు సంభవించిన విషయం వార్తాపత్రికలలో వచ్చింది.

మిస్టర్ ఛైర్మన్ః మీరు ఉపన్యాసం చేయకండి, సప్లిమెంటరీ క్వశ్చన్ అడగండి.

శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, ఉపన్యాసం కాదు. మంత్రిగారు 13 అంశాల గురించి చెప్పారు, నేను కేవలం 104, 108 సర్వీసుల గురించే చెప్పాను. నేను ఆ పదమూడు అంశాల గురించి చెప్పాలంటే కనీసం నాకు పదమూడు నిముషాల టైమైనా ఇవ్వాలి కదా! పదమూడు సెకండ్లలో చెప్ప మంటే ఎలా? వాస్తవానికి మాకు ఒక రోజు ముందుగా సమాధానం పంపాలి, హౌస్‌లో బెంచీల మీద పెట్టాం, చూసుకోండంటే ఎలా? చివరకి చిన్న పిల్లలు కూడా బ్యాగులో నోట్స్ వేసుకుని వెళ్లి చదువుకుని ఎగ్జామ్స్ రాస్తారు, మాకు మాత్రం ముందుగా సమాధానం రాదు. మంత్రిగారు ఇచ్చిన సమాధానం కంటే ఎక్కువ సమాచారం నాదగ్గర వుంది సార్. గత ఏడు సంవత్సరాల నుంచి ఈ స్కీములొ జరిగిన అవకతవకలకు సంబంధించి ఒక రిపోర్టును సభలో ప్లేస్ చేస్తారా? ఎన్నో కోట్ల రూపాయల దుర్విని యోగం జరిగింది, ట్రెయినింగ్ టీములను ఏర్పాటు చేయడంలో కనీసం డైరెక్టర్‌కు కూడా అవకాశం ఇవ్వ లేదు డిహెచ్‌యంఓ . అదెంత వరకు సమంజసం? ఎంక్వైరీ చేసి రిపోర్ట్ సబ్మిట్ చేస్తారా? వాళ్లను చూస్తే డిపార్టుమెంటంతా చెమటలు పుడుతున్నాయి. ఇందులో చాలా అవకతవకలున్నాయి కాబట్టి, ఎంత ఎమౌంటు ఖర్చయింది, ఎంత మందికి ట్రెయినింగ్ ఇచ్చారు, ఏఏ సెంటర్లలో వారికి ట్రెయినింగ్ ఇచ్చారు, కేవలం హైదరాబాదులోనే ఇచ్చారా లేక రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చారా? అనే విషయంపై ఎంక్వైరీ చేసి ఒక రిపోరుబ్మిట్ చేయమని చెప్పండి. గత ఏడు సంవత్సరాల నుంచి అమలవుతున్న ఈ స్కీము ఈ సంవ త్సరం అంటే 2012లో పూర్తవుతుంది. ఈ స్కీములో జరిగిన అవకతవకల మీద ఎవరు మాట్లాడాలి, ఎవరు చెప్పాలి? వాస్తవాలను వెల్లడి చేయడానికి ఏదైనా ఎంక్వైరీ వేస్తారా? చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ః అధ్యక్షా, సభ్యులు జనార్ధన్‌రెడ్డి గారు మాట్లాడుతూ, పోలియో చుక్కలు వేయడం వల్ల చిన్న పిల్లల మరణాలు సంభవించాయన్నారు. మరణాలు సంభవించవు, ఎందు కంటే ఇవి చుక్కలు, పూర్తిగా పరిశీలిస్తే ఎమ్మెల్సీ గారికి అర్థమవుతుంది. 104 సర్వీసు వల్ల - గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు, బ్లడ్ ప్రెషర్ పరీక్షలు చేయడం, వీటి పట్ల వారికి అవగాహన కల్పించడం జరుగు తోంది. 104 సర్వీసు వల్ల చాలా వరకు మనకు ఉపయోగం వుంది.

జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ వల్ల మనకు చాలా మంచి ఫలితాలు వచ్చాయి. Institutional deliveries బాగా పెరిగాయి. 93 శాతం మంది ఆసుపత్రులకు వచ్చి డెలివరీలు చేసుకుంటున్నారు.

ఇమ్యునైజేషన్ కవరేజీ కూడా బాగా పెరగడం జరిగింది. యాంటీ వైరల్ కేసుల రిజిస్ట్రేషన్ పెరిగింది. ఉన్న సమాచారం ప్రకారం ఈ పథకం వల్ల మంచి ఫలితాలు పొందాం . Infant mortality rate బాగా, 46శాతానికి తగ్గింది. ఏవైనా అవకతవకలు జరిగి వుంటే, వాటిని మాదృష్టికి తీసుకొస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం . లెక్కలు కావాలంటే ఇవ్వడానికి మేము రెడీగా వున్నాం . కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ గారు ఆర్‌టిఐ యాక్ట్‌ను ప్రవేశపెట్టారు. మీకు ఏమైనా సమాచారం కావాలంటే ఆ చట్టం క్రింద అప్లై చేసుకుంటే వివరాలు మీకు అందుతాయి. మా దృష్టికి తీసుకొస్తే కేటగారికల్‌గా మీకు కావలసిన సమాచారమంతా ఇస్తాం .

శ్రీ కనుకుల జనార్థన్‌రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన విషయాలు చాలా బాగా వున్నాయి. పోలియో చుక్కలు వేయడం వల్ల చనిపోవడం లేదన్నది వాస్తవమే. పోలియో వ్యాక్సిన్‌ను ఐస్ బాక్సుల్లో ఉంచి పోలియో కేంద్రాలకు తీసుకురావలసి వుంటుంది. అలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల, ట్రెయినింగ్ లేని వాళ్లు ఆ చుక్కలు వేయడం వల్ల మరణాలు సంభవించాయి. అదేదో వేలితో నేనో లేక మీరో వేసేది కాదు. మందులను భద్రపరచకపోవడం వల్ల, శిక్షణ లేని వాళ్లు పిల్లలకు ఆ చుక్కలు వేయడం వల్ల చిన్న పిల్లలు చనిపోయారు.

మంత్రిగారు డెలివరీస్ గురించి చెప్పారు. బహుశా మంత్రిగారి దృష్టికి కొన్ని విషయాలు రాకుండా వుండవచ్చు. వరంగల్, కరీంనగర్ జిల్లాలలో జరిగిన సంఘటనలు పత్రికలలో రావడం జరిగింది. పురుడు పోసుకోవడానికి ఆసుపత్రికి పోతే బెడ్ లేకుంటే రోడ్డు మీదే పురుడు పోసుకున్నారు. సమాచార హక్కు చట్టం క్రింద సమాచారం పొందవచ్చని మంత్రిగారు చెప్పారు, చాలా సంతోషం . ఆర్‌టిఐ కి చెందిన కమీషనర్‌కు ఫోన్ చేస్తే – గవర్నమెంటు బిల్లు చెల్లించి వారికి ఫోన్లు ఇచ్చినా, మనం ఫోన్ చేసినపుడు ఫోన్లు ఎత్తరు. ఏదైనా ఒక విషయంపై లెటర్ పంపిస్తే నా పరిధిలోకి రాదని చెబుతున్నారు. ఏదైనా వుంటే మా దృష్టికి తీసుకురమ్మంటున్నారు కదా, మరి పురుడు పోసుకున్న వాళ్లు మీదృష్టికి తీసుకురావాలా లేక పోలియో చుక్కలు వికటించి చనిపోయిన వాళ్లు మీదృష్టికి తీసుకురావాలా? ఏవిధంగా మీదృష్టికి తీసుకరావాలి? ఎన్నో అవకతవకలు జరిగాయని మాదగ్గర సమాచారం వుంది కాబట్టి సంబంధిత డిహెచ్‌యంఓ ను సస్పెండ్ చేస్తారా? సమాచారం కావాలంటే ఇప్పుడే లిఖితపూర్వకంగా ఇస్తాను. అవకతవకలు ఏ మేరకు జరిగాయో తెలుసుకోవడానికి ఎంక్వైరీ వేయండి. మంత్రిగారు చాలా మంచి వారు, నిన్న గాక మొన్న ఛార్జ్ తీసుకున్నారు. గత ఏడు సంవత్సరాల నుంచీ అవకతవకలు జరుగుతున్నాయి. నేను చెప్పిన విషయాల మీద మీరొక ఎంక్వైరీ వేయండి. అంతా బయట పడుతుంది. మనల్ని మనం సరిజేసుకోకపోతే ప్రజల్లో మనకు గౌరవం ఏముంటుంది? జరిగిన ఈ అవకతవకలపై మీరొక కమిటీ వేసి రిపోర్టు తెప్పించుకుని ఛైర్మన్ దగ్గర పెట్టండి, లేకపోతే అందరికీ ఆ రిపోర్టు చూపించండి.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ః అధ్యక్షా, పోలియో చుక్కలను ఐస్ బాక్సుల్లో తీసుకెళ్లడం జరుగు తుంది. ముందే మేము మీడియా, పత్రికల ద్వారా చెప్పాం . దానికి ఒక కలర్ కోడ్ ఉంటుంది, అది అంద రికీ తెలిసిందే. దాంట్లో అనుమానం వస్తే కొత్తది వాడమని చెప్పాం . కరీంనగర్, నిజామాబాదు జిల్లాల్లో ప్రైవేటు ఆసుపత్రుల వాళ్లు ఒక మాఫియాలా తయారయ్యారు. గర్భిణీలు institutional deliveries కోసం వారి ప్రాంతాల నుంచి వచ్చి ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో దిగగానే వారిని అడ్డుకుంటూ గవర్నమెంటు హాస్పిటల్స్‌కు రాకుండా చేస్తున్నారు, ఆ రెండు జిల్లాల ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని తెలుసుకోవాలి. దాని మీద కూడా ఒక ఎంక్వైరీ కమిటీ వేస్తున్నాం . ఒక awareness programme టేకప్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం .

ఉ. 10.50

అదే విధంగా సభ్యులు శ్రీ కనుకుల జనార్ధన రెడ్డి గారిని ఏవైనా స్పెసిఫిక్ ఇష్యూస్ ఉంటే చెప్పమనండి, వాటిపై ఎన్‌క్వైరీ చేయడం జరుగుతుంది.

శ్రీ కనుకుల జనార్ధన రెడ్డి ః అధ్యక్షా, రాకరాక క్వశ్చన్స్ వస్తున్నాయి. ప్రతిపక్షం వారు స్ట్రైక్ అంటారు, దాని తరువాత క్వశ్చన్ రాదు లేదా పోస్ట్‌పోన్ అంటారు. మా పరిస్థితి కోర్టులో ఉన్నట్లు అయిపోయింది సార్. అధ్యక్షా, నేను మంత్రిగారికి అడిగేదేమంటే – మాఫియాకు ఆసుపత్రులకు ఏమిటి సంబంధం? మాఫియా ముఠాకు గర్భిణీ స్త్రీ చనిపోవడానికి కారణం ఏమిటి? అటువంటి ఆసుపత్రులను మనం ఎందుకు ఎంకరేజ్ చేస్తున్నాము? ఎక్కడ తప్పులు జరుగుతున్నాయి. వాటికి సంబంధించిన వివరాలను మంత్రిగారు తెప్పించుకుని సరిచేస్తారా? లేదా మమ్మల్ని ఆయా వివరాలను ఇవ్వమంటారా? ఎన్ని సంవత్సరాలు ఈ విధంగా జరగాలి? ఈ పదమూడు అంశాలలో ఎంతమందికి శిక్షణనివ్వడం జరిగింది? అందుకు సంబంధించిన వివరాలు మంత్రిగారివద్ద ఉన్నాయా అని నేను అడుగుతున్నాను.

శ్రీ కొండ్రు మురళి మోహన్ః సార్, డిపార్ట్‌మెంట్ పరంగా ఆయా వివరాలను తీసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా స్పెసిఫిక్‌గా ఏవైనా ఇష్యూస్ గౌరవ సభ్యులవద్ద ఉంటే వాటిమీద వెంటనే తగు చర్యలు తీసుకోవడానికి గానీ, ఎన్‌క్వైరీ చేయడానికి గాని మాకు ఆస్కారముంటుంది.

MR. CHAIRMAN:(addressing Sri Kanukula Janardhan Reddy) If you have any information, please pass it on to the Minister....

Next question i.e., LCQ No.5973 (Starred) (57) postponed at the request of the Member.

Now Question No 6297 (Starred) (58) Sri Gangadhar garu please put your question.

Sri Gangadhar Goud Vullolla: I put the question.

(ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ శాఖామంత్రి శ్రీ మోపిదేవి వెంకట రమణా రావు సమాధానం చెప్పడానికి లేచి నిలబడ్డారు.)

శ్రీ గంగాధర్ గౌడ్ వుల్లోళ్ల : అధ్యక్షా, మంత్రిగారి మీద ఆరోపణలు ఉన్నాయి, వారు ఇప్పటివరకూ రాజీనామా చేయలేదు. .....

శ్రీ డి. శ్రీధర్‌బాబు : మంత్రిగారు సమాధానం చెబుతున్నారు. తరువాత మేము చర్చకు సిద్ధంగా ఉన్నామన్నాము. క్వశ్చన్ అవర్‌లో ఇదేమిటి సార్? పెద్దల సభ ఇది. సార్ మా సహచరులు ప్రశ్నకు సమాధానం చెప్పడానికి వచ్చారు. ప్రతిపక్షంవారికి ఎటువంటి సమాధానం కావాలో సరైన ఫాంలో రమ్మనండి సార్, మేము చర్చకు సిద్ధంగా ఉన్నాము. పదే పదే సభను అర్ధాంతరంగా వాయిదా వేయడం పద్ధతి కాదు. మేము బాధ్యతగా చర్చకు సిద్ధంగా ఉన్నామని చెబుతున్నా ఇలా చేస్తే ఎలా?

శ్రీ పోట్ల నాగేశ్వర రావు : మేము సరైన ఫాంలోనే ఉన్నాము సార్. వాళ్లు ఫాంలో లేకుండా.....

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : మా అభిప్రాయం వినండి సార్.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలబడి అంతరాయం కలిగించసాగారు.)

MR. CHAIRMAN: I have not given mike to anyone.

Sri Rudraraju Padma Raju: We are not going to sacrifice the question hour. Minister has to give the answer...

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : సభ్యుల అభిప్రాయం వినండి సార్. మైక్ ఇవ్వండి.

MR. CHAIRMAN: He is holding the Portfolio, you can't object the Minister from giving reply.....

Sri Rudraraju Padma Raju: Let the Minister give reply.....

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : అధ్యక్షా, మంత్రిగారి మీద ఆరోపణలు వచ్చాయి. వాటి మీద ప్రభుత్వం .....

(అంతరాయం)

శ్రీ రుద్రరాజు పద్మరాజు : బయట జనం నవ్వుతున్నారు సార్. Try to know the procedures. This is not fair......... you are trying to insult the Elder House ....

MR. CHAIRMAN: If you don't want the Question Hour and the answer to go, I have to adjourn the House...

(Interruptions)

Sri Rudraraju Padma Raju: You are wasting the precious time of the House. We are not going to tolerate this... రోజూ ఇదే పనా మీకు?

(అంతరాయం)

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : మా అభిప్రాయం వినండి సార్. మాకు మైక్ ఇవ్వండి.

MR. CHAIRMAN : House adjourned for 10 minutes...

(The House then adjourned at 10.58 a.m. for 10 minutes)

ఉ. 11. 20

(THE HOUSE REASSEMBLED AT 11.24 A.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులందరూ మద్యం ముడుపుల విషయం గురించి మాట్లాడడాని అవకాశం ఇవ్వాలని సభలో లేచి నిలబడ్డారు.)

MR. CHAIRMAN: I am not allowing anybody. No mike to anybody. I am not giving mike to anybody.

SRI RUDRARAJU PADMA RAJU: (without mike-addressing the Members of TDP). Who is your Leader now? Who is leading you?

శ్రీ మోపిదేవి వెంకటరమణ : అధ్యక్షా, గత పది రోజుల నుంచి ఎక్సైజ్ శాఖకు సంబంధించి సందర్భం లేనటువంటి ఆరోపణలు నా మీద రైజ్ చేసి దీనిని ఒక ప్రత్యేకమైన పొలిటికల్ అజెండాగా చేసుకొని సభలో ప్రతిపక్షసభ్యులు పనిచేస్తున్న పరిస్థితి నెలకొని ఉంది. నేను ఎక్సైజ్ మంత్రిగా జాయిన్ అయిన దగ్గర నుంచి ఏమి జరిగిందో, ప్రధాన ప్రతిపక్షం వారు అధికారంలో ఉన్నప్పుడు ఈ శాఖలో ఏమి జరిగిందో అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించడానికి, ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియచేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము. మేము చెబుతున్న ఆన్సర్ వినడానికి మీకు సమయం, ఓపిక, శక్తి లేవు. జరుగుతున్న అంశాలన్నింటిని చర్చకు వస్తే ఎవరు దొంగలో, ఎవరు దొరలో ప్రజలకు తెలుస్తుంది. ఈ విషయంలో అసలు ఏమి జరిగిందో చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాము. వినే ధైర్యం, శక్తి, ఓపిక మీకు లేవు కాబట్టి మీరు సభలో ఈ అంశంపై చర్చ జరగనివ్వడంలేదు.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షద్వానాలు)

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు : అధ్యక్షా, మద్యం ముడుపుల విషయంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తు న్న అక్రమాలపై మాట్లాడడానికి మాకు మైకు యివ్వండి. (మైకు లేకుండా)

SRI RUDRARAJU PADMA RAJU: (without mike). This is question Hour, not discussion…..What are you talking. Hon'ble Minister is answering the question….

మిస్టర్ ఛైర్మన్ : మైకు ఒకరికి ఇస్తే అందరికీ ఇవ్వాలి.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ : అధ్యక్షా, మద్యం ముడుపుల విషయం గురించి సభలో మాట్లాడడానికి మాపార్టీకి అవకాశం యివ్వనందుకు నిరసనగా మేము సభ నుంచి వాకౌట్ చేస్తున్నాము.

( తెలుగుదేశం పార్టీ సభ్యులందరూ సభనుండి వాకౌట్ చేశారు.)

## అదనపు మద్యం ఉత్పత్తి

ప్రశ్న నెం. 6297 (58)

సర్వశ్రీ గంగాధర్ గౌడ్ ఉల్లోళ్ల, పట్నం నరేందర్ రెడ్డి, బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎం.ఎల్.సి. లు

గౌరవనీయులులైన ఆబ్కారీ, మద్యనిషేధం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) గత ఏడు (7) సంవత్సరాలలో మద్యం, బీర్ అదనపు పరిమాణాన్ని ఉత్పత్తి చేయడానికి డిస్టిల్లరీ
కంపెనీలకు ఇచ్చిన లైసెన్సుల సంవత్సరం వారీ వివరాలు ఏమిటి ;

ఆ) అదనపు పరిమాణాన్ని ఉత్పత్తి చేయడానికి లైసెన్సు ఫీజును తగ్గించడమయిందా ;

ఇ) అయితే, కారణాలతో వివరాలను తెలపండి ;

ఈ) వైన్ షాపులు, బార్‌లు, పబ్‌లకు ఆబ్కారి చట్టం నిబంధనలను అమలు పర్చడానికి తీసుకుంటున్న చర్య ఏమిటి ?

## సమాధానం

## గౌరవనీయులైన ఆబ్కారీ, మద్యనిషేధం శాఖా మంత్రి ( శ్రీ మోపిదేవి వెంకట రమణా రావు )

అ) వివరాలను I, II వ అనుబంధాల ద్వారా సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ) 2011-2012 సంవత్సరం మద్యం ఉత్పత్తి విషయంలో లైసెన్సు ఫీజును హేతుబద్ధీకరించడమయింది.

ఇ) 1) 2010-11 లో మద్యం అదనపు ఉత్పత్తి ప్రూఫ్ లీటర్ ఒక్కంటికి రూ. 350 లైసెన్సు ఫీజుగా

వుండగా, 2011-12 లో ఈ క్రింది విధంగా ధరను తగ్గించడమయింది.

i) కేసు ధర రూ. 400/- వరకు వున్న మద్యంపై 26-11-2011 నుండి 2-2-2012 వరకు ప్రూఫ్ లీటర్ ఒక్కంటికి రూ. 0.50 లు,అటు తర్వాత ప్రూఫ్ లీటర్ ఒక్కింటికి రూ.1.50లు.

ii) కేసు ధర రూ. 400/- లకు పైబడి మద్యంపై ప్రూఫ్ లీటర్ ఒక్కింటికి రూ. 3.00/- లు.

2) బీర్‌కు సంబంధించి ఎటువంటి మార్పు లేదు.

3) కారణాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

i) సరఫరాలో అవరోధాల ఫలితంగా ప్రూఫ్ లీటర్ ఒక్కింటికి రూ. 3.00/- ల నుండి ప్రూఫ్

లీటర్ ఒక్కింటికి రూ. 3.50/- లకు లైసెన్సు ఫీజు పెరిగినందున డిస్టిల్లరీలు కోరే

అదనపు

ఉత్పత్తి సామర్ధ్యం 2009-10 లో 256 లక్షల ప్రూఫ్ లీటర్లుగా ఉండగా అది 2010-2011 లో 117 లక్షల ప్రూఫ్ లీటర్లకు విపరీతంగా తగ్గిపోయింది.

ii) ముడి సరకు (ఇఎన్ఎ), బాటిళ్లు, రవాణా ఛార్జీల వ్యయం పెరగడం, తద్వారా

మార్జిన్లు

తగ్గిపోవడం పర్యవసానంగా కేసు ఒక్కింటికి రూ. 400/- ల వరకు వున్న వివిధ చౌక

రకపు

మార్కెటు డిమాండుతో పోల్చుకుంటే చాలా తక్కువగా సరఫరా కావడం జరిగింది.

ఈ) శాఖాపరమైన అధికారుల ద్వారా క్షేత్ర తనిఖీలు, సందర్శనలు, దాడులు జరపడం ద్వారా ఆబ్కారీ చట్టం నిబంధనలను అమలు చేయడానికి చర్య తీసుకోవడం జరుగుతున్నది.

-2-

ii) కేసు ధర రూ.400/-లకు పైబడి మద్యం పై ప్రూఫ్ లీటర్ ఒక్కొంటికి రూ.3.00/-లు.

2. బీర్‌కు సంబంధించి ఎటువంటి మార్పు లేదు.

3. కారణాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

i) సరఫరాలో అవరోధాల ఫలితంగా ప్రూఫ్ లీటర్ ఒక్కొంటికి రూ.3.00/-ల నుండి ప్రూఫ్ లీటర్ ఒక్కొంటికి రూ.3.50/-లకు లైసెన్సు ఫీజు పెరిగినందున డిస్టిల్లరీలు కోరే అదనపు ఉత్పత్తి సామర్థ్యం 2009-10 లో 256 లక్షల ప్రూఫ్ లీటర్లుగా ఉండగా అది 2010-2011లో 117 లక్షల ప్రూఫ్ లీటర్లకు విపరీతంగా తగ్గిపోయింది.

ii) ముడి సరకు (ఇఎన్ఎ), బాటిళ్ళు, రవాణా ఛార్జీల వ్యయం పెరగడం, తద్వారా మార్జిన్లు తగ్గిపోవడం పర్యవసానంగా కేసు ఒక్కొంటికి రూ.400/-ల వరకువున్న వివిధ చౌక రకపు మద్యం మార్కెటు డిమాండుతో పోల్చుకుంటే చాలా తక్కువగా సరఫరా కావడం జరిగింది.

డి) శాఖ పరమైన అధికారుల ద్వారా క్షేత్ర తనిఖీలు, సందర్శనలు, దాడులు జరపడం ద్వారా ఆబ్కారీ చట్టం నిబంధనలను అమలు చేయడానికి చర్య తీసుకోవడం జరుగుతున్నది.

( పై సమాధానం గౌరవనీయులైన ఆబ్కారి, మద్యనిషేధ శాఖ మంత్రిగారి ఆమోదం పొందింది.)

**రెవిన్యూ శాఖ,యు.ఓ. నోటు నెం.7475/ఆబ్కారి-III(1)/2012,**
**తేదీ: 21-2-2012.**

## అనుబంధం - 1

**గత (7) సంవత్సరాలలో మద్యం అదనపు పరిమాణాన్ని ఉత్పత్తి చేయడానికి లైసెన్సులు ఇచ్చిన డిస్టిల్లరీల సంవత్సర వారీ వివరాలను పట్టికలో చూపడమయింది.**

| వరుస సంఖ్య | డిస్టిల్లరీ పేరు | మంజూరు చేసిన అదనపు ఉత్పత్తి (ప్రూఫ్ లీటర్లు లక్షలలో) | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | 2005-06 | 2006-07 | 2007-08 | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 (9-2-12 తేదీ నాటికి) |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1. | ఎ.పి.మెట్ ఇంజనీరింగ్ లిమిటెడ్ | | | 7.50 | | | 10.00 | 24.85 |
| 2. | ఆరోమా వైనరీ, డిస్టిల్లరీ ప్రయివేట్ లిమిటెడ్ | | 10.77 | | 11.00 | 5.00 | 9.00 | |
| 3. | కాప్టన్ డిస్టిల్లరీ, బాలానగర్. | 7.82 | 4.86 | 1.00 | | | | |
| 4. | యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్, మల్కాజ్ గిరి | 49.67 | 96.94 | 84.24 | | | | |
| 5. | రైజోమ్ డిస్టిల్లరీస్ ప్రయివేట్ లిమిటెడ్ | 13.71 | 19.44 | 8.10 | | | 18.00 | 15.00 |
| 6. | ఆర్. కె. డిస్టిలరీస్ | 16.2 | 22.89 | 43.74 | 39.85 | 46.66 | 31.19 | 29.00 |
| 7. | రాడికో ఖైతాన్ లిమిటెడ్ | 21.2 | 6.48 | | 4.86 | 8.00 | | 13.00 |
| 8. | లిక్కర్ ఇండియా లిమిటెడ్, | | 2.49 | 39.67 | | | | |
| | నాచారం. | | 8.1 | 15.00 | 20.00 | 37.3 | 9.72 | 6.00 |
| 9. | బగ్గా డిస్టిల్లరీస్ హైదరాబాదు ప్రయివేట్ లిమిటెడ్ | | | | 3.24 | 4.00 | | |
| 10. | కమల్ వైనరీస్ | 8.91 | | | | | | |
| 11. | యునైటెడ్ స్పిరిట్స్ నాచారం | | 9.72 | 16.2 | 19.44 | 12.00 | | |
| 12. | పరాస్ కొల్లిన్స్, శంషాబాద్. | 2.43 | | | | | | |
| 13. | శ్రీ వెంకటేశ్వర డిస్టిల్లరీ, వైనరీ. | | | | | | 6.76 | 9.00 |
| 14. | ఈగల్ డిస్టిల్లరీస్ | | 12.59 | 15.00 | 18.63 | 20.12 | 18.63 | 24.00 |
| 15. | ఈశ్వర్ డిస్టిల్లరీస్ | 35.19 | 37.65 | 6.48 | 10.00 | 19.5 | | 9.00 |

-2-

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|
| 16. | శ్రీ కృష్ణ ఎంటర్‌ప్రైజెస్ | | | | | 20.00 | | |
| 17. | సెంతిని బేవరేజెస్ ప్రయివేటు లిమిటెడ్ | | | | | | | 21.7 |
| 18. | కాంటినెంటల్ వైన్స్ ప్రయివేటు లిమిటెడ్ | 33.51 | 46.33 | | 7.00 | 19.00 | | |
| 19. | దుర్గా లిక్కర్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ | 5.99 | 23.59 | 41.8 | 42.12 | 3.00 | | 10.00 |
| 20. | ఫెరల్ డిస్టిల్లరీ | | | 13.09 | 30.00 | 40.00 | | 105.00 |
| 21. | పోరింగ్ స్పిరిట్స్ ప్రయివేటు లిమిటెడ్ | | | | 2.7 | | | |
| 22. | గౌతమి ఇండస్ట్రీస్ ప్రయివేటు లిమిటెడ్ | | | 5.00 | 4.86 | 4.86 | | |
| 23. | జిఎస్‌బి&కో | | | | | 16.5 | | 2.00 |
| 24. | మెసర్స్ లిక్కర్స్ సబ్ లీజుదారయిన మెసర్స్ పెర్నార్డ్ రికార్డ్ ఇండియా. | | | | | | 6.48 | |
| 25. | మెసర్స్ హైదరాబాదు డిస్టిల్లరీస్ & వైనరీలు | | 3.24 | | | | 7.5 | |
| | మొత్తం | 194.63 | 305.09 | 296.82 | 213.70 | 255.94 | 117.28 | 268.55 |

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి తరఫున

**M. VENKATA RAMANA RAO**
**Minister For Excise & Prohibition**
**Government of Andhra Pradesh**
**A.P. Secretariat, HYDERABAD-22.**

**అనుబంధం - 11**

**గత (7) సంవత్సరాలలో బీర్ అదనపు పరిమాణాన్ని ఉత్పత్తి చేయడానికి లైసెన్సులు ఇచ్చిన డిస్టిల్లరీల సంవత్సర వారీ వివరాలను పట్టికలో చూపడమయింది.**

| వరుస సంఖ్య | బ్రేవరీ పేరు | మంజూరు చేసిన అదనపు ఉత్పత్తి ( బల్క్ లీటర్లు లక్షలలో) | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | 2005-06 | 2006-07 | 2007-08 | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 (9-2-12 తేదీ నాటికి) |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1. | మెసర్స్ స్కోల్ బ్రేవరీస్ లిమిటెడ్, శివం పేట్, మెదక్. | 165.67 | 488.57 | 646.36 | | | | |
| 2. | మెసర్స్ యునైటెడ్ బ్రేవరీస్ లిమిటెడ్, నాచారం, హైదరాబాదు. | | 25.18 | | | | | |
| | మొత్తం | 165.67 | 513.75 | 646.36 | 0 | 0 | | 0 |

M. VE[illegible] RAMA[illegible]A RAO
Minister [illegible] Excise & Prohibition
Government of Andhra Pradesh
A.P. Secretariat, HYDERABAD-**ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి తరఫున**

ఉ11.30

అధ్యక్షా, 'సి' ప్రశ్నకు సమాధానం 2010-11లో మద్యం అదనపు ఉత్పత్తి ప్రూఫ్ లీటర్ ఒక్కింటికి రూ.3.50 లైసెన్సు ఫీజు ఉండగా 2011-12లో కొంత తగ్గించడం జరిగింది. అందులో ప్రధానంగా ఒక కేసు రూ. 400 నుండి తక్కువ ధర ఉన్నటువంటి అంటే జనరల్‌గా వాడుక భాషలో ఛీప్ లిక్కర్

అంటారు. ఛీప్ లిక్కర్‌పై అదనపు ఉత్పత్తికి సంబంధించి పన్నును 26.11.2011 నుండి 1.2.2012 వరకు ప్రూఫ్ లీటర్ ఒక్కింటికి యాభై పెసలు, 3.2.2012 నుండి ప్రూఫ్ లీటర్ రూ.1.50లకు పెంచడం జరిగింది. అలాగే రూ.400ల నుండి ఆ పై రేంజ్ వరకు ఉన్న దానిని మీడియం బ్రాండ్ అంటారు. అదే విధంగా బీరుకు సంబంధించి ఎలాంటి నిర్ణయం కూడా దీనిలో తీసుకోలేదు.

ఈ సరఫరాలో ఉన్నటువంటి వ్యత్యాసాల గురించి గానీ, అదనపు ఉత్పత్తికి సంబంధించిన ఫీజులు తగ్గించే విషయ గురించి గానీ కొంత వివరణ ఇవ్వాల్సి ఉంది. అదేంటంటే మన రాష్ట్రానికి సంబంధించి నెలకు మన అవసరాలకు సుమారు ముప్ఫై లక్షల కేసులు డిమాండు ఉండగా, మన రాష్ట్రంలోని డిస్టిలరీస్ నుండి ఇరవై లక్షల వరకు మాత్రమే సరఫరా అవుతోంది. డిమాండ్ ఉన్నంత మేరకు సప్లై ఇవ్వలేకపోతున్నాము కాబట్టి కొన్ని కొన్ని సందర్భాలలో ఐ.డి కానీ, ఎన్.డి.పి లిక్కర్స్ కానీ మార్కెట్‌లోకి విచ్చలవిడిగా వచ్చే పరిస్థితులు ఉన్నందున వాటిని కంట్రోల్ చేయాలనే ఉద్దేశ్యంతో, అప్పటివరకు మా బ్రివరేజస్ కార్పొరేషన్ ఇచ్చిన నివేదికలను, జనరల్‌గా వచ్చిన నివేదికలను పరిశీలించాము. అలాగే మార్కెట్‌లో ఇ.ఎన్.ఐ కాస్ట్, బాటిల్ కాస్ట్, ప్రొడక్షన్ కాస్ట్ మొదలైనవి పెరగడం వలన అదనపు ఉత్పత్తికి సంబంధించి అప్పటివరకు ప్రభుత్వం నిర్ణయించిన లైసెన్స్ ఫీజును కొంత మేరకు తగ్గించినట్లయితే ఈ రాష్ట్రంలోనే అవసరమైన డిమాండ్ మేరకు ప్రొడక్షన్ వస్తుందనే ఉద్దేశ్యంతోటే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఎక్కువ స్థాయిలో ప్రొడక్షన్ జరి7గినందున ఈ మూడు నెలల కాలంలోనే సుమారు రూ70 కోట్ల రూపాయలు అదనపు ఆదాయం లభించింది. ప్రభుత్వం ఇచ్చిన ఈ రాయితీ వల్ల మూడు కోట్ల రూపాయల వరకు మినహాయిస్తే వ్యాపార పరంగా చూస్తే 70 కోట్ల రూపాయల వరకు ప్రభుత్వానికి లాభం వచ్చింది. అంతేగాకుండా ఈ అదనపు ఉత్పత్తికి సంబంధించి తగ్గించిన లైసెన్స్ ఫీజు అవసరాన్ని, ప్రొడక్షన్‌ను, డిస్టిలరీస్‌కు ఉన్న డిమాండ్ బట్టి క్రమబద్ధీకరించుకుంటూ కొంత టైమ్ బౌండ్ పెట్టుకొని ఒక్క నెల రోజుల వరకే దానిని పరిమితం చేయడం జరిగింది. ఈ నెల రోజులలో కూడా ప్రొడక్షన్ కన్నా ఆశించిన స్థాయిలో రాకపోవడం వలన 50 పైసలు ఉన్న దానిని రూ.1.50 చేయడం జరిగింది. రూ.3.00 ఉన్న దానిని రూ.3.00గానే స్థిరీకరించడం జరిగింది. మా ఎక్సైజ్, ఫైనాన్స్ డిపార్టుమెంట్ అధికారులు కలసి కూలంకషంగా చర్చించుకొని తాత్కాలికంగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అవసరాన్ని బట్టి తీసుకున్న నిర్ణయానికి మార్పులు, చేర్పులు, వెసులుబాటు చేసుకోవడానికి జీ.ఓ ఇవ్వడం జరిగింది. అంతకుమించి దీనిలో ఏమీ చర్చించడానికి అవకాశం లేదు.

దాదాపు తొమ్మిది సంవత్సరాలు పరిపాలన చేసిన పెద్ద మనుష్యులు కూడా అదనపు కోటాకు, కొత్త డిస్టిలరీస్‌కు తేడా లేకుండా మాట్లాడుతున్నారు. అదనపు కోటా అనేది ఇప్పుడు కొత్తగా ఇస్తున్నటువంటిది కాదు. 2002 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం అవసరాన్ని, డిమాండ్‌ను బట్టి రెండు కోట్ల లీటర్లు, మూడు కోట్ల లీటర్లు అదనపు కోటా ఇచ్చుకుంటూ వస్తారు. జనరల్‌గా అదనపు కోటా ప్రతి సంవత్సరం నవంబరు, డిసెంబరు, జనవరి ఈ మూడు నెలలలోనే అవసరం ఉంటుంది కాబట్టి అప్పుడు మాత్రమే అదనపు కోటాకు పర్మిషన్ ఇవ్వడం జరుగుతుంది. మేము తీసుకున్న నిర్ణయం వల్ల ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందే కానీ నష్టం చేకూరదు. అలాగే మాట్లాడుతున్న ఈ పెద్దలు కూడా అదనపు కోటాకు, విస్తరణకు, కొత్త డిస్టిలరీస్‌కు సంబంధించిన వ్యత్యాసాన్ని తెలుసుకోకుండా అన్నింటినీ ఒకే గాడిలోపెట్టి మాట్లాడడం సరైన పద్ధతి కాదు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : మంత్రిగారు డిమాండ్ ఎక్కువగా ఉంది కనుక ఇతర రాష్ట్రాల నుంచి మద్యం సరఫరా అయ్యే ప్రమాదం ఉంది కాబట్టి ఆ డిమాండ్‌కు తగినట్లుగా ఉత్పత్తి చేసుకోవడానికి మేము లైసెన్స్ ఫీజు తగ్గించామని చెబుతున్నారు. అయితే డిమాండ్ పెరగడం కొరకు, లైసెన్స్ ఫీజు తగ్గించి ఉత్పత్తి ఎక్కువ చేశారా? లేక నిజంగా డిమాండ్ ఉండబట్టి చేశారా అనేది మాకైతే డౌటే. మీరు డిమాండ్‌ను పెంచుతున్నారు. ఎక్కువ డిమాండ్ రావాలి. ఎక్కువ మంది తాగాలి. ఎక్కువ మంది తాగడం కొరకు ఎక్కువ ఉత్పత్తి కావాలి. ఎక్కువ ఉత్పత్తి చేయడానికి ఉత్పత్తిదారులకు మరిన్ని రాయితీలు మీరు ఇవ్వాలి. ఆ రకంగా మీరుఈ రాష్ట్రాన్ని తాగుడుమయంగా మార్చి రూ.70 కోట్ల రూపాయలను కూడా దీనిలో నుంచి సంపాదించుకున్నారు. దాని ఫలితంగా మీకు రూ.70 కోట్ల ఆదాయం వచ్చింది. జనం ఎక్కువ తాగారు. ఇంకా ఎక్కువ తాగుతారు కాబట్టి ఇంకా లైసెన్స్ తగ్గించి డిమాండ్‌ను మరింత పెంచేదానికి మేము ప్రయత్నిస్తామని మంత్రిగారు చెప్పిన సారాంశం. ఎప్పటిదాకా ప్రభుత్వానికి జనాల్ని తాగించి దానిని వనరుగా ఉపయోగించుకునే పాలసీ ఉంటుందో, అప్పటిదాకా మద్యం మీద ఈ రగడ జరుగుతూనే ఉంటుంది. దీనిని మీరు కంట్రోల్ చేయకుండా ఉత్పత్తి ఎక్కువ చేస్తే తప్ప అవసరాన్ని తీర్చలేమని చెప్పి, మీరు డిమాండ్‌ను పెంచుతున్నారు. ఉపాధి హామీ జరుగుతున్న ప్రాంతాలలో కూడా ఇక్కడ ఉపాధి హామీ పథకం ఉంది కనుక ఎక్కువ తాగేందుకు అవకాశం ఉంటుంది కాబట్టి ఇక్కడ షాపులు పెట్టండి, ఎక్కువ రేటుకు వేలంపాటలు పెట్టుకోండి అని చెప్పి ఎక్కడ, ఎప్పుడు, ఎంత తాగించవచ్చో మీ ఎక్సైజ్ అధికారులే పెద్ద ఎత్తున జనాన్ని ప్రోత్సహిస్తున్న పరిస్థితి అయినపుడు మీరు ఈ సమాధానం చెప్పడం ఎందుకు. ఈ సమాధానం కరెక్టు కాదు. మీరే డిమాండ్‌ను పెంచుతున్నారు. డిమాండ్ పెరిగిందని మళ్ళీ ఉత్పత్తి చేస్తున్నారు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో మేము మద్యపానాన్ని నియంత్రిస్తాం, నిరుత్సాహపరుస్తాం, కాలక్రమేణా మద్యపానాన్ని లేకుండా చేస్తామని రాశారు.

మేనిఫెస్టో రాసింది కూడా తమరే సార్. తమరి అధ్యక్షతన రాసారు. కానీ దురదృష్ట మేమంటే మీ సమక్షంలోనే ఇట్లాంటి చర్చ జరుగుతున్నది. మూడున్నర కోట్ల మద్యం ఎక్కువ కావాలి, అవసరం ఉందని, ముప్పై శాతం ఎక్కువ అమ్మకాలు జరగాలని ప్రభుత్వం జీ.ఓ ఇచ్చిన మాట నిజమా కాదా? మీరు మద్యాన్ని నియంత్రిస్తామన్న వాళ్ళు ఆరు డిస్టిలరీలకు ఎందుకు పర్మిషన్ ఇచ్చినట్లు? కారణమేమిటి? అంటే మీరు పెంచుతున్నారా? తగ్గిస్తున్నారా? ఈ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అమలుజరుగుతున్న తీరు ఇంత దారుణంగా ఉంది. స్వయంగా మన ఛైర్మన్‌గారే మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్‌గారు. ఎంత బాధకరమైన విషయమంటే ప్రభుత్వం ఇప్పటికైనా బాధ్యత తీసుకొని మద్యపాన నిషేధం వైపు, నిరుత్సాహ పరిచేవైపు ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పండి సంతోషిస్తాము కానీ పెంచుతున్నామంటే ఏమి న్యాయం. ఇదెక్కడి అన్యాయం.

శ్రీ పాలడుగు వెంకటరావు : అధ్యక్షా, చిన్న విషయం తమరికి గుర్తుచేయాలి. కర్నూలు విషయం కాబట్టి తమకు గుర్తు చేస్తున్నాను. పెద్దాయన కమ్యూనిస్ట్ కామ్రేడ్ మాట్లాడారు. కాంగ్రెస్ మేనిఫెస్టో గురించి మాట్లాడారు. ఇప్పుడు కాదు గాంధేయవాదులుగా ఈనాటికీ మనం ఉన్నాము. కానీ మనం కర్నూలులో గవర్నమెంట్‌ను కూడా ఓడించుకున్నాము. పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, తరిమెళ్ళ నాగిరెడ్డి తదితర పెద్దలు ఆనాడు మద్యపానం నిషేధం వద్దు ఓపెన్ చేయాలి అన్నారు. చివరికి వావిలాల గోపాలకృష్ణయ్యగారు కూడా అందులో ఉన్నారు. ఆ తర్వాతే అక్కడ గవర్నమెంట్ పడిపోయింది.

(అంతరాయం)

శ్రీ చేరుపల్లి సీతారాములు : మేము నిషేధం పెట్టమని ఏమీ అడగలేదు. మద్యపానం నిరుత్సాహపరచండి. మీరు మేనిఫెస్టోలో రాశారని అంటున్నాము. మేము చెప్తున్నది అదే. మీరు వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

శ్రీ పాలడుగు వెంకటరావు : ఇప్పటికీ మద్యపాన నిషేధం ఉండాలనే అంటాము. పొరపాటుగా మేము వ్యంగ్యంగా ఏమీ మాట్లాడలేదు. జరిగింది నేను చెప్పాను.

శ్రీ ఎం.వి.ఎస్ శర్మ: గాంధీగారి పేరు చెప్పి ఓట్లు తెచ్చుకునే వారు ఆ పేరు మానేసి తరిమెళ్ళ నాగిరెడ్డిగారి పేరు ఎందుకు చెప్పాల్సి వచ్చింది?

శ్రీ పాలడుగు వెంకటరావు : ఎందుకంటే ఆనాడు మద్యపానం ఉండాలని చెప్పినటువంటి వ్యక్తి కాబట్టి చెప్తున్నాను. ప్రభుత్వం పడిపోయిందే మద్యపానం గురించి. అది మీరు తెలుసుకోలేకపోతే ఎలా?

(అంతరాయం)

ఉ. 11.40

శ్రీ చేరుపల్లి సీతారాములు : మేము మద్యపాన నిషేధం ...

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : మంత్రిగారు చూడబోతే జనాలందరినీ తాగుబోతుల్ని చేసేటట్లు ఉంది...

MR. CHAIRMAN : I am not allowing anybody. Please, take your seat.

(అంతరాయం)

శ్రీ జి. తిప్పేస్వామి: అధ్యక్షా,

మిస్టర్ ఛైర్మన్ : మీ కెందుకు సంబంధం...

శ్రీ జి. తిప్పేస్వామి : అధ్యక్షా, నేను మద్యానికి సంబంధించి ఎక్సైజ్ కాంట్రాక్టరుగా ఉన్నాను. అందులో సాధక బాధకాలు చెపుతాను...

మిస్టర్ ఛైర్మన్ : మీకు తెలియదా? I have called Mr. T.G.V. Krishna Reddy.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : అధ్యక్షా, క్షేత్రస్థాయిలో ఎక్సైజ్ చట్టంలోని నిబంధనలను పబ్బులకు, మామూలుగా ఉన్నటువంటి బార్లకు, వైన్ షాపులకు అమలులోకి తీసుకురావడం లేదు. వీటిపై చర్యలు తీసుకుంటున్నామన్నారు కానీ, ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? ఎన్నిచోట్ల లైసెన్సులను రద్దు చేశారనే వివరాలను చెప్పవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. తిప్పేస్వామి : అధ్యక్షా, చాలా మంచి సబ్జక్టు డిస్కషన్‌లోకి వచ్చింది...

మిస్టర్ ఛైర్మన్ : ఇవన్నీ ఎందుకండీ. Nothing will go on record.

శ్రీ జి. తిప్పేస్వామి ః అధ్యక్షా, ఈ సమస్య మన రాష్ట్రంలో గత వారం, పదిరోజుల నుండి కుదిపేస్తున్న సందర్భంలో ఈ డిస్కషన్ రావడం, నీతికీ, నిజాయితీకి మారుపేరైన మన ముఖ్యమంత్రి శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో మన ఎక్సైజ్ శాఖా మంత్రి శ్రీ మోపిదేవి వెంకట రమణ రావు పనిచేస్తున్న సందర్భంలో నేను కూడా కొంతకాలం...

మిస్టర్ ఛైర్మన్ః సప్లిమెంటరీ చెప్పండి. ఇప్పుడు సమయం 12.00 గంటలు కావస్తోంది... That's why I didn't allow you.

శ్రీ జి. తిప్పే స్వామి ః ఒక్క నిమిషమే అధ్యక్షా. ఈ వ్యవస్థకు సంబంధించి ప్రభుత్వంలో లోప భూయిష్ట విధానం ఉంది. ఈ పాలసీ మార్చడానికి ప్రభుత్వం ఆలోచన ఏదైనా చేస్తున్నదా? నేను గతంలో ఎక్సైజ్ కాంట్రాక్టరుగా పనిచేశాను, కావున ఇందులో ఉండే లొసుగులన్నీ నాకు తెలుసు. కావున ఈ పాలసీ విధానం మార్చడానికి ప్రభుత్వం ఏదైనా ఆలోచన చేస్తే బాగుంటుందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మోపిదేవి వెంకట రమణా రావు ః గౌరవ సభ్యులు మాట్లాడిన దానిలో డిమాండ్ ఉంది కాబట్టి, మీరు ఇష్టం వచ్చినట్లు అదనపు ఉత్పత్తులకు పర్మిషన్ ఇస్తారా అని ఒక పాయింట్ ను రెయిజ్ చేశారు. ఇక్కడ ఉన్నటువంటి పరిస్థితులలో డిమాండ్‌కు తగ్గట్లుగా ఉత్తత్తి రాకపోయినా, ఇది ప్రజలకు నిత్యావసర వస్తువు అని నేను మాట్లాడడం లేదు అధ్యక్షా, ప్రస్తుత ప్రభుత్వ విధానాలలో ఇది ఒక అంశంగా ఉంది కాబట్టి, దానిలో నిబంధనల మేరకు పనిచేయవలసిన అవసరం ఉంది. ఏ డిస్టిలరీకి అయినా కూడా వారికిచ్చినటువంటి రెగ్యులర్ కెపాసిటీ ఉత్పత్తి అయిపోయిన తరువాత, వారు అదనపు ఉత్పత్తికి వెళ్ళాలంటే, తప్పనిసరిగా ప్రభుత్వం నుంచి వారికి వెసులుబాటు కల్పించేటటువంటి నిబంధనలు మన చట్టంలో ఉన్నాయి. దానికనుగుణంగానే ప్రతి సంవత్సరం కూడా సుమారు మూడు కోట్ల లీటర్ల అదనపు ఉత్పత్తికి అనుమతినివ్వడం అనేది 2002-03వ సంవత్సరం నుంచి జరుగుతూ వస్తున్నది. ఈ రోజు క్రొత్తగా వచ్చిన విధానం కాదది. కానీ, ప్రతిపక్షసభ్యులు ఏమంటున్నారంటే, డిమాండ్ ఉన్నది కాబట్టి, దానికి తగ్గట్టుగా, ఉత్పత్తి చేయడానికి అడ్డగోలుగా అనుమతులు ఇస్తారా అంటే, ఈ రోజు మార్కెట్లో డిమాండ్‌కు తగ్గట్లుగా సప్లయ్ లేదనుకోండి, తప్పనిసరిగా ఇతర రాష్ట్రాల నుండి రకరకాలైన మార్గాలలో కల్తీ మద్యాలు మార్కెట్‌లోకి వచ్చి, అనేక రకాల అనర్ధాలకు దారితీసే పరిస్థితి ఉంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చట్టంలో ఉన్న నిబంధనల మేరకు వారు అడిగినంత కాకపోయినా, దానిని స్ట్రీమ్ లైన్ చేస్తూ, ఆ డిస్టిలరీ యొక్క కెపాసిటీ ఏమిటి, గత సంవత్సరం ఎంత ఉత్పత్తి చేశారు, ఇప్పటివరకూ ఎంత మేరకు ఉత్పత్తి చేశారు, ప్రస్తుతం అడుగుతున్న దానికి కంపారిజన్ ఎలా ఉన్నది మొదలైన అంశాలనన్నింటినీ స్క్రూటినీ చేసిన తరువాతనే అదనపు కోటాకు పర్మిషన్ ఇవ్వడం జరుగుతుంది. అంతేగానీ, ప్రభుత్వ నిబంధనలను, అతిక్రమించో లేక వాటికి భిన్నంగానో

అడిషనల్ కోటాకు పర్మిషన్ ఇవ్వడమనేది ఇంతవరకూ జరగలేదు. సభ్యులు శ్రీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, నిబంధనలను అతిక్రమించిన వారి మీద ఏ విధమైన చర్యలు తీసుకున్నారని అన్నారు. అసలు సమస్య ప్రారంభమైంది ఇక్కడే అధ్యక్షా. ఈమధ్య కాలంలో బహిరంగ వేలం పద్ధతి వచ్చిన తరువాత ఈ వ్యవస్థలోనే కొన్ని లోటుపాట్లు ఉండడం వలన, ఈ డిపార్టుమెంట్‌లోనే కొంత స్ట్రీమ్ లైన్ తప్పిందనే అంశాన్ని అనేక సందర్భాలలో సంబంధిత శాఖా మంత్రిగా ప్రెస్ మీట్‌లో చెప్పడం జరిగింది. బహిరంగ వేలం వచ్చిన తరువాత ఈ వ్యవస్థ కొంత ట్రాక్ తప్పింది. ఈ పరిస్థితులలోనే అడ్డగోలుగా పాడుకున్నటువంటి లైసెన్సుదారులు వారు పెట్టినటువంటి పెట్టుబడులను రాబట్టడానికి ప్రభుత్వం నిర్ణయించిన ధరలను అతిక్రమించి కొంత ఎం.ఆర్.పి.ని పెంచి మద్యం అమ్ముతున్న పరిస్థితులు ఉన్నాయి. ఈ పరిస్థితులలోనే నేను సంబంధిత మంత్రిగా ఎక్సైజ్ శాఖ ను చేపట్టిన తరువాత అనేక పర్యాయాలు దీని మీద కూర్చుని మాట్లాడుకుని, గతంలో ఒక లైసెన్సీ ఎం.ఆర్.పి. వైలేషన్‌కి వెడితే, రూ.50,000లు పెనాల్టీ ఫిక్స్ చేసిన పరిస్థితి ఈ రాష్ట్రంలో ఏనాడూ లేదు. అలాంటిది మొట్టమొదటగా రూ.50,000లు ఫిక్స్ చేశాము. కొంతకాలం ఈ అమౌంట్‌ను ఫిక్స్ చేసి చూసిన తరువాత, సుమారు గత సంవత్సరం నవంబరు నెల నుంచి ఈ ఎం.ఆర్.పి. రేటు కంట్రోలు చేసే ...

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, ఓపెన్ ఆక్షన్‌కి సంబంధించి మీరు ఎంత స్పష్టమైన...

శ్రీ మోపిదేవి వెంకట రమణా రావు ః అధ్యక్షా, నేను మాట్లాడిన తరువాత వారిని మాట్లాడమనండి. ఎవరైనా కానీ ఎం.ఆర్.పి. వైలేషన్స్ కానివ్వండీ, ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించితే వారి మీద సుమారు రూ.50,000ల నుంచి సుమారు లక్ష రూపాయలవరకూ పెనాల్టీ ఫిక్స్ చేశాము. దీనిని లక్షరూపాయల వరకూ పెనాల్టి పెంచాము. ఆ విధంగా నెంబర్ ఆఫ్ కేసులను కూడా వ్రాయడం జరిగింది. ఇంత జరిగిన తరువాత కూడా వారిలో మార్పు రావడం లేదు కాబట్టి, వారి లైసెన్సును రద్దు చేయాలని ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఆ క్రమంలో భాగంగానే ఈ మధ్యకాలంలో సుమారుగా 22 షాపుల లైసెన్సులను రద్దు చేయడం జరిగింది. ఇది ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఏనాడూ కూడా లేని పరిస్థితి ఈ మధ్యకాలంలోనే జరిగింది. కాబట్టి, దీనిని నియంత్రించడానికి మేము అంత కఠినంగా నిర్ణయాలు తీసుకున్నాము. ఈ నిర్ణయాలు తీసుకుంటూ ప్రయాణం చేస్తున్నాము కాబట్టే, ఈ సమస్యను ఏదో ఒక కోణంలో రాంగ్ ట్రాక్ పట్టించి, సైడ్ డైవర్షన్ చేయాలన్న ఉద్దేశ్యంతోనే ఈరోజు సంబంధిత శాఖా మంత్రిగా, నాకు సంబంధం లేని ఎలిగేషన్స్ పై నిందలు మోయవలసి వస్తోంది. అయినా, వాటన్నింటిపై మేము సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. ఈ విషయం మీద సభలో ప్రస్తావన వచ్చినప్పటి నుంచీ కూడా వీటన్నింటికి సంబంధించి ప్రస్తుతం ఎక్సైజ్‌శాఖలో ఉన్నటువంటి విధానం గురించి గానీ, ఇప్పుడు జరుగుతున్న పరిణామాల గురించి గానీ, గతంలో జరిగిన పరిణామాల గురించి గానివ్వండీ, ఎవరి హయాంలో ఎంతెంత స్కాములు

జరిగాయి? ఎవరి కాలంలో ఈ డిపార్టుమెంట్‌లో అవినీతి జరిగిందనే దాని మీద క్షుణ్ణంగా ప్రభుత్వ పరంగా డీటైల్డ్‌గా చర్చించడానికి మేము సిద్ధగా ఉన్నాము. చర్చకు రానివ్వకుండా, రోజూ ఏదో ఒక అంశాన్ని ప్రతిపక్షాలు రెయిజ్ చేస్తున్నాయి. వారేంటి అధ్యక్షా, వారేమిటి మాట్లాడేది? ఈ క్రమంలోనే వీటన్నింటిని చర్చించడమే కాకుండా, లైసెన్సులు...

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః మేము అవినీతి గురించి సప్లిమెంటరీ అడగలేదు...

శ్రీ వై. శివరామిరెడ్డి ః మీరు చెప్పేదేనా, మంత్రిగారు చెప్పేది కూడా వినండి...

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః మేము అడిగిన దానికి సమాధానం చెప్పకుండా, ఆయన ఏదో సమాధానం చెపితే ఇక్కడ వినడానికి ...

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ మోపిదేవి వెంకట రమణా రావు ః అధ్యక్షా, మద్యానికి సంబంధించి తగ్గించే విధానామా లేక పెంచే విధానమా అని గౌరవ సభ్యులు అన్నారు. ఏనాడూ కూడా మద్యాన్ని రద్దు చేస్తామని ప్రజల ముందు వాగ్దానాలు ఇచ్చి దశల వారీగా కుదరదని చెప్పేసి ఎత్తేసే పరిస్థితి మా పార్టీకి ఈనాడూ, ఏనాడూ కూడా రాదు. మా పాలసీ ప్రకారం ఉన్నటువంటి విధానాలను దృష్టిలో పెట్టుకుని, రానున్న రోజులలో అనగా మూడు, నాలుగు మాసాలలో క్రొత్త పాలసీ విధానం రావలసిన అవసరం ఉంది కాబట్టి, ప్రస్తుతం ఉన్న పరిస్థతులు ఏవిధంగా ఉన్నాయి? వాటికనుగుణంగా ప్రజల నుంచి ఏవిధమైన వ్యతిరేకత రాకుండా, ప్రజలు హర్షించే విధంగా, ప్రజలంటే మొత్తం అందరూ కాదు అధ్యక్షా, ఈ డిపార్టుమెంటుకు సంబంధించిన వారు గానీ, డ్రింక్ చేసే వారు కానీ, ఎవరైనా, ఏ పార్టీ నుండి కూడా క్రిటిసైజ్ రాకుండా, ఒక చక్కని పాలసీని ప్రవేశపెట్టాలనే ప్రయత్నం మేము చేస్తున్నాము. తప్పనిసరిగా రానున్న రోజులలో అటువంటి పాలసీని ఈ రాష్ట్రంలో ప్రవేశపెడతామని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

MR. CHAIRMAN : Now, Question No. 6200 (52)

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, నా ప్రశ్నకు సమాధానం రాలేదు.

MR. CHAIRMAN : No, I am not allowing anybody.

## హెచ్ఐవి రోగులకు పింఛను

ప్రశ్న నెం.6200 (52)

శ్రీ చేరుపల్లి సీతారాములు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ఇందిరా క్రాంతి పథం, మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని హెచ్ఐవి రోగుల సంఖ్య జిల్లా వారీ వివరాలేమిటి:

ఆ) వారికి పెన్షన్లను మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా వుందా;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన ఐకెపి, పి, ఎస్‌హెచ్‌జిలు, మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమ, బాల నేరస్థుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి)

అ) 2001-2011 మధ్యకాలంలో మొత్తం 6,01,393 మంది వ్యక్తులను హెచ్ఐవి రోగులుగా కనుగొనడమయింది / గుర్తించడమయింది. జిల్లా వారీ వివరాలను సభా సమక్షంలో వుంచడమయింది.

ఆ) అవునండీ. చికిత్స పొందుతున్నట్టి రోగులకు నెల ఒక్కింటికి రూ.200 చొప్పున పెన్షన్లను మంజూరు చేసే ప్రతిపాదన వుంది.

ఇ) ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలలో గల ప్రభుత్వ ఎఆర్‌టి కేంద్రాలలో గరిష్టంగా ఆరునెలల కాలం పాటు యాంటీ రిట్రోవైరల్ థెరఫి (ఎఆర్‌టి) ఔషధాలను పొందుతున్న బిపిఎల్ కుటుంబాల వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "ఎఆర్‌టి పై వున్న రోగులకు" రూ.200 చొప్పున పెన్షన్ అనే పథకాన్ని 2-4-2009 తేదీగల ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం.87 ద్వారా ప్రవేశపెట్టింది. ప్రభుత్వం రోగి గుర్తింపును పరిరక్షించే ఉద్దేశ్యంతో పెన్షన్ మొత్తాలను ఏటిఎం కార్డుల ద్వారా పంపిణీ కోసం ఉత్తరువు చేసింది. పెన్షన్ తీసుకోవడానికి అంగీకరించి, ఎఆర్‌టి పై వున్న 35,902 రోగులకు గాను 30,607 ఏటిఎం ప్రీపెయిడ్ కార్డులను తయారు చేసి ఎపిఎస్ఎసిఎస్ ద్వారా సంబంధిత ఎఆర్‌టి కేంద్రాలకు పంపడమయింది. పిన్ మెయిలర్లను సంబంధిత ఎఆర్‌టి రోగులకు పంపిణీ చేయడానికి వాటిని డిఆర్‌డిఏ కు పంపడమయింది.

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

16వ సమావేశం

ప్రశ్న నెం. 6200 లోని ( ఎ ) ఖండానికి సమాధానం

జిల్లావారీ వివరాలు క్రింద చూపడమైంది

| వరుస సంఖ్య | జిల్లా | 2002-2011 మధ్య కాలంలో కనుగొన్న/ గుర్తించిన హెచ్ ఐ వి + వ్యక్తుల మొత్తం సంఖ్య |
|---|---|---|
| 1 | ఆదిలాబాద్ | 6065 |
| 2 | అనంతపూర్ | 18128 |
| 3 | చిత్తూరు | 25852 |
| 4 | తూర్పు గోదావరి | 62984 |
| 5 | గుంటూరు | 68867 |
| 6 | హైదరాబాద్ | 61316 |
| 7 | కడప | 13856 |
| 8 | కరీంనగర్ | 19173 |
| 9 | ఖమ్మం | 15249 |
| 10 | కృష్ణా | 55392 |
| 11 | కర్నూలు | 21102 |
| 12 | మహబూబ్ నగర్ | 11179 |
| 13 | మెదక్ | 12211 |
| 14 | నల్గొండ | 17536 |
| 15 | నెల్లూరు | 18303 |
| 16 | నిజామాబాద్ | 13554 |
| 17 | ప్రకాశం | 32315 |
| 18 | రంగారెడ్డి | 10288 |
| 19 | శ్రీకాకుళం | 14536 |
| 20 | విశాఖపట్నం | 32379 |
| 21 | విజయనగరం | 11756 |
| 22 | వరంగల్ | 17197 |
| 23 | పశ్చిమ గోదావరి | 42155 |
| | రాష్ట్ర మొత్తం | **601393** |

వి. సునీత లక్ష్మా రెడ్డి,
ఇందిరా క్రాంతి పథం, పెన్షన్లు,స్వయం సహాయక బృందాలు,
మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమం,
బాలసేరస్తుల సంక్షేమ శాఖ మంత్రి.

*ఉ.11.50*

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా! హెచ్.ఐ.వి పేషెంట్లను నియంత్రించడం కోసం ప్రభుత్వం రోజూ కొన్ని కార్యక్రమాలు చేస్తున్నామని చెపుతున్నారు. మరి ఇన్ని కార్యక్రమాలు చేస్తుంటే దాదాపు 6,1,393 మంది హెచ్.ఐ.వి రోగులను ఈ రాష్ట్రంలో గుర్తించినట్లు ఉంది. ఒక్కొక్క జిల్లా గురించి ఇచ్చిన వివరాలను చూస్తే ఆందోళన కలుగుతుంది. 68,000, 61,000, 25,000 ఇలా ఉన్నారు. ఇన్ని ప్రయత్నాలు చేస్తున్నా హెచ్.ఐ.వి రోగులు పెరగడానికి కారణాలు ఏమిటి. దీనిని నివారించడానికి, తగ్గించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటని తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అదేవిధంగా పెన్షన్లు ఇస్తామని 2010, డిసెంబరు 9 వ తారీఖున డి.ఎం & హెచ్.ఓ డిపార్టుమెంటు వారికి జి.ఓ ఇచ్చారు. మూడు సంవత్సరాలు అయింది. మనిషికి రూ.200/- పెన్షను ఇస్తామని. ఇప్పుడు 23 జిల్లాలలో ఎ.ఆర్.టి మందుల తీసుకుంటున్న వాళ్ళు 96,760 మంది ఉండి రూ.200/-ల పెన్షను కోసం ఎదురు చూస్తున్నారు. మూడు సంవత్సరాల నుండీ ఎందుకు ఇవ్వడం లేదు. దానికి కారణం ఏమిటి. అసలు ఆ రూ.200/- పెన్షను ఏ మూలకు సరిపోదు. దానిని కనీసం రూ.1000/- చేయాలని వారు కోరుతున్నారు. మరి మూడు సంవత్సరాలు ఎందుకు అమలు జరగడంలేదో కారణాలు తెలియచేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి వి.సునీతాలక్ష్మారెడ్డి: అధ్యక్షా! ప్రభుత్వం మెడికల్ & హెల్త్ డిపార్టుమెంటు ద్వారా దీనిని నివారించడానికి, అవేర్‌నెస్ తీసుకురావడానికి అన్ని విధాలుగా ప్రయత్నాలు చేయడం జరుగుతుంది. వారు అడిగిన ప్రశ్నకు సమాధానం మెడికల్ & హెల్త్ డిపార్టుమెంటు నుండి రావలసింది. పెన్షన్ల విషయానికి వస్తే 2009 వసంవత్సరంలో మెడికల్ & హెల్త్ డిపార్టుమెంటు వారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. దాని తరువాత పెన్షన్లను ఐ.కె.పి/డి.ఆర్.డి.ఎ ల ద్వారా ఇస్తున్నామన్న ఆలోచనతో ఆ సబ్జెక్ట్ ని మా డిపార్టుమెంటుకు ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. దీనిద్వారా 6 లక్షల మందిని గుర్తించితే, 1 లక్షా 8 వేల మంది మాత్రం సెంటర్లకు రావడం జరుగుతుంది. వీరంతా పెన్షన్‌కి ఎలిజిబిలిటీ వున్నటువంటి వారు. 3,63,000 మంది రిజిస్టర్ చేయించుకున్నారు అంటే రెగ్యులర్‌గా వచ్చి స్క్రీనింగ్ చేయించుకుంటున్నారే తప్ప మెడిసిన్లు తీసుకునే స్టేజ్ వరకు వారు రాలేదు. 1 లక్షా 8 వేల మందిలో దాదాపు 45 ఎ.ఆర్.టి సెంటర్లలో మాత్రం మేము పెన్షన్లు తీసుకుంటాము అని వచ్చినటువంటి, అప్లికేషన్లు పెట్టినటువంటి వారు మాత్రం ఈ రోజు వరకు 35,000 మంది మాత్రమే ఉన్నారు. పెన్షను తీసుకోవాలని అనుకుంటే మామూలుగా పెన్షన్లు ఇచ్చినట్టుగా వారికి ఇస్తే సమాజములో వారి గౌరవానికి భగం కలగకుండా, వారి యొక్క ఐడెంటిటీని కాపాడడానికి, పరిరక్షించడానికి ఎటిఎం కార్డుల ద్వారా పెన్షన్లు ఇచ్చే ఆలోచనలో ఉండటము వలన కొంత ఆలస్యం జరిగినప్పటికీ, ఈ సంవత్సరము బడ్జెట్ లో 35,000 తోపాటూ అదనంగా ఇంకా ఎవరైనా ధరఖాస్తు చేసుకున్నా వారికి ఇవ్వడానికి రూ.9.6 కోట్లు మనం బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. ఆల్‌రెడీ బిల్లులు డి.ఆర్.డి.ఎ సెంటర్లకు, అక్కడ నుంచి

ఎ.ఆర్.టి సెంటర్లకు వెళ్ళడం జరిగింది. మార్చి 1వతారీఖు నుంచి ఫిబ్రవరి నెలకు సంబంధించిన పెన్షన్లు వారికి ఇవ్వడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకోవడం జరిగింది. పెన్షన్లు ఇవ్వడానికి ఎం.పి.డి.ఒ, తహసీల్దారు ద్వారా ఇప్పించడానికి ప్రయత్నం చేసినా, ఈ వ్యాధి ఉంది అని పదిమందికి తెలిసిపోతుందన్న ఆలోచనతో పెన్షన్లు తీసుకోవడానికి ఎవరూ ముందుకు రాకపోవడం వలన ఆలస్యం జరిగింది. దానికోసం ఒక ఆలోచన చేసి ఏ విధంగా చేస్తే బాగుంటుంది, వారి సమాచారాన్ని గోప్యంగా ఉండడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకున్న తరువాత ఎ.టి.ఎం కార్డుల ద్వారా ఇవ్వాలని నిర్ణయం చేయడం వలన కొంత ఆలస్యం జరిగింది. ఇంకా 1 లక్షా 8 వేల మంది ఉన్నారు. 35 వేల మంది ఉన్నా కూడా ఇంకా 60 వేల మందికి పెన్షన్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. ఎవరైతే అప్లికేషన్లు పెట్టుకుని ఉన్నారో వారందరికీ కూడా పెన్షన్లు ఇవ్వడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేసున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా! మంత్రిగారు ధరఖాస్తు పెట్టుకోవడానికి సిద్ధంగా లేరు అని చెప్పారు. అది అబద్ధం సార్. 36 వేల మంది ధరఖాస్తు పెట్టుకున్నారని మంత్రిగారే చెప్పారు. మరి ధరఖాస్తు పెట్టుకున్న 36 వేల మందికి పెన్షన్లు ఇవ్వడానికి మూడు సంవత్సరాల సమయం ఎందుకు పట్టింది? మూడు సంవత్సరాల సమయం పట్టే అవసరం లేదు. రెండవది, హెచ్.ఐ.వి రోగుల సంఖ్య పెరుగుతుందే తప్ప తరగడం లేదు. ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది. మూడవది, పెన్షను రూ.200/- నుంచి రూ.1000/- పెంచే ఆలోచన ఏమైనా ఉన్నదా, లేదా? మూడు ప్రశ్నలకు సమాధానం రావాలి అధ్యక్షా.

శ్రీమతి వి.సునీతాలక్ష్మారెడ్డి: అధ్యక్షా! దీనికి సంబంధించి మెడికల్ & హెల్త్ డిపార్టుమెంటు వారు హెచ్.ఐ.విని కంట్రోల్ చేయాలనే ఆలోచనతో వారికి పౌష్టిక ఆహారం ఇచ్చినట్లయితే రెడ్యూస్ చేయడానికి అవకాశం ఉంటుందనే ఆలోచనతో 2009 వ సంవత్సరంలో వారు (మెడికల్ & హెల్త్ డిపార్టుమెంటు) నిర్ణయం తీసుకోవడం జరిగింది. కానీ పెన్షన్ల విషయంలో మెడికల్ & హెల్త్ డిపార్టుమెంటు వారికి సాధ్య పడదన్న ఆలోచనతో, మా డిపార్టుమెంటుకు ఇవ్వడం జరిగింది. మేము వివరాలు తెప్పించుకొని చూసిన తరువాత పెన్షన్లు డైరెక్టుగా తీసుకోవడానికి సిద్ధంగా లేరు అనే ఆలోచనతో, ఏ విధంగా ఇస్తే బాగుంటుందని వివిధ రకాలుగా పేషెంట్లతో మాట్లాడినపుడు (ఎ.టి.ఆర్ సెంటర్లకు ప్రతి నెలా ఉచితంగా బ్లడ్ స్క్రీనింగు చేసి మందులు ఇవ్వడం జరుగుతుంది కాబట్టి) వారు ఎ.టి.ఆర్ సెంటర్లకు వచ్చినపుడు ఎ.టి.ఎం కార్డులు వారికి ఇచ్చినట్లయితే వారు పెన్షన్లు తీసుకునే అవకాశం ఉంటుందనే ఆలోచనతో కొంత ఆలస్యం జరిగింది. ఇప్పటికైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. వారికి మెడిసన్లతోపాటు పౌష్టికాహారం సప్లిమెంట్‌గా ఇవ్వడానికి ఈ రూ.200/- పెన్షను ఇస్తున్నాము. దీనిని పెంచే ఆలోచన ప్రస్తుతానికి గవర్నమెంటుకు లేదు.

MR CHAIRMAN: Question No. 5882 (59) postponed at the request of the Member. Now, Question No. 6217 (60).

## చిత్తూరు జిల్లాలో విజయ పాడి పరిశ్రమ

ప్రశ్న నెం.6217 (60)

శ్రీ యండవల్లి శ్రీనివాసులు రెడ్డి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన పశు సంవర్ధక మరియు పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా

ఎ. చిత్తూరు జిల్లాలోని విజయ పాడి పరిశ్రమను తిరిగి ప్రారంభించాలనే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ;

బి. అయినచో, ఆ వివరములేమి?

**గౌరవనీయ పశు సంవర్ధక మరియు పాడిపరిశ్రమాభివృదిశాఖ మంత్రి**
**(శ్రీ పి.విశ్వరూప్)**

ఎ. లేదండీ.

బి. చిత్తూరు పాల యూనియన్ నిర్వహిస్తున్న చిత్తూరు డైయిరీ రూ.140.04 కోట్ల మొత్తం మేర పేరుకుపోయిన సంచిత నష్టాల కారణంగా 29-07-2003 తేదీ నుండి లిక్విడేషన్ లో ఉన్నది.

శ్రీ వై. శ్రీనివాసులు రెడ్డి: అధ్యక్షా! బ్రిటిష్ హయాం కంటే ముందు 1945 సంవత్సరంలో చిత్తూరులో పాల శీతలీకరణ కేంద్రం ఏర్పడి , 1983, 1984 సంవత్సరాలలో ఆరు సహకార అనుబంధ కేంద్రాలు ఏర్పడి, 2002 సంవత్సరం నాటికి 3 లక్షల 75 వేల లీటర్ల సేకరణతో దేశంలోనే గుజరాత్ తరువాత రెండవ స్థానంలో ఉన్న ఈ విజయ పాల డైయిరీని జిల్లా అంతా దాదాపు అన్ని మండలాల్లో సొంత ఆస్తులు కలిగి ఉన్న ఈ విజయా పాల డైయిరీని 2004 వ సంవత్సరంలో శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు తిరిగి పునః ప్రారంభిస్తామన్నారు. ఆ మాట మీరు నిలబెట్టుకోవడం లేదా.

శ్రీ పి.విశ్వరూప్: అధ్యక్షా! చిత్తూరులో ఉన్న ఎ.పి.డైయిరీ, ఆనాటి ముఖ్యమంత్రిగారు చంద్రబాబునాయుడు గారి హయాంలోనే దీనిని భ్రష్టు పట్టించి దివాళా తీయించిన విషయం ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిఒక్కరికీ తెలుసు. డైయిరీ వ్యవస్థనే ... సమాధానం చెప్పనివ్వండి. మాట్లాడనివ్వండి. ఈ

రోజు డైయిరీ వ్యవస్థనే నష్టాల్లోకి నెట్టిన ఘనత చంద్రబాబునాయుడుగారిదే. ఆ జిల్లాకి చెందిన వ్యక్తిగా, ఆ జిల్లానుంచి దాదాపు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిగా ఆ జిల్లానే ప్రధానంగా నష్టాల్లోకి నెట్టిన వ్యక్తిగా, దాదాపు రూ.140.04 కోట్లు నష్టాల్లో ఉంది. దానిని ఈ రోజు రిఓపెన్ చేసే అవకాశం లేదు.

(తెలుగుదేశం సభ్యులచే అంతరాయం)

12.00pm

పి. విశ్వరూప్ ః ఈ వేళ డైరీ రంగాన్ని నష్టాలలోకి నెట్టిన ఘనత చంద్రబాబు నాయుడి గారికి వస్తుంది. ఆ జిల్లాకు చెందిన వ్యక్తిగా, ఆ జిల్లానుండి తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిగా, ఆ జిల్లాను ప్రధానంగా నష్టాలలోకి నెట్టినటువంటి వ్యక్తిగా, ఈ డైరీ దాదాపు రూ.140 కోట్లు నష్టాలలో పూడుకొని వుంది, దానిని రివైవ్ చేసే అవకాశం లేదు.

(సర్వశ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, బి. లక్ష్మీనారాయణ, వై.వి.బి. రాజేంద్రప్రసాద్ వారి వారి స్థానాలలో నిలబడి "చంద్రబాబుగారు జిల్లాను భ్రష్టు పట్టించారు" అన్న మాటను గౌరవ మంత్రిగారు వెనక్కు తీసుకోవాలని నినాదాలు చేశారు.)

మిష్టర్ ఛైర్మన్ ః కూర్చోండి, కూర్చోండి....

శ్రీ పి. విశ్వరూప్ ః రాజేంద్రప్రసాద్ గారూ, కూర్చోండి, సబ్జెక్ట్ మీదనే మాట్లాడుతున్నాను, అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన, చిత్తూరు జిల్లాలో ఉన్నటువంటి ఏ.పి. డైరీని పునః ప్రారంభించేటువంటి అవకాశం మైనా ఉన్నదా? లేదా? అని అడిగినదానికి నేను ముందే పునః ప్రారంభించే అవకాశం లేదని స్పష్టంగా చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు మళ్లీ, మళ్లీ అడిగారు, గౌరవ సభ్యుడు రాజశేఖర రెడ్డి గారు మాటిచ్చారు కాబట్టి...

.... అంతరాయం ....

(సర్వశ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, బి. లక్ష్మీనారాయణ, వై.వి.బి. రాజేంద్రప్రసాద్, పొగాకు యాదగిరి వారి వారి స్థానాల నుండి పోడియం వద్దకు వచ్చి నిలబడి "చంద్రబాబుగారు జిల్లాను భ్రష్టు పట్టించారు" అన్న మాటను ఉపసంహరించుకోవాలని నినాదాలు చేయసాగారు.)

పి. విశ్వరూప్ ః కేవలం హెరిటేజ్ డైరీ కోసం చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి డైరీ వ్యవస్థను భ్రష్టు పట్టించారు. చంద్రబాబు నాయుడు గారు డైరీ రంగాన్నీ భ్రష్టు పట్టించారు.

(సర్వశ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, బి. లక్ష్మీనారాయణ, వై.వి.బి. రాజేంద్రప్రసాద్, పొగాకు యాదగిరి వారి వారి స్థానాల నుండి పోడియం వద్ద నిలబడి "ఎనిమిది సంవత్సరాల నుండి బాగు చేయకుండా ఇంకా ఏ మెహం పెట్టుకొని వస్తారు", "చంద్రబాబు గారు జిల్లాను భ్రష్టు పట్టించారు" అన్న మాటను ఉపసంహరించుకోవాలని నినాదాలు చేస్తూ పోడియం వద్దకు వచ్చారు.)

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : మంత్రులు సభ్యులను రెచ్చగొడతారా? మంత్రులకు సభ జరగాలని లేదా?

.... అంతరాయం ....

మిష్టర్ ఛైర్మన్ : శ్రీధర్‌బాబు గారు మాట్లాడండి..... Now question hour is over, presentation of the petition ......

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : నా జిల్లా రైతుల గురించి ఒక ప్రశ్న అడిగితే, మంత్రులు దాటవేసే సమాధానం గాని, తప్పుదారులు పట్టించే సమాధానం గాని చెప్పడం బాగా లేదు.

శ్రీ పార్థ సారధి : సమాధానం చెప్పకుండా అడ్డుకుంటున్నది ఎవరండీ?

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : చిత్తూరు డైరీని ఎవరు బాగు చేస్తారో తెలియట్లేదు, ఎవరు చెడగొట్టారు అనే దాని మీద పోట్లాడుకుంటున్నారు, ఎవరు బాగు చేస్తారో చెప్పమనండి? అధికారంలో ఉన్న వారు మేము బాగు చేస్తాం అని చెప్పండి లేదా మేము బాగు చేయం అని చెప్పండి.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, ఒక ముఖ్యమైన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా సభను తప్పుదోవ పట్టించినందుకు నిరసనగా మేము సభనుండి వాకౌట్ చేస్తున్నాము.

(సర్వశ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, బి. లక్ష్మీనారాయణ, వై.వి.బి. రాజేంద్రప్రసాద్, పొగాకు యాదగిరి వారి వారి స్థానాల నుండి మాట్లాడుతూ వాకౌట్ చేశారు.)

.... అంతరాయం ....

12.10 p.m.

## అర్జీల సమర్పణ

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, వివిధ కేటగిరీలలో పని చేస్తున్నటువంటి 20600 పోస్టులను మంజూరు చేయవలసిందిగా ఇంజినీర్-ఇన్-ఛీఫ్(ఇరిగేషన్ అండ్ కాడ్) వారు పంపిన సిఫారసు లేఖ నీటిపారుదల శాఖ ద్వారా ఆర్థిక శాఖకు పంపి ఉన్నారు. ఆ విషయం వారి వద్ద సంవత్సరాల తరబడి పెండింగులో ఉంది. గతంలో కూడా ఆనాడు భారీ నీటిపారుదల శాఖా మాత్యులు శ్రీ పొన్నాల లక్ష్మయ్య గారిని ఈ ప్రశ్న అడిగినపుడు - మేము ఖచ్చితంగా ఈ పోస్టులను మంజూరు చేస్తామని ప్రకటించారు. ప్రకటించి కూడా రెండు సంవత్సరాలైంది. ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదు. ఇప్పటికైనా ఆ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను. దానికి సంబంధించిన ఫైలు పెండింగులో వుంది. ఆ ఫైలుకు మోక్షం కల్పించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ మీకు ఈ పిటిషన్‌ను సమర్పిస్తున్నాను. ఇది వరకు కూడా ఒక పిటిషన్‌ను ఇచ్చాను.

(గౌరవ ఛైర్మన్‌కు పిటిషన్ సమర్పించారు.)

శ్రీ జి. తిప్పేస్వామిః అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లలో, తహసీల్దారు ఆఫీసుల్లో టైపిస్టు కమ్ కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులలో దాదాపుగా ఐదు సంవత్సరాల నుంచి చాలా మంది కాంట్రాక్ట్ బేసిస్ మీద పని చేస్తున్నారు. ప్రభుత్వానికి వీరి సర్వీసులు చాలా అవసరం . అందుకని వీరి సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మీద్వారా ప్రభుత్వానికి ఈ పిటిషన్‌ను సమర్పిస్తున్నాను.

(గౌరవ ఛైర్మన్‌కు పిటిషన్ సమర్పించారు. )

## IV. NON-OFFICIAL BUSINESS:

MR. CHAIRMAN: Now item No. IV of the Agenda 'Non-Official Business'. Nobody is there to move the Non-Official Resolution, neither Sri Jalli Wilson nor Sri P.J. Chandrasekhara Rao, before going to the motion on address by the Governor, we will take-up the General discussion on Budget for 2012-13. Veerabhadra Rao garu, please formally make a mention of General discussion on Budget, so that, you will come on record.

## III. ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 2012-2013:

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, ఒక లక్షా నలభై ఆరు వేల కోట్ల రూపాయల బడ్జెటును ప్రవేశపెట్టారు. బడ్జెటు ఎంత ప్రవేశపెట్టారన్నది కాదు, బడ్జెటులో ఎంత ఖర్చు చేశారన్నది కూడా ప్రధానంగా తీసుకోవాలి. అలా చూసినట్లయితే - 2008-09, 2009-2010 ఈ రెండు సంవత్సరాల బడ్జెట్లను కాగ్ వారు పరిశీలన చేసి వారి నివేదికలో మెన్షన్ చేయడం జరిగింది. కాగ్ నివేదిక ప్రకారంగా - 2008-09 వ సంవత్సరంలో రూ.25949కోట్లు ఖర్చు పెట్టకుండా ఉండిపోయింది. అంటే బడ్జెటులో కోత విధించా

రని చెప్పారు. 2009-10 లో రూ.24065కోట్లు కోత విధించారని చెప్పడం జరిగింది. అంటే 2008-09 లో బడ్జెటులో 24శాతం కోత, 2009-10లో బడ్జెటులో 22శాతం కోత విధించడం జరిగింది, అదే కాగ్ వారు తెలియజేశారు. తర్వాతి లెక్కలు చూసినట్లయితే - 2010-11వ సంవత్సరంలో సుమారుగా రూ.13000కోట్లు కోత విధించడం జరిగింది. ఈ బడ్జెటులో నిజాలకంటే సత్యదూరాలు ఎక్కువగా వున్నాయనే విషయం స్పష్టమవుతోంది. ఈ విషయాలన్నింటినీ తర్వాత పూర్తిస్థాయి బడ్జెటు ప్రసంగం మొదలుపెట్టినపుడు నేను మెన్షన్ చేస్తాను. ప్రస్తుతానికి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ కొనసాగించడానికి అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: We have completed ITEMS I, ii AND iv OF THE Agenda. We will take item No. II – “Discussion on Motion of Thanks on Governor’s Address” after the Tea Break. Now, the House is adjourned for 10 Minutes Tea Break.

(Then the House adjourned at 12.15 p.m. for Tea Break)

12.40pm

**(AFTER TEA BREAK, THE HOUSE REASSEMBLED AT 12.42 P.M.)**
**(HON’BLE CHAIRMAN IN THE CHAIR)**

శ్రీ పోట్ల నాగేశ్వర రావు ః అధ్యక్షా, సభలో సగం శాతమైనా మంత్రులు లేరు. ఇప్పుడు మేము గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు ఎవరికి తెలియచేయాలి? మంత్రులు లేరు, ఎవరు వింటారు? దీనిమీద మీరు రూలింగ్ ఇవ్వాలి సార్.

శ్రీ డి. శ్రీధర్ బాబు ః మేము నోట్ చేసుకుంటాము సార్.

MR. CHAIRMAN: Now, Sri Veerabhadra Rao Garu will initiate the discussion on Governor's address.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, గవర్నరు గారు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించినందుకు వారికి ధన్యవాదాలు. కానీ, వారి ప్రసంగానికి మేము ధన్యవాదాలు చెప్పలేకపోతున్నాము. ఎందుచేతనంటే రాష్ట్రంలో గల బర్నింగ్ టాపిక్స్‌ని వారు ఎందుకు ప్రస్తావించలేకపోయారు? ఈ రాష్ట్రాన్ని పట్టి కుదిపేస్తున్న సమస్యలు చాలా ఉన్నాయి. కానీ గవర్నరు గారి ప్రసంగంలో అటువంటి వాటికి చోటు లేకపోయింది. కొన్ని విషయాలను దాచివేయడంవల్ల గానీ, ప్రస్తావించకపోవడం వల్ల గానీ నిజాలు మాఫీ అయ్యే పరిస్థితి ఉండదు. ప్రజలలో కూడా విశ్వాసం ఉండదు. నేడు రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏవి? వాటిపై ఏ విధంగా ప్రజలు ఆలోచిస్తున్నారు, ఏవిధంగా ఆందోళన చెందుతున్నారు,

వాటికి పరిష్కార మార్గాలేమిటి? మేము వాటిని సవరిస్తాము అనే విషయాలపై గవర్నరుగారి ప్రసంగం ఉంటే చాలా ఉపయుక్తంగా ఉండేది.

ఈనాడు రాష్ట్రంలో అధికారులు, రాజకీయనాయకులు, పారిశ్రామికవేత్తలు వణికిపోయే పరిస్థితి వస్తున్నది. సి.బి.ఐ వారు పిలుస్తున్నారు, విచారణకు రమ్మంటున్నారు, ఏమడుగుతారో తెలియదు, ఎప్పుడు ఎవర్ని పిలుస్తారో తెలియదు, కస్టడీలోకి పిలుస్తున్నారా, అరెస్ట్ చేయడానికి పిలుస్తున్నారా? ఎన్నాళ్లు లోపల ఉండవలసి వస్తుందనేటటువంటి ఆందోళనలు మనకు కనిపిస్తున్నాయి. అనేకమంది సీనియర్ ఐఏఎస్ అధికారులు జైలు పాలయ్యారు. గతంలో పనిచేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు నేడు విచారణకు సిబిఐ ముందు హాజరయ్యే పరిస్థితి ఎదురవుతున్నది. ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ లేదు. ఇదే మొదటి సారి. ఇందులో ఏ మంత్రిమీద ఎటువంటి ఆరోపణలు వచ్చాయి? ఎవరు అకౌంటబిలిటీ అనేటటువంటి విషయాలను పరిశీలించవలసిన అవసరమున్నది. కొంతమంది మంత్రులైతే ముద్దాయి కాబోయి, సాక్షులుగా మారుతున్నారు. అసలు వాళ్లను వదిలేసి తమను పట్టుకుంటున్నారని దానిమీద ఐఏఎస్ అధికారులు ఆందోళన చెందుతున్నారు. జరిగినటువంటి అక్రమాలపై పరిశీలించమని హైకోర్టు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. దానిప్రకారం సిబిఐ వారు రంగంలోకి రావడం జరిగింది. విచిత్రమేమిటంటే ప్రభుత్వం మౌన పాత్ర వహిస్తోంది. ఈ ప్రభుత్వానికి అకౌంటబిలిటీ లేదా సార్. ఒక ఆరోపణ చేసినప్పుడు, దానిపై విచారణ జరిపించే బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా? గత 7 సంవత్సరాలుగా మేము అనేక ఆరోపణలు చేశాము. అక్రమాలు, అవినీతి పై మీడియాలో, వార్తా పత్రికలలో అనేక ఆరోపణలు కనిపిస్తున్నాయి. వాటిని చూసి ప్రజలు ఇంత అన్యాయమా అనుకోవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. అటువంటప్పుడు ప్రభుత్వమే ముందుకు వచ్చి వాటిపై విచారణకు తగిన చర్యలు తీసుకుని ఉంటే, ఈ రోజు సిబిఐ వారు వీరందరినీ అరెస్ట్ చేసే పరిస్థితి వచ్చి ఉండేది కాదు. ప్రభుత్వానికి ఎంతో గౌరవం దక్కేది కదా! ఏది జరిగినా ప్రభుత్వం మౌన పాత్ర వహించడంతో, అసలు ప్రభుత్వం ఉందా, లేదా అనే పరిస్థితి కలిగింది.

సార్, తమరు న్యాయశాస్త్రంలో పి.హెచ్.డి చేశారు. సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్‌గా శ్రీ కపాడియాగారు వచ్చినప్పటినుండి దేశమంతా చలించిపోతోంది. దేశంలో ఉన్న న్యాయవ్యవస్థ కదిలి ఈ అరాచకాలను, అక్రమాలను ఎత్తి చూపాలి, 'కంచిక'తో కొట్టాలి అనే ధైర్యం న్యాయవ్యవస్థలో కలిగించిన వ్యక్తి కపాడియా. ఆయన కమిట్‌మెంట్ చూసి హైకోర్టులు ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతోంది. ఆఖరుకి 2జి స్కాం విషయంలో కూడా "ఈ దేశ సంపదని కొల్లగొట్టుకు పోతుంటే చూస్తూ ఉరుకోలేమ''ని కామెంట్ చేయడం జరిగింది.

ఉ. 12. 50

మిస్టర్ ఛైర్మన్ : వ్యవస్థ కన్నా వ్యవస్థను నడిపే నాయకునిపైన ఆదర్శప్రాయంగా ఉండే బాధ్యత ఉందని సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్ శ్రీ కపాడియా చెప్పారు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్భుతమైనటువంటి ఫైండింగ్స్ శ్రీ కపాడియాగారు ఇవ్వడం జరిగింది. ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్డ్ అనే నిబంధన ఏదైతో ఉందో అటువంటి నిబంధనలు దేశ ప్రయోజనాలకు హానికరంగా ఉన్నాయి కాబట్టి ఆ నిబంధనలతో నేను ఏకీభవించనని చెప్పి ఒక విప్లవాత్మకమైన తీర్పు యిచ్చి, రాష్ట్రంలో యిచ్చినటువంటి అన్ని లైసెన్సులు సుప్రీం కోర్టు రద్దు చేసింది. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఈ రోజు మన రాష్ట్రంలో కూడా హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని మానిటర్ చేయడం, వారు యిచ్చినటువంటి ఆదేశాల మేరకు సిబిఐ వారు పని చేయడం జరుగుతుంది. ఒక ప్రక్క గాలి జనార్ధన్ రెడ్డి సంపాదించిన సంపద ఏమి సంపద సర్ అది? ప్రజలు ఆశ్చర్యపడేటటువంటి సంపద. టాటా, బిర్లా కంపెనీల వారి సంపద చూసినట్లయితే వారు వంద సంవత్సరాలపాటు ఎంతో కష్టపడి, కష్టపడి సంపాదించినటువంటి సంపద. అంతకు మించిన సంపదను కేవలం ఏడు సంవత్సరాలలోనే అక్రమంగా, అవినీతి ద్వారా, అధికార దుర్వినియోగంతో వీరంతా ధనాన్ని సంపాదించి టాటా, బిర్లాల కంటే పెద్ద కాపిటలిస్ట్లు అయిపోయి ప్రస్తుతం వారంతా ఊచలు లెక్కపెడుతున్న పరిస్థితిలో ఉన్నారు.

ఎమ్మార్ కుంభకోణం చూసినట్లయితే ఈ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బ తీసే పరిస్థితి వస్తుంది. గతంలో ఈ సభలోనే అనేక పర్యాయాలు మనం చర్చించడం జరిగింది, తమ ద్వారా ప్రభుత్వానికి మేము విజ్ఞప్తి చేయడం జరిగింది. ఆనాడు వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? బాహాటంగా చదరపు గజం స్థలం ధర ఒక్కంటికి రూ. 50 వేలు రేటు ఉంటే, కేవలం రూ. 5 వేలు మాత్రమే అని గవర్నమెంటుకు అబద్ధం చెప్పినటువంటి పరిస్థితిలో కంపెనీ ఉంటే అది కూడా చూసుకోలేని పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది. మన డబ్బు పోతుంది అనే జ్ఞానం కూడా లేనటువంటి పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది. గవర్నమెంటే దాని యొక్క ఆస్థులను, డబ్బును కాపాడుకోలేకపోతే యిక ఎవరు కాపాడతారు? ప్రతిసారీ హైకోర్టు లేదా సుప్రీంకోర్టులు కాపాడతాయా? ప్రభుత్వాలు పనిచేయవా? ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసింది. అవసరమైతే హైకోర్టు లేదా సుప్రీంకోర్టు చూసుకుంటుందిలే అని మనమెందుకు విచారణ జరిపించడం, మనమెందుకు ఎమ్మార్ సంస్థకు చెడ్డవ్వాలి, గాలి జనార్ధనరెడ్డికి ఎందుకు చెడ్డవ్వాలి, ఇంకో ఆత్మకు ఎందుకు చెడ్డవ్వాలి, అంతరాత్మకు ఎందుకు చెడ్డవ్వాలి అని ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం ఆలోచిస్తూంటే ప్రజలకు ఏమి న్యాయం చేయగలుగుతాం సర్. రాష్ట్ర ప్రభుత్వం దానియొక్క ఆస్థులకు కస్టోడియన్గా ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వం తాలుకూ సంపదకు ట్రస్టీగా ఉండవలసిన రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసి, కళ్లు మూసుకుని కూర్చుని ఉంటే ఎవరు ఈ రాష్ట్రాన్ని కాపాడుతారు? ఈ సంపదను, ప్రజా ప్రయోజనాల్ని ఎవరు కాపాడుతారు? రాష్ట్ర ప్రభుత్వం యొక్క సంపదను దోచుకోవడానికి ప్రయివేటు వ్యక్తులకు అనేక ఉత్తర్వులు జారీ చేసి తప్పులు చేశారు, దీనికి మంత్రులు మరియు ఐఎయస్ అధికారులు బాధ్యులని చెప్పి సిబిఐ యిప్పటికే ఛార్జి షీట్

దాఖలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆ ఛార్జి షీట్‌ను చూసుకుని, వాటిలో ఏ నేరాలు, అక్రమాలను సిబిఐ తన ఛార్జి షీట్‌లో పొందుపరచింది ? ఏ నేరాలు రుజువు అయ్యాయి ? ఎటువంటి అక్రమాలు జరిగాయి ? వాటిని సరిచేయాలా లేదా అని కనీసం యిప్పటికైనా ఆలోచిస్తుందా అని నేను అడుగుతున్నాను. ఒక ల్యాండ్ అలాట్‌మెంట్ విషయంలో కానీ ఒక అసైన్‌మెంట్ చేయడంలో కానీ అక్రమాలు జరిగాయని తెలిసిన తరువాత ఆ ల్యాండ్ అలాట్‌మెంటును రద్దు చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి లేదా సర్? యింకా కళ్లు మూసుకుని కూర్చుంటే ఎలాగండి? మాకేమీ సంబంధంలేదు, అంతా సిబిఐ వారే చూసుకుంటారులే అని వదిలేశారు. సిబిఐ జాయింట్ డైరక్టరు లక్ష్మీనారాయణను తీసుకువెళ్లి ఆయనకే ముఖ్యమంత్రి పదవి యివ్వండి. అపుడు అన్నీ ఆయనే చూసుకుంటారు. యిక ప్రభుత్వం ఉన్నది దేనికోసం ? ఈ తప్పులు, అక్రమాల వల్ల కొంతమంది ఉన్నతాధికారులు జైళ్ల పాలు అయ్యారు. కాబట్టి ఛార్జి షీట్‌లో ఉన్న నేరాలు గురించి రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత ఫైళ్లను తెప్పించుకుని వాటిని పరిశీలన చేసి, జరిగిన ఈ అక్రమాలన్నింటినీ సరిచేద్దాం అనేటటువంటి చర్యలను ఈ రోజు వరకూ ఎందుకు తీసుకోలేదని నేను ప్రశ్నిస్తున్నాను. ప్రభుత్వం చేయవలసిన పాలనను ప్రతిరోజూ హైకోర్టు న్యాయమూర్తులు చేయవలసిన పరిస్థితికి మనం ఎందుకు తీసుకువస్తున్నాము ? మనం ఎందుకు మన విలువలను పోగొట్టుకుంటున్నామని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను ప్రశ్నిస్తున్నాను. ఈ కొత్త పార్టీ పెట్టినటువంటి నాయకుల విషయానికి వస్తే, ఆయన మీద అనేక రకాల ఆరోపణలు ఉన్నాయి. ఆ విషయంలో రోజుకొక అధికారిని విచారణకు పిలుస్తున్నారు. ఈ కుంభకోణాలలో ఈ రోజు నలుగురు వెళ్లిపోవచ్చు, రేపు ఐదుగురు వెళ్లిపోవచ్చనే రీతిగా అధికారులు భయభ్రాంతులతో ఉన్న పరిస్థితులు నేడు రాష్ట్రంలో ఉన్నాయి.

ఈ విషయాలన్నీ ఈ రాష్ట్ర ప్రభుత్వం గవర్నరుగారి ప్రసంగంలో ఎందుకు మెన్షన్ చేయలేదని అడుగుతున్నాను. వీటిని గవర్నరు ప్రసంగంలో మెన్షన్ చేయవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేదా అని నేను అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన ఆరుగురు ఐఎయస్ అధికారులపై ఎసిబి డిపార్టుమెంటు వారు నాంపల్లి కోర్టులో ఎఫ్ ఐ ఆర్ ఫైల్ చేశారు. ఇంతకంటే అవమానం ఏముంటుంది సర్. ఈ విధంగా వ్యవస్థను చూస్తూ ఉంటే అధికారులు జైలుపాలు అయ్యే పరిస్థితి ఎందుకు వస్తుంది? ఇంకా అనేక రకాలైనటువంటి ఇష్యూస్ వస్తున్నాయి. ఈ సభలోనే ఇష్యూస్ చూసాము. గతంలో కొంతమంది అధికారులు తప్పులు చేశారని చెప్పడం జరిగింది. వీళ్లందరూ కూడా ఈ విధంగా తప్పులు చేయడానికి కారకులు ఎవరని నేను ప్రశ్నిస్తున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా ఎసిబి రైడ్స్ జరిగాయి. లిక్కర్ సిండికేట్లమీద రైడ్స్ జరగడం అనేటటువంటిది జరిగింది. మంత్రులు, యం.ఎల్.ఏ.లు యం.పి.లు లిక్కర్ సిండికేట్ల దగ్గర మామూళ్లు తీసుకుంటున్నారని చెప్పి రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం జరుగుతోంది. ఎక్సైజ్ మంత్రి గారు డబ్బులు తీసుకున్నారు, మామూళ్లు తీసుకున్నారని వారి పేరును ఎసిబి రిపోర్టులో మెన్షన్ చేయడం జరిగింది. కస్టడీ రిపోర్టులో మెన్షన్ చేయడం జరిగింది. దాని మీద

విచారణ జరిపించి తదుపరి విచారణ చేయడానికి ఎసిబి వారు ' సిట్' అనే సంస్థను ఏర్పాటు చేయటం కూడా జరిగింది. ఇది సీరియస్ ఇష్యూ కాదా సర్ ? గవర్నమెంటు దీనిని ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. దీనిని సీరియస్‌గా తీసుకోవాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేదా? ఈ ప్రభుత్వ యంత్రాంగం, ఎసిబి వారు ఎంక్వైరీ చేసి విచారణ జరిపించి ఇన్ని కేసులు పెట్టే పరిస్థితి ఉంటే, దీనిమీద ఎటువంటి చర్యలు తీసుకోవాలి? దీనిమీద ఎటువంటి సమాధానం రాష్ట్ర ప్రజలకు ఇవ్వాలి? ఉభయ సభలు జరుగుతున్నాయి. ఈ రెండు సభలలోనూ కూడా ప్రభుత్వం సూమోటో గా ముందుకు వచ్చి దీని మీద ఒక స్టేట్‌మెంట్ ఇవ్వాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేదా సర్. ఒక బర్నింగ్ టాపిక్ చర్చ జరగాలని కోరినప్పుడు, చర్చ జరుపుతాము, ఎప్పుడో జరుపుతాము, స్పీకర్‌గారు లేదా ఛైర్మెన్ గారు పర్మిషన్ ఇచ్చిన తరువాత ఏనాడో చర్చ జరుపుతామని కాకుండా, ఆల్ రైట్ ఇదంతా జరిగింది, మేం ఈ విధంగా చేస్తున్నాము, ఇంత మందిని అరెస్టు చేయడం జరిగింది, ఫలానావారు ఈ కుంభకోణంలో ఉన్నారు, మేము సభకు ఈ విషయంలో ఈ రిపోర్టును సబ్మిట్ చేస్తున్నామని అని ఎందుకు ధైర్యంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాలేకపోతుంది సర్. మన సంప్రదాయాల ప్రకారం సభ జరుగుతున్న సమయంలో ఏదైనా ఒక బర్నింగ్ సెన్సేషనల్ టాపిక్ వచ్చినట్లయితే, ఆ సెన్సేషనల్ టాపిక్ మీద వెంటనే గంటల్లో ఒక స్టేట్‌మెంటు తయారుచేసి సభకు సమర్పించడమనేది ఒక అనవాయితీ. సభ్యులకు ఏం జరుగుతోందో తెలుసుకోవాల్సిన హక్కు కూడా ఉంది. ఈ హక్కును హరించే పరిస్థితి కనబడుతోంది. ప్రభుత్వం తన తాలుకూ లెజిటిమేట్ డ్యూటీని మరచిపోయినటువంటి పరిస్థితి లేదా ఆ డ్యూటీని ఇగ్నోర్ చేసేటువంటి పరిస్థితి ఈ రోజు ఉంది. ఆ ఏముందిలే ఎవరేం చేస్తారు అని లెక్కచేయనటువంటి పరిస్థితి ఉంది. ఇటువంటి పరిస్థితి ఈ ప్రజాస్వామ్యంలో సరియైనటువంటిదేనా అని నేను సభాముఖంగా అడుగుతున్నాను. రెండు నెలలకు సంబంధించి అకౌంటులో 350 షాపులు, 33 సిండికేట్లు, 15కోట్ల రూపాయలు మామూళ్లు తీసుకున్నట్లుగా వచ్చింది. దీనిని బట్టి చూస్తే 6600 షాపులు, కనీసం 500 సిండికేట్లు వుంటాయి, సుమారుగా 10000 కోట్ల రూపాయలు మామూళ్లు అందుకున్నట్లుగా ఇందులో స్పష్టం అవుతోంది. ఈ ఇష్యూని గవర్నరు ప్రసంగంలో మెన్షన్ చేయలేదు. ఎందుకు దాచారండి ఇది? ఈ విషయాన్నికూడా గవర్నరు ప్రసంగం ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియపరచాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా?

మ.1.00

అధ్యక్షా, ఇది వరకు కూడా మనం పనిచేశాము. ఇవాళ అధికారులు చూస్తే రేపు ఎక్కడ ఉంటామో, ఎల్లుండి ఎక్కడ ఉంటామో ఇంట్లో పిల్లలకు చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు. చంద్రబాబునాయుడుగారి పరిపాలన చూసినట్లయితే మన దగ్గర పనిచేసిన దువ్వూరి సుబ్బారావుగారు ఇవాళ రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్‌గా ఉన్నారు. మన దగ్గర ఇంటెలిజెన్స్‌లో పనిచేసిన హెచ్.జె దొరగారు సిబిఐ డైరెక్టర్ అయ్యారు. మన దగ్గర డిజిపిగా చేసిన రామ్మోహన్‌గారు తమిళనాడు గవర్నర్ అయ్యారు.

ఇక్కడ సెక్రటరీగా పనిచేసిన సంపత్‌గారు ఎలక్షన్ కమీషనర్ అయ్యారు. అలాగే ఇక్కడ సెక్రటరీగా పనిచేసిన బ్రహ్మగారు ఎలక్షన్ కమీషనర్ అయ్యారు. They are all safe. ఎవరి చేత మేము తప్పులు చేయించలేదు. తెలుగుదేశం పార్టీ హయాములో పనిచేసినటువంటి అధికారులు ఎవరైతే ఉన్నారో వాళ్ళు అభివృద్ధి చెందారు. ఉన్నతమైన పదవులలోకి వెళ్ళారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులు ఎక్కడికి పోతున్నారు సార్.

రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేసే అధికారులు ఇవాళ ఎప్పుడు జైలుకు పోతామో, ఏమై పోతామో, నా పిల్లలు ఏమై పోతారో , నాభార్య ఏమైపోతుందో అనే స్థాయిలో ఉండడం జరిగింది. Is it not the insult to the Government? ఇక పరిపాలన చూసినట్లయితే గవర్నర్ తాలూకు పరిపాలనలో అని చెప్పడం జరిగింది.

శ్రీ జూపూడి ప్రభాకరరావు ః ఒక చిన్న క్లారిఫికేషన్.

MR. CHAIRMAN: No clarification. Please do not interfere….what point you want to clarify?.... I am not allowing the clarifications.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు ః మీకు అవకాశం వచ్చినప్పుడు చెప్పండి.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః సార్,......

MR.CHAIRMAN : I am not allowing. డిస్టర్బ్ చెయ్యద్దు.

(అంతరాయం)

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః అధ్యక్షా, నేనేమీ విమర్శించడం లేదు. క్లారిఫై చేయడం కోసం మాట్లాడుతున్నాను. ఐ.ఏ.యస్‌ల మీద మీరు కామెంట్ ఎలా పాస్ చేశారు.

MR.CHAIRMAN: I am not allowing.

(అంతరాయం)

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః ఐ.ఏ.యస్‌ల మీద వద్దు. ఒక ముఖ్యమంత్రిగారి దగ్గర పనిచేసే వ్యక్తి చెప్తే ఐ.ఏ.యస్‌లు గల్లంతైనట్లా. కొంత మంది అక్కడెక్కడో ఉన్నారు. కొంతమంది జైలుకు వెళ్ళారంటే it is not....

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ ః ప్రభాకర్‌గారూ, ఇప్పుడు మీరు మాట్లాడేది రికార్డులోకి పోలేదు. Nothing is going on record. ఎట్లా మాట్లాడతారు? You can raise point of order. What clarification you want? నువ్వు ఇక్కడకు రా. హౌజ్ అడ్జర్న్ చేసుకుని పోతాను. ఇంత ఎమోషన్ ఉంటే ఎలా. మినిస్టర్ మాట్లాడినపు డూ మాట్లాడుతారు. మెంబర్స్ మాట్లాడుతున్నపుడు కూడా ఇలా చేస్తే ఎలా.

(అంతరాయం)

SRI JUPUDI PRABHAKAR RAO: (without mike) This is not the way of running the Government. That is not right. ఎవరు ముఖ్యమంత్రి ఉన్నా ........

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు ః మీరు చెప్పినదాన్లోకి నేనే వస్తాను. నేనే చెప్తాను. గవర్నర్ తాలూకు ప్రసంగంలో పేపర్‌లెస్ గవర్నమెంట్ నడుపుతామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది. అలాగే సిరాలేని ప్రభుత్వాన్ని ఇంట్రడ్యూస్ చేస్తామన్నారు. ఇదాండీ ఘనత, ఇదాండీ ప్రజలు కోరుకునేది. పేపరు లేని, సిరా లేని ప్రభుత్వాన్ని నడుపుతారంట. పేపరు, సిరా ఉంటేనే ఇన్ని స్కాములు జరుగుతున్నాయి. సిరా లేనిది, సంతకం లేనిది పరిపాలన జరుపుతామంటే రేపు ప్రొద్దున ఎవరిది సార్ అకౌంటబులిటీ, రెస్పాన్సిబిలిటీ. రేపు నేరం చేసినా, ద్రోహం చేసినా, అవినీతి చేసినా, అక్రమం చేసినా ఏ అధికారిగానీ, మంత్రి గానీ దొరకకుండా ప్రజలను అయోమయంలో ఉంచడానికే ఈ ఇంక్‌లెస్, పేపర్‌లెస్ ప్రభుత్వాన్ని అమలు జరుపుతున్నారా?

మిస్టర్ ఛైర్మన్ ః శ్రీధర్ బాబు గారు..

శ్రీ డి.శ్రీధర్ బాబు ః సార్, ఇంక్‌లెస్ గవర్నెన్స్ అంటే దాని మీద ఇ-సిగ్నేచర్ ఉంటుంది. మొత్తం పారదర్శక పరిపాలన అందించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమం చేస్తున్నాము. క్రింది స్థాయి నుండి సెక్షన్ ఆఫీసర్ దగ్గరకు ఫైల్ వచ్చే వరకు, ఫైల్ ఏ విధంగా నడుస్తుందో, ఏ విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నామో ప్రజలకు నేరుగా తెలియజేయడానికి, గవర్నమెంట్‌లో ఒక మెట్టు మెరుగుపరచడానికి మాత్రమే ఇది. కేవలం క్రిటిసైజ్ చేయడానికి ఈ రోజు లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌గారు మాట్లాడుతున్నారు. వచ్చే సంవత్సరానికల్లా ఇంక్‌లెస్ గవర్నమెంట్ తీసుకురావడానికి మేము ప్రతిపాదన చేశాము. దీనిని ఏ విధంగా ఇన్సులేషన్ చేస్తే బాగుంటుందనేది మీరు థ్యాంక్స్ గివింగ్‌లో రిప్లై ఇచ్చేటప్పుడు చెప్పండి. గవర్నమెంట్‌లో ముందుకు తీసుకుపోయే కార్యక్రమమే గానీ క్రిందికి తీసుకుపోయే కార్యక్రమం కాదు ఇది. సంతకం చేస్తే ఫైల్స్ ఏ విధంగా పోతున్నాయో మంత్రికిగానీ, ఎమ్మెల్యేకిగానీ తెలియదు. జవాబుదారీతనం తీసుకురావడానికి ఇవన్నీ చేయాలనుకున్నాము. రెండవది, అధికారుల మీద మాట్లాడారు పెద్దలు. ప్రభాకరరావుగారు కూడా అదే మాట్లాడాలనుకున్నారేమో. ఈ రోజు పొలిటికల్‌గా పనిచేయాల్సిన బాధ్యత అధికారుల మీద ఉంది. That is their duty. డ్యూటీ

రెస్పాన్సిబిలిటీ కింద ఆ విధంగా పనిచేయాల్సిన అవసరం ఉంది. ఈరోజు మంత్రిగా మేము ఏం చెప్పినా, ఇతరులు ఏ విధంంగా చెప్పినా రూల్స్, రెగ్యులేషన్స్ ఫ్రేమ్ చేసిందే దాని గురించి. He has to be eyes and ears of the Government.

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్, నా వెర్షన్ పూర్తి కాకుండా మాట్లాడుతుంటే ఎలా?

శ్రీ డి.శ్రీధర్ బాబు ః అధ్యక్షా, వారి హయాంలో పనిచేసినవారు పై స్థాయిలో ఉన్నారు. మా హయాంలో పనిచేసినవారందరూ జైలులోకి పోయారనడం మంచిది కాదు. We have to give moral confidence to the Officers, so that, they may work in our governance. Because they have to work, they are working. మా హయాంలో పనిచేసినా, మీ హయాంలో పనిచేసినా విధి విధానాలున్నాయి. రూల్స్, రెగ్యులేషన్స్ అబ్జర్వేషన్స్ చేసుకొని ప్రధాన పాత్రను ఈ వ్యవస్థలోని అధికారులు కూడా వహిస్తున్నారు కాబట్టి. He has to be eyes and ears of the Government. That is their duty.

(అంతరాయం)

శ్రీ డి.శ్రీధర బాబు ః మా ప్రభుత్వంలో ఉన్నవాళ్ళందరూ జైలుకు పోతున్నారనడం తప్పు కాదా సార్.

శ్రీ దాడి వీరభద్రరావు ః మీ సమాధానం తర్వాత చెప్పండి. నా వెర్షన్ పూర్తి కాకుండానే మంత్రిగారు ఆరాటపడుతూ, ఆత్రపడుతూ సమాధానం చెప్పారు. మేము మాట్లాడేది నోట్ చేసుకుని ముఖ్యమంత్రిగారిచే సమాధానం చెప్పించండి. అంతేగానీ, ప్రతిదానికీ మీరు సమాధానం చెప్తామంటే వినడానికి మేము సిద్ధంగా లేము. ఇంటర్‌ఫియర్ అవ్వచ్చు. కానీ ఇంటర్‌ఫియర్ అవుతామని చెప్పి స్పీచ్‌లు ఇస్తుంటే ఎలా.

శ్రీ డి.శ్రీధర్ బాబు ః సార్, నేను స్పీచ్ ఇవ్వడంలేదు. ఈ-గవర్నెన్స్‌కు మంచి సజెషన్ ఇవ్వమని అడుగుతున్నాను. స్పీచ్ అంటే ఎలా ? జూనియర్‌ను పట్టుకొని సీనియర్స్ ఇలా భయపెడితే ఎలా సార్.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల నవ్వులు)

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్, శ్రీధర్‌బాబు గారు ఒక సర్కిల్‌లోనే ఉండిపోయారు. అది ప్రమాదం. ఆయన ఆ సర్కిల్ నుంచి బయటకు వస్తేనే ఇందులో నిజా, నిజాలు తెలుసుకుంటారు. ఒక సర్కిల్‌లోనే ఉండి అదే నిజం, అదే సత్యం, అదే నీతి, నిజాయితీ అనుకుంటున్నారు. కొంచెం బయటకు

వస్తే ప్రపంచమంటే ఏమిటో తెలుస్తుంది. ఈ ప్రపంచంలో ఎన్ని ఘోరాలు జరుగుతున్నాయో తెలుస్తుంది. అప్పుడు అలా మాట్లాడరు, మాట్లాడే విధానం మారిపోతుంది. ఎలాగూ కొన్నాళ్ళు పోయాక వాళ్ళు ఇక్కడకు వస్తారు. అప్పుడు వేరేగానే మాట్లాడతారు.

సార్, ఇక్కడ శ్రీధర్ బాబుగారికి ఒక చిన్న ఎగ్జాంపుల్ చెప్తున్నాను. నేను ఇంక్‌లెస్ పేపర్‌కు ఎందుకు భయపడ్తున్నానో చెప్తున్నాను. విశాఖపట్నంలో క్రోవరీ అనే సంస్థ ఒక ఇంక్‌లెస్ పేపర్‌ని వాడి వారు ఈ–సేవా కేంద్రంలో ఒక చిన్న ప్రాపర్టీ ట్యాక్స్ రశీదు సృష్టించారు. ఈ కాగితాన్ని సృష్టించిన వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారి. ఆ కాగితంలో సంతకాలు లేవు. నేను పదేళ్ళ నుండి ఇందులో ఉంటున్నాను, ఇది ప్రభుత్వ భూమి, దీనిని నాకు రెగ్యులరైజ్ చేయండి అని ఆ కాగితం పట్టుకుని ఇక్కడకు వస్తే ఈ ప్రభుత్వమే వంద కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఆయనకు రెగ్యులరైజ్ చేశారు. జీ.ఓ కూడా ఇచ్చారు. ఆ జీ.ఓ మున్సిపల్ కమీషనర్ దగ్గరకు వెళ్ళింది. దాని ప్రకారం ప్లాన్ ఇచ్చేశారు. అపార్టుమెంట్ స్టార్ట్ చేసి అమ్మేశారు. అటువంటి సమయంలో ఏసీబీ వారు, విజిలెన్స్‌వారు, అన్ని డిపార్టుమెంట్స్ వారు ఇంటర్‌ఫియరై ఎంక్వయిరీ చేస్తే ట్యాక్స్ రిసీట్ ఫాల్స్ అని తేలింది.

మ. 1.10

అధ్యక్షా, ఈ సేవ వాళ్ళు తప్పుడు రశీదు ఇచ్చారు. ఆ రశీదును మున్సిపల్ ఆఫీసు వారు వెరిఫై చేస్తే, అది అసలు కానే కాదు, రికార్డే అవలేదనీ, పొమ్మన్నారు. అంటే, ఎన్ని ప్రమాదాలు ఇందులో వస్తాయో మీకు తెలియపరుస్తున్నాను. సాధారణంగా ఒక రశీదు ఇస్తే, దానికి విలువ ఎంతో ఉంటుంది. అటువంటిది ఏమీ లేకుండా, కేవలం బినామీ రశీదు సృష్టించి దానిని ప్రభుత్వం దాకా తీసుకువెళ్ళి సుమారు వంద కోట్ల రూపాయల ఆస్థిని వారు స్వాధీనం చేసుకునే పరిస్థితి వస్తే, దాని మీద జిల్లా కలెక్టరు ఎంక్వైరీ చేసి, ఒక రిపోర్టును తయారు చేసి, దానిని ప్రభుత్వానికి సమర్పించి, వాటిని రద్దు చేయమని ప్రభుత్వానికి రికమెండ్ చేయడం జరిగింది....

శ్రీ పాలడుగు వెంకట్రావు ః ఇప్పుడు అతను బయట ఉన్నాడా, లేక జైల్లో ఉన్నాడా...

శ్రీ దాడి వీరభద్ర రావు ః అదే విచిత్రం, చక్కగా అమ్ముకున్నాడు. ప్రస్తుతం ప్రభుత్వం ఏమీ చేయలేనటువంటి పరిస్థితిలో ఉన్నది. ఈ విషయమై జాయింట్ కలెక్టరు, కలెక్టరు, సి.బి.ఐ., విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు డీటైల్డ్ రిపోర్టులను ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. లోకాయుక్త వారు ఇది చాలా అక్రమమని తీర్పు ఇచ్చారు. కానీ ఈ రోజు వరకూ ఆ స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోలేకపోయింది. దీనికి కారణం ఎవరు సార్? కేవలం ఒక ఇంక్ లెస్ పేపర్...

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి ః ఇంకుతో ఉన్న ఫైళ్లు కూడా మిస్సయిపోతున్నాయి, కాలిపోతున్నాయి...

శ్రీ దాడి వీరభద్ర రావు ః అంటే, ఇంకుతో ఉన్నవీ, అన్నీ రికార్డుల్లో ఉంటేనే అవి కనపడకుండా మాయమయిపోయే ఈ రోజులలో దానిని ఎంతవరకూ అమలు పరచాలనే దాని మీద మీరు ఒక ఆలోచన చెయ్యండి. నేనేదో అమ్మారు కదా అని చెప్పి...

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి ః ఇంక్‌లెస్‌లో సెక్యూరిటీ పర్సప్ ప్రకారం అన్నారు. ఇంకు ఉన్న వాటిల్లో కూడా ఇటువంటివి జరిగే ప్రమాదం ...

శ్రీ దాడి వీరభద్ర రావు ః ఇంక్ దానిలోనే ఇన్ని ప్రమాదాలు జరుగుతున్నాయి కదా, ఇక ఇంక్ లెస్ అంటే రెస్పాన్సిబులిటీ ఉండదు. కనీసం మనకు ఇచ్చిన రశీదులో ఇంక్‌తో ఆఫీసర్ చేసిన సంతకం ఉంటే, ఫైల్లో కాదు, మనకు ఇచ్చిన రశీదులో కూడా ...

శ్రీ కె. పార్థ సారధి ః డిజిటల్ సిగ్నేచర్‌కు కూడా అధికారిక సంతకం ...

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు ః నేను లా గురించి మాట్లాడడం లేదు. మనకు ఇచ్చిన రశీదులో డిజిటల్ సిగ్నేచర్ పనికి రాదు. కానీ డెఫినెట్‌గా బాధ్యత అనేది ఉండదు. రేపు ఇంకా ఇర్రెస్పాన్సిబుల్‌గా అక్రమాలు చేయడానికి గేట్లు తెరిచి ఉంచే పరిస్థితి రావడం జరుగుతుంది. కాబట్టి, దీనికి మీరు పునరాలోచన చేసి, అధికారుల మీద, మంత్రుల మీద అకౌంటబులిటీని ఫిక్స్ చేయాలి. ఇన్ని స్కాములు జరుగుతున్న పరిస్థితులలో రాష్ట్ర ప్రయోజనాల కోసం వీటిని జాగ్రత్తగా పరిశీలించవలసిన అవసరం ఉంది. మనం హై టెక్నాలజీ కావాలని ఈ విధంగా చేయడం సరైనది కాదు, దీనిమీద మరొకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ మధ్యకాలంలో పరిస్థితులను గమనించినట్లయితే, ఐ.ఏ.ఎస్. అధికారులు తమను అరెస్ట్ చేస్తున్నారనీ, ఇందులో సంబంధిత మంత్రులకు, ఇతర పెద్దవారికీ కూడా బాధ్యత ఉందనీ, వారందరినీ వదిలేస్తున్నారని, అధికారులు ఒక సంఘంగా ఏర్పడి ఆందోళన చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితి మన రాష్ట్రంలో ఎన్నడైనా జరిగిందా? ఐ.ఏ.ఎస్. అధికారులందరూ సంఘంగా ఏర్పడి అసలు ఈ రాష్ట్రంలో ఏం జరుగుతోంది? మేమే చేశామా, ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులు చెపితే మేము

చేశాము. విధాన నిర్ణయాలను వారు చెయ్యమంటే చేశాము. దానికి పెద్దలను వదిలేసి, మమ్మల్ని అరెస్ట్ చేస్తారా అని వారు ఆందోళన చేసి, ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్ళి వారికి మెమోరాండం సబ్మిట్ చేసి, మా తాలూకు పరిస్థితి ఏమిటి? అవసరమైతే సెక్రటరీ పేర్లతోబాటు మంత్రి పేర్లను కూడా జీవోలలో పెట్టమని, వారికి కూడా అకౌంటబులిటీ కల్పించాలని చెప్పడం జరిగింది. అంటే, ఈ రోజు క్యాబినెట్ నిర్ణయాలు లేకుండా జీవోలు ఇచ్చారు సార్. క్యాబినెట్ నిర్ణయాలు చేసే కదా, మేము ఇచ్చామని కొంతమంది అంటున్నారు. క్యాబినెట్ నిర్ణయాలు రాకుండా జీవో ఇచ్చే పరిస్థితి ఉంది. ఉదాహరణకు విశాఖ పట్టణం జిల్లాలో ఉన్న బాక్సైట్‌కు సంబంధించి సుమారు లక్ష కోట్ల రూపాయల సంపదను ఒక జీవోలోనే రెండు కంపెనీలకు ఇచ్చారు. అవి Jindal and Enrock Companies. ఈ కంపెనీలకు ఇచ్చిన వాటిల్లో క్యాబినెట్ అప్రూవల్ లేదు. ఆ అప్రూవల్ కూడా ఎప్పుడు వచ్చిందంటే, ఒక కంపెనీకి ఆర్డర్స్ ఇష్యూ చేసేసిన తరువాత, ఎగ్జిక్యూషన్ అయిపోయి, మూడు సంవత్సరాలు పోయిన తరువాత క్యాబినెట్‌లో అప్రూవల్ పెట్టారు. ఇక రెండవ కంపెనీకి సంబంధించిన ఫైలును 14 నెలల తరువాత Post facto approval క్యాబినెట్ చేసింది. మేము క్యాబినెట్ నిర్ణయాలను బట్టి చేశామని అధికారులు చెబుతున్నారు. క్యాబినెట్ నిర్ణయం లేకుండా చేసిన ఉదాహరణను నేను చెపుతున్నాను. క్యాబినెట్ నిర్ణయం వచ్చిన తరువాత మాత్రమే మేము జీవోలు ఇష్యూ చేస్తామని అధికారులు ఎందుకు అనలేదు? వారు అలా అనకపోవడం వలనే ఈ రోజు జైళ్ళకు వెడుతున్నారు. వారు ఆ తప్పు చేశారు కాబట్టే, ఈ రోజు సిబిఐ అధికారులు ఎంత డబ్బు తీసుకున్నారని ఆ అధికారులను అడుగుతున్నారు. ఇలా అడుగుతున్నారని ఐ.ఏ.ఎస్. అధికారులు అవమానపడుతున్నారు. సమాధానం చెప్పవలసిన బాధ్యత వారి మీద ఉంది. తప్పు చేయలేదా అంటే చేశారు. ఓ.కె. తప్పు జరిగింది, మంత్రులు చెప్పినట్లు మేము చేయక తప్పదు కదా అంటున్నారు. కానీ బిజినెస్ రూల్స్ అనేవి ఉన్నాయి. అందులో చట్టాలు, నియమాలు, నిబంధనలననుసరించి వాటి ప్రకారం చేస్తామని చెప్పవలసిన బాధ్యత అధికారుల మీద లేదాండి.? నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేయమని అధికారులు ఆ ఫైళ్ళ మీద వ్రాయడం వలన అప్పుడు మంత్రులు కానీ, ముఖ్య మంత్రి గానీ విశేష అధికారాలను ఉపయోగించి, అధికారులకు ఆదేశాలు ఇవ్వవచ్చు. Then concerned Minister or the Chief Minister will be held responsible, but not the I.A.S. Officer. ఆ విధంగా ఎందుకు చేయలేదు. వాళ్ళు ఏం చెపితే అది చేసెయ్యడమా? సెక్రటేరియట్‌ను, అసెంబ్లీని అమ్మేయమంటే అమ్మేయడమా? అన్నీ చేసిన తరువాత మంత్రి చెప్పారు, ముఖ్యమంత్రి చెప్పారు కాబట్టి మేము చేశాము. రైట్. ఓ.కె. ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదు. అటువంటి వారందరూ ఈ రోజు అప్రూవర్స్‌గా మారిపోయి ఫలానా వాళ్ళు చెప్పారు కాబట్టి మేము ఈ పనులు చేశామని ఎందుకు అనడం లేదు. ఇంకా వారికి ఆ మొహమాటం ఎందుకు? వారు నిజాలు చెప్పాలి. బయట పడాలి. ఈ తప్పులను వారి చేత ఎవరు చేయించారు? ఈ అరాచకాలు, అక్రమాలకు కారకులు ఎవరనేది వారు చెప్పవలసిన అవసరం ఉంది. అదేవిధంగా ఈ రాష్ట్రాన్ని, అధికారులను పరిపాలించి, శాసించింది ఎవరు అనేది రాష్ట్రానికి అంతటికీ తెలుసు. ప్రపంచమంతా కోడై కూస్తున్నది.

ముఖ్యమంత్రిగారికి ఆత్మ, అంతరాత్మ అయినటువంటి వ్యక్తి అధికారుల్ని, ప్రభుత్వ యంత్రాంగాన్ని గుప్పెట్లో పెట్టుకుని, ఈ అక్రమాలన్నీ చేయించారే. ఆయన చక్కగా తప్పుకున్నారు, ఏ కేసులోనూ లేరు, ముద్దాయీ కాదు, సాక్షి కూడా కాదు. హాయిగా ఉన్నారు. ముఖ్యమంత్రిగారు ఉన్నంత సేపూ ఆయన ఎంజాయ్ చేశారు. ఆయన పోయిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఏది ఉంటే, దాని వెనకాల ఉండి, కేంద్ర ప్రభుత్వం ఏది ఉంటే, దాని వెనకాల ఉండి, ఈ రోజుకు కూడా ఏ కేసులోనూ ఇరుక్కోకుండా హ్యాపీగా ఉన్నారు. మనం బుద్ధి తెచ్చుకోవాలి. అధికారులు కూడా బుద్ధి తెచ్చుకోవాలి సార్. దీనిని ఎవరు మన చేత చేయించారు? ఎవరు చెబితే దీనిని చేశాము, ఇప్పుడు వారు ఎక్కడ ఉన్నారు? చేతికి మట్టి అంటకుండా, చక్కగా, ఈ పనులన్నీ చేయించుకుని, లబ్ధి పొందిన వారు హాయిగా ఉన్నారు. కానీ, వారు చెప్పిన పనులు చేసి ఈ రోజున జైలులో ఊచలు లెక్కపెట్టే పరిస్థితిలో ఈ అధికారులు ఉన్నారు. ఈ పరిస్థితులు రావడానికి కారణం ఎవరని వారందరూ ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఈ దేశాన్ని, ఈ రాష్ట్రాన్ని పరిపాలించేటటువంటి I.A.S - Indian Administrative Service. ఇది చాలా విలువైన పదం. ఆనాడు బ్రిటీష్ గవర్నమెంట్ bureaucrats ను మనకు అప్పచెప్పింది. మన రాజ్యాంగాన్ని రక్షించేది, కాపాడేది వీరే. మంత్రులకు కూడా లేని అధికారాలు వీరికి ఇవ్వడం జరిగింది. ఈ రోజుకు కూడా మనం మన ప్రజాస్వామ్యంలో ఈ పద్ధతిని అనుసరిస్తున్నాము. దానిని మనం మిస్‌యూజ్ చేస్తే ఎలా సార్? కాబట్టి ఈ రోజున ఎవరు అయితే తప్పులు చేశారో, ఎవరు చేయించారో, వారందరినీ బయటపెట్టవలసిన అవసరం ఉంది. ఇకనుంచైనా ప్రభుత్వాన్ని ఏ రకంగా నడపాలనే దానిపై మంత్రులు గానీ, అధికారులు కానీ మరింత బాధ్యత తీసుకునే అవసరం ఉంది. లేకపోతే ప్రజలలో విశ్వాసం కోల్పోయే పరిస్థితి వస్తుంది.

సార్, గవర్నరు గారి ప్రసంగంలో మరొక పాయింట్ మిస్ అయిపోయాము. సుమారుగా మూడు సంవత్సరాల నుండీ తెలంగాణా సమస్య మనల్ని బాధపెడుతున్నది. తెలంగాణా సమస్యకు సంబంధించి ప్రభుత్వం తాలూకు స్టాండ్ ఏమిటి? ఈ ప్రభుత్వం ఏమి చెప్పదలచుకుంది? ఎప్పటిలోగా చెబుతారు? ఈ సమస్యకు సంబంధించి మన రాష్ట్రమే కాకుండా, ఇతర రాష్ట్రాల వారు కూడా ఎదురు చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నిశ్శబ్దంగా ఉండవలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది? చెప్పవలసిన బాధ్యత లేదా? ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వచ్చింది?

*మ.1.20*

శ్రీధర్ బాబు ఇక్కడే ఉంటారు అక్కడకు రావడానికి వీలు లేదు. పార్ధ సారథి గారు తెలంగాణా రాలేరు. ఏదో పెళ్ళికి వస్తారు. అదికాదు.

శ్రీ కె.పార్థ సారథి: అధ్యక్షా! LoP గారు, తెలంగాణా ఇవ్వండి అని ఒక సూచన చేస్తే తప్పకుండా పరిగణలోనికి తీసుకుందాము.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! నేను ఇచ్చినటువంటి సూచనను అమలు పరుస్తామని కేబినట్‌లో తీర్మానం చేయమనండి. మూడు రోజులు టైం తీసుకొని మీకు చెప్పేస్తాను. నాకే అభ్యంతరము లేదు. దాడి వీరభద్రరావు గారు ఏ సూచన చేస్తే ఆ సూచన మేము అమలు పరుస్తామని కేబినెట్‌లో తీర్మానం చేయమనండి మంచో చెడో నేను భరిస్తాను. ఏదిఏమైనా Government should not be silent Sir. ఒక బర్నింగ్ టాపిక్ ని, ప్రజలందరూ ఎదురు చూస్తున్న టాపిక్ ని ......

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా! నేనెప్పుడూ కూడా ఇంటర్వీన్ అవలేదు. ఈ ఉభయ పార్టీల మధ్య తెలంగాణా ప్రజలు నలిగిపోవలసిందేనా అని అడగదలచుకున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: ఇది రావణాసురిడి కాష్టంలా తయారయింది సార్. ఇది ఇలా రగిలిపోవలసిందే. ఈ మంటల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని బూడిద చేయడం కేంద్ర ప్రభుత్వానికి న్యాయమా అని అడుగుతున్నాను.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా! దాడి వీరభద్రరావు గారు విషయాన్ని లేపారు కాబట్టి ఏదైనా వాళ్ళిద్దరూ కూర్చొని తేల్చేస్తే అయిపోతుంది కదా సార్.

శ్రీ దాడి వీరభద్ర రావు: నేను రెడీ. కాబట్టి ఏదైనా ఇటువంటి ఇస్యూ మీద గవర్నర్ ప్రసంగంలో కనీసం మెన్షన్ చేయాలి. ఒక బర్నింగ్ టాపిక్ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంది. దాని గురించి వెయిట్ చేయాల్సిన పరిస్థితి ఉందని ప్రభుత్వం చెప్పి ఉంటే బాగుండేది. ఆ సమస్యే ఈ రాష్ట్రంలో లేనట్టు, అసలు ఈ సమస్య ఒకటి ఉందా అని అనుమానం వచ్చేలాగా దాని ప్లేస్‌మెంటనేదే లేకుండా చేయడమనేది సమంజసం కాదని నా అభిప్రాయం. నా బాధ ఏమిటంటే ఈ రోజు అనేక మంది ప్రజాప్రతినిధులు రాజీనామాలు చేస్తున్నారు. ఎంఎల్‌ఏ లు రాజీనామాలు చేస్తున్నారు. మిడ్ టెర్మ్ పోల్స్ వస్తున్నాయి. దురదృష్టవశాత్తూ సెషన్లు జరుగుతున్నటువంటి పరిస్థితుల్లో కూడా ఎన్నికలను ఎదుర్కోవలసి వస్తుంది. ఎం.ఎల్.ఏలు ఎం.ఎల్.సిలు ఎన్నికలలో పాల్గొనే పరిస్థితి వస్తుంది. దేశ వ్యాప్తంగా బడ్జెట్ సెషన్లు ఉంటాయి. మార్చి నెలాఖరు లోపల ఎలక్షన్లు పెట్టకూడదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మనకున్నటువంటి విలువలు పోయాయి. రాజకీయ వ్యవస్థ భ్రష్టు పట్టుకుపోయింది కాబట్టి మనల్ని ఎవరూ లెక్కచేయని పరిస్థితి ఉంది. సంవత్సరానికి ఒకసారి ఉప ఎన్నికలు వచ్చేలా మేము ఆలోచన చేస్తున్నాము అని ప్రధాన మంత్రి చెప్పే పరిస్థితి వచ్చింది. వీటన్నిటికీ సమాధానం చెప్పాల్సిన అవసరం ఖచ్చితంగా కేంద్ర

ప్రభుత్వానికి ఉంది. ఇక పోతే రాజకీయ వ్యవస్థ ఏ రకంగా ఉంది అంటే – ఈ ప్రభుత్వం ఓ మాయా బజార్ లా ఉంది. ఏమి జరుగుతుందో, ఎవరు ఎక్కడ ఉన్నారో తెలియదు. 17 మంది ఎం.ఎల్.ఏలు కాంగ్రెసు పార్టీనుంచి ఎన్నిక అయి, ఈ పార్టీతో మాకు సంబంధం లేదని వేరే కొత్త పార్టీలోకి వెళ్ళిపోయి, ఆ కొత్త పార్టీ తాలూకు కండువాలు వేసుకొని అసెంబ్లీకి వచ్చి, మమ్మల్ని మీరు డిస్-క్వాలిఫై చేయండి లేదా మా రాజీనామాలు ఆమోదించండి అని చెపుతుంటే ఎంత నిశ్చేష్టంగా ఉండి పోయామండీ మనం. ఒక్క మాట కూడా మాట్లాడలేని పరిస్థితి ఈ రోజు వుంది.

శ్రీ కె. పార్ధ సారథి: అది స్పీకరు గారి పరిధిలో ఉంది.

శ్రీ కె.ఎస్.లక్షణరావు: స్పీకరుగారి గురించి మాట్లాడటం లేదు. గవర్నమెంటు గురించి మాట్లాడుతున్నాము.

శ్రీ దాడి వీరభద్రరావు: ఈ రోజు మైనారిటీల ప్రభుత్వం వచ్చింది. నా సబ్మిషన్ ఏమిటంటే ఈ ప్రభుత్వం మైనారిటీలో ఉంది. ఈ కాంగ్రెసు పార్టీని పంచ ఊడగొట్టి బయటకు పంపిస్తారని అన్న ప్రజారాజ్యం పార్టీవారి తాలూకు దయాదాక్షిణ్యాల మీద ఆధారపడే పరిస్థితి రావడం అనేది. . . . .

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి: అధ్యక్షా! పంచలూడగొట్టి బయటకు పంపిస్తారనే పదాన్ని రికార్డు నుంచి తొలగించి క్షమాపణ చెప్పమనండి.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! నేనన్నది కాదు. నేనెప్పుడూ అలా అనను. చిరంజీవి గారి సోదరుడు పబ్లిక్ మీటింగులో . . .

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి: అధ్యక్షా! వారి ప్రసంగం కొనసాగనివ్వకండి. మీరు రూలింగు ఇవ్వండి.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! పబ్లిక్ మీటింగులో అన్న మాటని నేను రిఫర్ చేశాను. చిరంజీవి గారి సోదరుడు కాంగ్రెసు వారి పంచె ఊడదీసి బయటకు వెళ్ళగొడతానని చెప్పాడా లేదా? మీరంతా కూడానూ చేతకానటువంటి వారు. చేతకాని మాటలు చెపుతున్నారు. ప్రజారాజ్యం పార్టీ దయాదాక్షిణ్యాలతో మీరు ఉన్నారా? ఈ రోజు ప్రభుత్వం లేదు. ఎక్కడ వుంది. There is no Government.

శ్రీ కె.ఎస్.లక్షణ రావు: పంచలూడగొడతానన్న ఆయన పక్కనే కూర్చున్నారు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: ఒక్క నిమిషం. శ్రీధర్‌బాబు గారూ.

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా! LoP గారు ఏ విధంగా మాట్లాడుతున్నారో కానీ, ఈ రోజు ప్రభుత్వం ప్రజల నుంచి విశ్వాసం పొంది నడుస్తుంది. మన ప్రభుత్వం మైనారిటీలో లేదు. లేని గవర్నమెంటును తీసుకువచ్చి మైనారిటీలో కలుపుతున్నారు. ఎవరో చిరంజీవిగారి తమ్ముడు – ఆ క్షణాల్లో తెలుగుదేశం పార్టీని కూడా అన్నారు. అవన్నీ మనం మాట్లాడుకోవడం సరైనది కాదు. Nobody is permanent friends in the politics. LoP గారు చెప్పిన ప్రతి అంశం నోటు చేసుకుంటున్నాము. వారు ఇప్పుడు మాట్లాడితే, మేము కూడా తెలుగుదేశం గురించి చిరంజీవిగారు ఏమి మాట్లాడారో మాట్లాడవలసి వస్తుంది...

శ్రీ పాలడుగు వెంకట్రావు: అధ్యక్షా! అతను సంబంధం లేని ఒక తమ్ముడే కావచ్చుండీ, కానీ సొంత బావమరుదులే మాట్లాడారు. . .

మిస్టర్ ఛైర్మన్: వెంకట్రావు గారు ఒక్క నిమిషం మినిస్టరు గారు మాట్లాడుతున్నారు.

శ్రీ డి. శ్రీధర్‌బాబు: మహాకూటమిలో భాగస్వాములై చారిత్రక తప్పిదం చేశాము.. . .

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: మినిస్టరు గారు మాట్లాడుతున్నారు.

శ్రీ పోట్ల నాగేశ్వర్: అధ్యక్షా! వీరభద్రరావు గారు . . . .

శ్రీ డి. శ్రీధర్‌బాబు: అధ్యక్షా! వారి మిత్ర పక్షమైన కమ్యూనిస్టు పార్టీలకు సంబంధించి ఖమ్మంలో ఒక మాట మాట్లాడారు. మహా కూటమిలో భాగస్వామ్యులు కావడం చారిత్రక తప్పిదం అని చెప్పారు. కానీ ఇంకా వారితోనే మీరు సైల్ అవుతున్నారు. ఆ విధంగా మాట్లాడి తిరిగి వారితోనే ముందుకు పోతున్నారు. ఇప్పటికైనా ఆలోచించండి.

శ్రీ పోట్ల నాగేశ్వర్: ఎలక్షన్ సమయంలో ఎవరు ఏ విధంగా మాట్లాడాలో ఆ విధంగా మాట్లాడుతుంటారు. సామాజిక న్యాయం చేసే పార్టీ కాంగ్రెసు పార్టీ అని చెప్పి, చిరంజీవిగారిని

కలుపుకోవడం జరిగింది. తెలుగుదేశం పార్టీ తప్ప భారత దేశంలో మీతో కలవని పార్టీ ఏమీ లేదు. నయానో, భయానో తెలుగుదేశం పార్టీని తప్ప అందరినీ కలుపుకున్నారు.

మిస్టర్ ఛైర్మన్: కూర్చోండి. పార్థ సారథి గారు.

1.30pm

శ్రీ కె. పార్థసారథి : అధ్యక్షా, ఎల్‌వోపి గారు ఏదో ఒక నాయకుడి తమ్ముడు, ఎన్నికల్లో పోటీ చేయనటువంటి వ్యక్తి ఏదో అన్నాడని అంటున్నారు, సాక్షాత్తు చంద్రబాబు నాయుడు గారే ఎన్.టి. రామారావు గారి ముందే తొడగొట్టి, ఆరునెలలు కాకముందే ఆ పార్టీలో చేరిపోయారు, మొన్నటి దాకా రామారావు గారు దశమ గ్రహం అని ఆయనను అనేవారు, ఇప్పుడు రామారావు గారి పేరు చెప్పుకొని ప్రజల్లోకి వెళుతున్నారు.

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ : అధ్యక్షా, మంత్రిగారి తండ్రిగారు పార్లమెంటు సభ్యుడుగా గెలిచి, అమ్ముడుపోయి కాంగ్రెస్‌లో కలిసిపోయారు, అతని కొడుకే కదా సార్ ఈ మంత్రిగారు, వీరు నీతులు చెబితే ఎలా?

శ్రీ కె. పార్థసారథి : అధ్యక్షా, నా తండ్రి మీద మాట్లాడారు కాబట్టి, నా తండ్రిగారు తెలుగుదేశం పార్టీ తరపున పార్లమెంటు సభ్యుడైన మాట వాస్తవమే, తెలుగువాడికి అవకాశం వచ్చిందని నంద్యాలలో పోటీ పెట్టకుండా పి.వి. నరసింహరావు గారిని గెలిపిస్తే ఆరు నెలల లోనే ఇక్కడ ఏవో తగలడి పోయాయి, వీటికి ఇన్సురెన్స్ రాలేదని చెప్పి ఆయనని దించేయాలని ప్రయత్నం చేస్తే, ఎవరు అమ్ముడు పోయారనేది ఒక్కసారి ఈ రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలి. ఆరు నెలల లోనే తెలుగువాడు అరవవాడు అయిపోయాడా? హిందీ వాడైపోయాడా? మీ పార్టీ ఆరు నెలల క్రితం తెలుగువాడు ప్రధాన మంత్రి అయ్యాడని చెప్పి పోటీ పెట్టుకోకుండా ఉండి, ఆరు నెలలలోనే మీకు ఏ లావాదేవీలు పూర్తి కాలేదని చెప్పి ఆ గవర్నమెంటును దించేసే ప్రయత్నం చేశారో అది మీరు చెబితే, నా తండ్రి అమ్ముడు పోయాడనేదానికి నేను సమాధానం చెబుతాను.

శ్రీ పాలడుగు వెంకట రావు : అధ్యక్షా ....

MR. CHAIRMAN: Please, take your seat.

........INTERRUPTION.......

SRI PALADUGU VENKATA RAO : Not for controversy Sir.

MR. CHAIRMAN: My intention is to continue the debate in a smooth and effective manner. Mr. Venkata Rao, you are a senior Member, you should respect the Chair. మీరు వ్రాసి ఇవ్వండి నేను ఎగ్జామిన్ చేస్తాను.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, నాలుగు నెలలపాటు మంత్రి మండలి సమావేశాలు జరగనటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో వచ్చింది, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన ద్వారం గుండా వెళ్లే పరిస్థితి లేక వెనుక గేటు ద్వారా తన కార్యాలయంలోకి వెళ్లే పరిస్థితి వచ్చింది. ఈ రోజు మంత్రులకి, మంత్రులకి సయోధ్య లేనటువంటి పరిస్థితి, మంత్రులకి, ముఖ్యమంత్రికి సయోధ్య లేనటువంటి పరిస్థితి, ఈ విషయాలన్నీ మీకెందుకయ్యా అని అడగచ్చు నన్ను మీరు? ఎందుకంటే ఇటువంటి లిక్విడిటీ ఉన్నటువంటి స్టేజిలో ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేటువంటి పారిశ్రామిక వేత్తలు, ఎలా పెట్టుబడులు పెడతారనేది అడుగుతున్నాను? శంకర రావు గారు మంత్రిగా ఉన్నప్పుడు ప్రభుత్వం మీద పిటీషన్ వేసినటువంటి పరిస్థితి, ఆప్కోకి బట్టల వ్యవహారంలో సరియైనటువంటి న్యాయం చేయలేదని పోరాటం చేసిన వ్యక్తి, వ్యాట్ విషయంలో వస్త్ర వ్యాపారుల నుండి ప్రభుత్వంలో ఉన్నటువంటి కొంతమంది వ్యక్తులు, రెండు జిల్లాల నుంచి రూ.50 కోట్లు తీసుకున్నారన్న ఆరోపణ చేసినటువంటి పరిస్థితి జరిగింది. ఆయన మాట్లాడుతుంటే కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి మరో మంత్రే రాళ్లు రువ్వించినటువంటిది జరిగింది. ఇదంతా ప్రజాస్వామ్యంలో మనమంతా కోరుకునేటువంటి పరిస్థితా అని అడుగుతున్నాను. మరో మంత్రి సూట్-కేసులకి, సూట్‌కేసులు ఢిల్లీకి తీసుకెళ్లి పదవులు తెచ్చుకోవాలనేటువంటిది, జూనియర్ డాక్టర్ల విషయంలో ఒక మంత్రి ఇచ్చినటువంటి హామీని మరో మంత్రి గారు మేము ఆ హామీని లెక్క చేయము అనేటువంటిది. కొందరు మంత్రులు బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తించడం జరుగుతోంది. రూపాయికి కిలో బియ్యం గురించి క్యాబినెట్‌లో పెట్టకుండా ఎందుకు అనౌన్సు చేశారనేది అడగడం జరుగుతోంది.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, ఎల్‌వోపీ గారు చాలా సంవత్సరాల నుండి ప్రత్యక్ష రాజకీయ జీవితంలో ఉన్నారు, మేమందరము కూడా కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ క్రింద పేద ప్రజలనుద్దేశించి రెండు రూపాయల నుండి, రూపాయికి కిలో బియ్యం అనేది క్యాబినెట్ తీసుకున్న ఒక కలెక్టివ్ డెషీషన్, ఏదో ఒక ప్రెస్ ఆర్టికల్ చూసి మాకు తెలియకుండానే జరిగిందనేది అనడం మంచిది కాదు, ప్రభుత్వం తీసుకున్నటువంటి బృహత్తరమైనటువంటి కార్యక్రమానికి ఎండార్స్ చేయాల్సిన అవసరం ఉంది.

మిష్టర్ ఛైర్మన్ ః మినిష్టర్ గారు స్వయంగా ఉండి చెప్పినప్పుడు it is final.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, ఏదేమైనా, మంత్రులు చేస్తున్నటువంటి ప్రకటనల ద్వారా ప్రభుత్వం అప్రతిష్టపాలు అవుతుంది, మంత్రులలో ఒక యూనిటీ లేదనీ, ముఖ్యమంత్రి గారికి మంత్రులకి పడదనీ, రెండు వర్గాలుగా ఉంటున్నాయనీ, రెండు వర్గాలు మూడు వర్గాలు అవుతున్నాయని, ఈ వర్గ భేదమంతా ఢిల్లీకి బయలుదేరుతుందని ప్రజలందరు అనుకుంటున్నారు.

1.40 p.m./grr

ఇవన్నీ అబద్ధాలని మీరు ఖండించవచ్చు, కానీ నిజాలన్నీ వెళ్లాయి కదా! హైదరాబాదును వదిలేసి ఢిల్లీకి వెళ్లారు. ఢిల్లీకి వెళ్లే లోపే ప్రకటనలు వస్తున్నాయి, ఏమైందని మాట్లాడుకునే పరిస్థితి వస్తోంది. ఇవన్నీ ఈ రాష్ట్ర ప్రజలకు అవసరమా? అని అడుగుతున్నాను. మీ తాలూకు తగాదాలు, మీ తాలూకు గ్రూపు విభేదాలు ఈ రాష్ట్ర ప్రజలకు అవసరమా? అసలు ఈ రాష్ట్ర ప్రజలు ఏమి కావాలని కోరుకుంటున్నారు – మీరు మంచి పాలన అందిస్తారని, మీరు సరైన పాలన అందిస్తారని, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుతారనే ఉద్దేశ్యంతో మిమ్ములను అధికారంలోకి తీసుకురావడం జరిగింది. అందుకనే పడిపోతున్న ప్రభుత్వాన్ని ఇంకొక పార్టీవాళ్లు మీపార్టీలో మెర్జ్ అయిపోయి మీ ప్రభుత్వాన్ని నిలబెట్టడం జరిగింది. పడిపోతున్న మీ ప్రభుత్వాన్ని వాళ్లు కాపాడారు. వాళ్ల దయాదాక్షిణ్యాల మీద మీరు నడుస్తున్నారు.

శ్రీ కె. పార్థసారధిః వీరభద్రరావు గారూ, మీరు ప్రజల గురించి బాధ పడండి. మీరెంతసేపూ మా మంత్రులు, మా ముఖ్యమంత్రి గారి గురించే మాట్లాడుతున్నారు.

శ్రీ దాడి వీరభద్రరావుః ముందు ఒక ముఖ్యమంత్రి అయిపోయారు, రోశయ్యగారు రెండో ముఖ్యమంత్రి అయ్యారు, కిరణ్‌కుమార్ రెడ్డిగారు మూడో ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. ఇక నాలుగో ముఖ్యమంత్రి ఎవరా? అని కేబినెట్‌లో నాలుగైదు మంది ఎదురు చూస్తున్నారు. స్పష్టంగా చెబుతున్నారు, మా విజయనగరం జిల్లా మంత్రి అయితే – నేను ముఖ్యమంత్రినైతే తప్పేంటి, తదుపరి నేను ముఖ్యమంత్రి కావడానికి అవకాశం వుందని చెబుతున్నారు. సభలోనే ధర్మాన ప్రసాదరావుగారు చెప్పారు, ఈ కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా ముఖ్యమంత్రి కావచ్చు , నేనైనా కావచ్చు, ఇంకెవరైనా కావచ్చన్నారు. జానారెడ్డి గారు – నాకు ముఖ్యమంత్రి కావడానికి అర్హత లేదా? అని అంటున్నారు. గీతారెడ్డి కూడా అదే విధంగా అంటున్నారు. అసలు నేను చేరిందెందుకు, నేను ముఖ్యమంత్రి కావడానికే కదా అని చిరంజీవి అంటున్నారు. కాబట్టి నాలుగో ముఖ్యమంత్రి ఎవరో కొంచెం చెప్పాలని కేబినెట్ మంత్రులను అడుగుతున్నాను. ఇదేమి పరిపాలన సార్?

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ మహ్మద్ జానీః సార్, దాడి వీరభద్రరావుగారు చెప్పింది నేను ఒప్పుకుంటున్నాను. మా పార్టీలో ఎవరైనా ముఖ్యమంత్రి కావచ్చు. మరి మీ పార్టీలో ఒక్క చంద్రబాబు నాయుడు తప్ప ఎవరైనా ముఖ్యమంత్రి కాగలరా? ఛాలెంజ్ ! ఒక యస్సీని, ఒక యస్టీని లేదా ఒక బిసిని ముఖ్యమంత్రి చేసే ధైర్యం మీకుందా? చెప్పండి.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారు చక్కగా ఎఫర్ట్స్ పెడుతు న్నారు. ఎక్కడ చూసినా అడ్వర్టయిజ్‌మెంట్లే. ఆర్టీసి బస్సుల మీద అడ్వర్టయిజ్‌మెంట్స్, చెట్ల మీద అడ్వర్టయిజ్‌మెంట్స్, పుట్టలకు అడ్వర్టయిజ్‌మెంట్స్, లేకపోతే గోడలకు అడ్వర్టయిజ్‌మెంట్స్, పోల్స్‌కు అడ్వర్టయిజ్‌మెంట్లు – అన్ని చోట్లా కిరణ్‌కుమార్ రెడ్డి గారు చిరునవ్వు నవ్వుతూ, చిరు మందహాసం చేస్తూ ఫోజు ఇచ్చారు వాటిల్లో . ఏ ముఖ్యమంత్రికీ ఇంత అడ్వర్టయిజ్‌మెంటు లేదు. ఎంత డబ్బు ఖర్చు పెడుతున్నారో నాకు తెలియదు కానీ ..

శ్రీ కె. పార్థసారధిః మీ చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు రూ.300కోట్లు అడ్వర్టయిజ్‌మెంట్లకు ఖర్చు చేయలేదా?

శ్రీ దాడి వీరభద్రరావుః లెక్కలు తీయండి. కడుపు నిండా అన్నం పెట్టే పథకం ఒక రూపాయికి కిలోబియ్యం పథకం – ఆహా! ఎంత మధురమైన భాష . ఎవ్వరూ కడుపు నిండా అన్నం తిననట్లూ, వీళ్లు పెడితేనే తింటున్నట్లు . 20 కేజీల బియ్యం ఇస్తున్నారు. అసలు 30 కేజీల బియ్యం ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పారు, ఆరోజు రాజశేఖర్ రెడ్డి గారు చెప్పి ఉండవచ్చు. రాజశేఖర్ రెడ్డి గారు మీ మనిషే కదా ! ఈవేళ ఎందుకు 30 కేజీలు ఇచ్చే పథకాన్ని అమలు చేయడం లేదు? ఆ పది కేజీలు ఎందుకు పెంచలేదు? ఉందిలే మంచి కాలం ముందు ముందున – అని అడ్వర్టయిజ్‌మెంటులో రాశారు. మంచి కాలం ఎప్పుడు వస్తుంది? ఎలక్షన్స్ అయిన తర్వాత తెలుగుదేశం గవర్నమెంటు వస్తే అప్పుడు మంచి కాలం వస్తుంది గానీ ఈ గవర్నమెంటులో రాదు. సి.యం.పేషీలో మా మనుష్యులున్నారు. ఆ అడ్వర్టయిజ్‌మెంట్లు రాసేది మా మనుష్యులే. వాళ్లు మాకు అనుకూలమైన వాళ్లు, మీతో ఉన్నట్లుగానే ఉంటున్నారు గానీ మాకు సహాయం చేస్తున్నారు, అది తెలుసుకోండి.

సార్, కేబినెట్ reshuffle అన్నారు, కానీ కేబినెట్‌ను reshuffle చేయడానికి ముఖ్యమంత్రి గారికి అవకాశం లేకుండా పోయింది. కేబినెట్ గురించి మాట్లాడేటప్పుడు రెండు మాటలు చెప్పదలుచుకు

న్నాను. కౌన్సిల్‌కు ప్రాధాన్యం లేకుండా చేశారు, కౌన్సిల్ నుంచి కొంత మంది యంయల్‌సి లను మంత్రి వర్గంలోకి తీసుకుని వుంటే బాగుండేది.

(ఈ సందర్భంగా - కరెక్ట్, అది చెప్పండి, దానికి మా ఫుల్ సపోర్టు వుంటుంది - అని అధికార పార్టీతో సహా సభ్యులందరూ అన్నారు. )

సార్, శ్రీధర్‌బాబు గారు నోట్ చేసుకోవాలి. రేపు ముఖ్యమంత్రిగారి చేత ఈ పాయింట్ మీద సమాధానం చెప్పించాలి. మోహన్‌రెడ్డి గారు కూడా గట్టిగా అడగమంటున్నారు. ఈ విషయంలో నాకు ఎంత సపోర్టు వుందో చూడండి. ప్రీవియస్ హిస్టరీ చూసినట్లయితే, ఒకే టెర్మ్‌లో ముఖ్యమంత్రి, ఉపముఖ్య మంత్రి పదవులకు శాసనమండలి నుంచి ఎన్నికైన సందర్భాలున్నాయి. మొన్న రోశయ్య గారు కూడా ఇక్కడ వుండే ముఖ్యమంత్రి అయ్యారు. ప్రపోర్షనేట్‌గా ఇవ్వమని అడగడం లేదు. రాజశేఖర్ రెడ్డి గారు వున్నపుడు కూడా మేము అన్నాం . సరే, పరిశీలిస్తామన్నారు. ప్రపోర్షనేట్‌గా ఇవ్వకపోతే పోయింది గానీ కనీసం కౌన్సిల్‌కు గౌరవం ఇచ్చేలా మంత్రివర్గంలో కౌన్సిల్ సభ్యులకు స్థానం కల్పించాలి. మాట్లాడితే వాళ్లంటారు, ఈ ముఖ్యమంత్రైనా ఏ ముఖ్యమంత్రైనా - మీరు చాలా పెద్దలు, మీ సభను బ్రహ్మాండంగా నడుపుతున్నారు, ఈ సభ దానికంటె గొప్పగా వుంది కానీ మీకు పదవులు లేకుండా ఉన్న పరిస్థితి వుందని అంటారు.

శ్రీ బి. మోహన్‌రెడ్డిః (సభలో మంత్రుల సంఖ్య తక్కువగా వున్న విషయాన్ని పరోక్షంగా ఉటంకిస్తూ) సార్, కౌన్సిల్‌లో ఒక నలుగురికి మంత్రి పదవులు ఇచ్చి వుంటే ఈరోజు వాళ్లు కౌన్సిల్‌లో కూర్చొని వుండేవాళ్లు కదా!

ఛైర్మన్ః వీరభద్రరావు గారూ, సభను మీవైపు తిప్పుకున్నారు. నూటికి నూరు పాళ్లు ఈ విషయంలో మీకు సపోర్టు చేస్తున్నారు.

శ్రీ రుద్రరాజు పద్మరాజుః సార్, దాడి వీరభద్రరావు గారు ఆ పార్టీలో కంటె మా పార్టీలో వుండి వుంటే ఇంకా ఎక్కువ గౌరవం ఉండేది. ఆయనకి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం కూడా వుండేది.

శ్రీ దాడి వీరభద్రరావుః నా మీద వాళ్లు చాలా కక్షగా వున్నారు. నాకు ముఖ్యమంత్రి పదవిని కూడా ఇవ్వడానికి రెడీ అయిపోయారు.

శ్రీ మహ్మద్ జానీః మాపార్టీలో వుంటే నిన్ను కూడా ముఖ్యమంత్రి చేయగలం, కానీ మీపార్టీలో చేయలేరు.

శ్రీ దాడి వీరభద్రరావుః మా పార్టీలో ముందు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అవుతారు. ఆయన ముఖ్యమంత్రి అవడానికి మీరంతా సహకరించండి. పదేళ్లు చేశారు కదా, చాల్లేండి, మొహం మొత్తేస్తుంది, గ్యాప్ ఇచ్చుకోండి. ఇక్కడ కూర్చోవచ్చు, మమ్ములను గట్టిగా అడగవచ్చు, ఇక్కడ కూర్చుంటే అలా చేయడానికి వీలవుతుంది.

సార్, నేను యాక్చువల్‌గా డిమాండ్ చేసేదేమంటే – రాబోయే cabinet reshuffling లో కౌన్సిల్ నుంచి కొంత మందిని మంత్రివర్గంలోకి తీసుకోవాలి. ఆవిధంగా తీసుకుని ఈ కౌన్సిల్‌కు న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేస్తున్నాను. కార్పోరేషన్స్ అనేక రకాలుగా వున్నాయి, అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీస్ వున్నాయి, యూనివర్శిటీలకు వి.సి. ల నియామకం పూర్తి కాలేదు. యూనివర్శిటీలకు ఎగ్జిక్యూటివ్ కమిటీల ఏర్పాటు పూర్తి కాలేదు. యస్సీ, యస్టీ కమిషన్ ఏర్పాటు చేయలేదు. సమాచార కమిషనర్లను ఎపాయింట్ చేస్తే – గవర్నర్‌గారు నలుగుర్ని డిస్‌క్వాలిఫై చేసి వీళ్లు పనికి రారని తిప్పి పంపితే – is it not a shame to the Government? ఇంతకంటే అవమానం ఏముంటుంది? ఖాళీగా వున్న పదవులన్నింటినీ అర్హులైన వారితో నింపాలి. ఆ పదవులన్నీ మీ కేడర్‌కే ఇస్తారు కదా . నిన్న గాక మొన్న ముఖ్యమంత్రిగారి మీద పోటీ చేసిన వ్యక్తిని తీసుకెళ్లి సమాచార కమిషనర్‌గా వేస్తే అది సరైన విధానం కాదు.

1.50pm

అధ్యక్షా, ఈ మధ్య కరవు వచ్చింది. దానికి ప్రభుత్వం ఏమి చేసింది? కరవు సందర్భంగా రీషెడ్యూల్ చేశాము, రైతులకు లాభం చేశామనే మాటే లేదు.

శ్రీ కె. పార్థసారధి ః రీ షెడ్యూల్ చేయడం జరిగింది సార్.

శ్రీ దాడి వీరభద్రరావు ః మా దగ్గర జరగలేదు. రీషెడ్యూలింగ్ ఎక్కడెక్కడైతే జరగలేదో, వాటిని పూర్తి చేయవలసిన అవసరముంది. ఎప్పుడో జరిగిన దానికి ఈనాడు కేంద్ర బృందం వచ్చి చూడడం జరిగితే ప్రభుత్వం దానిని వ్యతిరేకించాలి. కేంద్రంలో మీ ప్రభుత్వమే, ఇక్కడా మీ ప్రభుత్వమే కాబట్టి, మిమ్మల్నే లెక్కచేయని పరిస్థితి వస్తే ఇంకే ప్రయోజనం ఉంది. ఇంతమంది ఎం.పిలు, రాజ్యసభ మెంబర్లు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం విలువ లేని పరిస్థితి వస్తున్నప్పుడు దానిని మీరు అవమానంగా భావించాలి. గత ఏడు సంవత్సరాలలో 17వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అక్టోబరు, నవంబరు, డిసెంబరులోనే 400మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. జనవరిలో

167మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతులకు న్యాయం ఎక్కడ జరుగుతోందని నేను ప్రశ్నిస్తున్నాను. రైతు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ వారు ఇవాళ రైతుకు తగిన న్యాయం చేయడం లేదు. మీ ప్రభుత్వం రైతు ప్రభుత్వం కాదు అని రైతులే అనేటటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. విత్తనాలు దొరకవు, ఎరువులు దొరకవు, ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రపంచంలో ఎక్కడాలేని "క్రాప్ హాలిడే" ని ప్రకటించే పరిస్థితి వచ్చింది. దాదాపు మూడు లక్షల ఎకరాలలో రైతులు పంటలు వేయము అనే పరిస్థితి ఏర్పడింది. రైతుకు గిట్టుబాటు ధరను ఇవ్వని పరిస్థితి ఏర్పడింది. కనీసం వరికి బోనస్ అయినా ఇస్తామని మొన్నీమధ్య ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. కనీసం అదైనా ఇప్పించే ప్రయత్నం చేస్తే బాగుంటుంది. ఆదర్శ రైతులని చెప్పి అగ్రికల్చరల్ బియస్సీ చదువుకొన్న ఆఫీసర్లను తీసివేసి 49వేల మందిని ఆదర్శ రైతులనే పేరుతో కాంగ్రెస్ పార్టీ తాలూకు కార్యకర్తలను ఎవరెవరినో వేయడం వల్ల వ్యవసాయానికి నష్టం కలుగుతోందనే విషయాన్ని మరచిపోకూడదు. కాబట్టి, ఇందుకు సంబంధించి నిష్ణాతులైన అధికారులను నియమించుకోవాలని నేను కోరుతున్నాను.

మహిళలకు పావలా వడ్డీ కింద గతంలో సుమారు రూ.90వేల కోట్లు ఋణం ఇవ్వడం జరిగింది. అందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం మూడు వేల కోట్లు రిలీజ్ చేయవలసి ఉన్నది. కానీ, అంతమొత్తాన్ని రిలీజ్ చేయకుండా సుమారు మూడువందల కోట్లరూపాయలలోపే రిలీజ్ చేయడం జరిగింది.

(ట్రెజరీ బెంచెస్ వైపు నుండి అంతరాయం)

మహిళలకు పావలా వడ్డీ ఇవ్వడానికి ఎన్నో కండిషన్లు పెట్టారు సార్. ఋణం తీసుకున్నవారు సకాలంలో వాటిని చెల్లించాలి. అలా చెల్లించిన తరువాత, అన్నీ సక్రమంగా ఉన్నాయనుకుంటే, అప్పుడు పావలావడ్డీ రీయంబర్సు చేస్తామని కండిషన్లు పెట్టారు సార్. It is a conditional reimbursement. Good customers కి ఇస్తామని చెప్పడం జరిగింది. ఇది అందరికీ వర్తించేవిధంగా లేదు సార్. కాబట్టి, మహిళలకు పావలా వడ్డీ పూర్తిగా చెందడం లేదు, రైతులకు తగిన న్యాయం జరగలేదు.

జలయజ్ఞం విషయానికి వస్తే, 86 ప్రాజెక్టులు చేపట్టడం కష్టసాధ్యం, మీరు జరపలేరు అని మేము ఆనాడే చెప్పాము. ప్రయారిటీ ఫిక్స్ చేసి ఆ ప్రకారం చేయడమనే పరిస్థితి ఈనాటికీ కనపడడం లేదు. గవర్నరుగారి ప్రసంగంలో 13 ప్రాజెక్టులు పూర్తయ్యాయి, 23 పాక్షికంగా అయ్యాయని చెప్పారు, బడ్జెట్ ప్రసంగంలో మాత్రం 21 పాక్షికంగా పూర్తయ్యాయని చెప్పడం జరిగింది. అంటే మీరు ఇచ్చిన సమాచారంలోనే గవర్నర్ ప్రసంగానికి, బడ్జెట్ ప్రసంగానికీ సంబంధం లేని పరిస్థితి వచ్చింది. ఏదో అధికారులు వ్రాశారు, మనం ప్రజెంట్ చేశామంటే కుదరదు. రూ.70వేల కోట్ల రూపాయలు ప్రాజెక్టులపై

ఖర్చు పెట్టేశాము, దానిని గనక బ్యాంకులో వేస్తే దానిపై వచ్చే వడ్డీతోనైనా రైతులకు సహాయం చేసేవాళ్లము, వృథా అయిపోయిందని ఆందోళనగా ఇరిగేషన్ మంత్రిగారే స్వచ్ఛందంగా అంగీకరించడం జరిగింది. ఇప్పటికైనా మించి పోయిందేమీలేదు. ఉన్నటువంటి ప్రాజెక్టులలో ఎన్ని కంప్లీట్ చేస్తారు, ఎప్పటిలోగా కంప్లీట్ చేస్తారని నేను అడుగుతున్నాను. ఇంతవరకూ ఖర్చుపెట్టిన సొమ్ముకూడా వృథా అయ్యే పరిస్థితి రాకుండా చూడవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. కనీసం ఇప్పటికైనా ప్రాధాన్యతా క్రమాన్ని ఫిక్స్ చేసి ఈ జలయజ్ఞం కార్యక్రమంలోని ప్రాజెక్టులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

మరొక ముఖ్యమైన విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను సార్. 1956 నుండి 2004వరకు గల 48 సంవత్సరాలలో 48 బడ్జెటులు ప్రవేశపెట్టడం జరిగింది. ఇవన్నీ కలిపితే మొత్తం రెండు లక్షల 75వేల కోట్లు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2004నుండి 2011 వరకూ 7 బడ్జెటులు కలిపి 4 లక్షల 95వేలకోట్లు. అప్పటి నుండి ఇప్పటివరకూ చూసుకుంటే రెట్టింపు సొమ్ము రావడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రజలకు ఎంత మేలు చేయవచ్చు. ఎంతైనా చేయవచ్చు సార్. కానీ, మొత్తం మింగేయడమే. ఎవరు మింగుతున్నారో ఎవరికీ తెలియకుండా పోటీపడి మరీ మింగేస్తున్నారు సార్. చట్టానికీ, న్యాయానికీ, ప్రజలకీ ఎవరికీ భయపడని వ్యవస్థ కాంగ్రెస్ ప్రభత్వ వ్యవస్థే. పన్నుల గురించి మాత్రం చెప్పరు సార్. బడ్జెట్‌లో గానీ, గవర్నర్ ప్రసంగంలో గానీ ఎక్కడా చెప్పరు. మేము పన్నులే వేయము అని అంటారు వేసేవన్నీ పన్నులే. డబ్బులు ఎక్కడినుండి వస్తాయి సార్? ఆకాశంనుండి వస్తాయా? ఇంతవరకూ పెరిగిన పన్నులు చూసినట్లయితే రూ.54,390కోట్లు. రాబోయే 2012 -13 సంవత్సరంలో సుమారు 16వేల కోట్లు ఉంటాయి సార్. అంటే మొత్తం కలిపితే సుమారు 70వేల కోట్ల రూపాయలు పన్ను అదనంగా వేయడం వల్ల ఈ బడ్జెట్ పెరుగుదలను లక్షా నలభైవేల కోట్లుగా చూపించడం జరుగుతోంది. పన్నులు వేయండి, కానీ మీరు తినకండి. ప్రజలకు తినిపించండి. ప్రజలకు పెట్టాలి గానీ, ప్రజలనుండి ప్రభుత్వమే తినేస్తే ఎలాగండీ? తెలుగుదేశం పార్టీ హయాంలో అప్పులు చేయడానికి వీలు లేదు, ప్రజల తలసరి ఆదాయం పడిపోతున్నదని అన్నారు. మరి ఇవాళ కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరువాత లక్ష కోట్ల రూపాయలు అప్పు చేయడం జరిగింది. గతంలో రూ.45వేల కోట్లు ఉండేది. మరి చెప్పినదానికి, చేసేదానికి పొంతన కనిపించడం లేదు.

ఈ రోజు రాష్ట్రంలో విద్యుత్తు లేదు. అంతా చీకటి. పట్టణాలలో నాలుగు గంటలు కరెంటు కోత. పల్లెల్లో పది, పన్నెండు గంటలు కోత. మనిషి ఎలా బతుకుతాడు సార్? ఇది ఆధునిక యుగమా? లేక మరేదైనానా? నేను కోరేది ఒకటే సార్. ప్రజల తాలూకు అభిప్రాయాన్ని మన్నించండి. ఈ రాష్ట్రం కొంతమంది చేతుల్లోకి వెళ్లిపోయింది. పరిశ్రమలను ఎక్కడైతే స్థాపించలేదో, ఆ భూములను మళ్లీ వెనక్కి తీసుకుని రాష్ట్రాన్ని కాపాడవలసిన అవసరముంది. ఏపిఐఎమ్‌డిసికి సంబంధించి మొత్తం జాయింట్

వెంచర్లపై ప్రభుత్వానికి నివేదికనిస్తే అది ఎక్కడికి పోయింది? ఆ రిపోర్టును తెప్పించండి, కాబినెట్‌లో చర్చించండి. శ్రీ ప్రవీణ్ ప్రకాష్ ఎమ్.డి. గా ఉన్నప్పుడు రూ.16వేల కోట్లు దీనివల్ల లాభం వస్తుందని చెప్పడం జరిగింది. దానిని బయటకు తీయండి. ఏపిఐఐసికి సంబంధించి కూడా జాయింట్ వెంచర్లను బయటకు తీయండి. ఈ రాష్ట్రానికి నష్టం వాటిల్లకుండా వాటిని పునఃసమీక్షించండి. అలా కాకుండా వాటాలను అమ్మేస్తున్నారు. ఏపిఐఐసిలో ఉన్న ప్రభుత్వ వాటాలను అమ్మివేయడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవడమనేది తప్పు. దయచేసి, ఆ వాటాలను అమ్మవద్దు. ఏపిఐఐసి, ఏపిఎమ్‌డిసి తాలూకు ఆస్తులను కాపాడండి. ఇప్పటివరకూ ఇచ్చినటువంటి అనుమతులను రద్దు చేయండి. బాక్సైట్, ఇతర ఖనిజాలకు సంబంధించి ఏవైతే పర్మిషన్లు ఇచ్చారో వాటన్నింటినీ పబ్లిక్ ఆక్షన్ వేయండి. గ్లోబల్ టెండర్లను పిలవండి. ఈ రాష్ట్రానికి రాబడి చేకూర్చండి. కనీసం రూ. 5లక్షలకోట్ల రాబడి ఈ రాష్ట్రానికి రావడం జరుగుతుంది. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడం కోసం, రాష్ట్ర ప్రజల తాలూకు ప్రయోజనాలను కాపాడడం కోసం కొన్ని నిర్ణయాలను కర్కశంగా తీసుకోండి. ప్రేక్షకులుగా ఉండే పరిస్థితి కాకుండా పరిపాలకులుగా ఉండమని కోరుతున్నాను. ఏ శక్తులకో అధికారం ఇచ్చివేయకుండా, ఈ ప్రభుత్వం అవినీతి అక్రమాలు చేయకుండా ఉండాలని కోరుతున్నాను.

2.00pm

శ్రీ కె. పార్థసారథి : అధ్యక్షా, వీరభద్రరావు అన్ని సత్యదూరమైన మాటలు మాట్లాడారు. ఏదేమైనా ఫరవా లేదు. కాని, కనీసం బలహీన వర్గాల గురించి, మైనార్టీల గురించి, దళితుల గురించి మాట్లాడతారనుకున్నాం. మొట్టమొదటిసారిగా ఈ రాష్ట్రంలో బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్‌కు బడ్జెట్‌ను రూ.7.50కోట్ల నుండి రూ.120కోట్ల పెంచడం జరిగింది. తరువాత, రాష్ట్రంలో ఏడు ఫెడరేషన్లు ఉంటే.. గత ప్రభుత్వం వాటికి ఒక్క రూపాయి కూడా ఇచ్చేది కాదు. మా ప్రభుత్వం గతంలో రూ.2కోట్లు ఈసారి బడ్జెట్‌లో రూ.90కోట్లు ఇవ్వడం జరిగింది. అదే విధంగా మైనార్టీలకు, బలహీన వర్గాల వారికి ఇచ్చారని, దళితులకు ఇచ్చారని అప్రిషియేట్ చేస్తారనుకున్నాం. దాని గురించి మాట్లాడకుండా ఎంత సేపు ఐ.ఏ.ఎస్ ఆఫీసర్ల గురించి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల గురించి మాత్రమే మాట్లాడారు. ఇది చాలా అన్యాయం.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఇది ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ అని, ఆలాగే బీసీలకు చేసిన అన్యాయమని, ఎస్సీ, ఎస్టీల సబ్-ప్లాన్‌ను కూడా అమలుపరచలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. వారికి కేటాయించిన మొత్తాలను ఇతర పథకాలకు డైవర్ట్ చేసే పరిస్థితిలో ఉన్నారు. రోడ్డు వేసిన దానికి కూడా ఎస్సీ, ఎస్టీ ల కోసం కేటాయించిన నిధులను డైవర్ట్ చేసి ఇవ్వడం జరిగింది. రోడ్డు మీద వాళ్లు నడుస్తున్నారు కాబట్టి ఆ ఖర్చును కూడా వాళ్ల అకౌంట్‌లో వేస్తారు. అందుచేత, ఇటువంటివన్నీ దీనిలో

చేయడం జరిగింది. వీకర్ సెక్షన్లకు మంత్రి గారు చెప్పినట్లుగా ఈ ప్రభుత్వమేమీ చేయలేదు. నాకు ఇంకా ఎక్కువ సమయం లేదు కాబట్టి నేను ఇంకా ఎక్కువగా చెప్పలేని పరిస్థితిలో ఉన్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే బలహీన వర్గాలను ప్రక్కన పెట్టేశారు, బీసీలను, ఎస్సీలను, ఎస్టీలను అందరిని కూడా ప్రక్కన పెట్టడమనేది జరిగింది. తరువాత, క్రీడా ప్రాంగణాలలో, స్టేడియంలలో బార్లు పెట్టవచ్చని జీవోలు ఇచ్చారు. ఇదేమి న్యాయమండి? అంటే దేవాలయాలలో, పాఠశాలల్లో, కళాశాలల్లో, యూనివర్శిటీలలో బార్లు పెట్టేయండి. రెస్ట్రిక్షన్స్ ఉన్నా, స్టేడియంల్లో, క్రీడా ప్రాంగణాల్లో బార్లు పెట్టవచ్చని 10 రోజుల క్రితం జీవో జారీ చేసింది ఈ ప్రభుత్వం. కుర్రవాళ్లంతా క్రీడా ప్రాంగణాలకు వెళతారు. వెళ్లినప్పుడు బీరు తాగి ఆటలు ఆడవచ్చని చెబుతున్నారు. ఈ జీవో స్పోర్ట్స్ డిపార్ట్‌మెంట్ నుండి వచ్చింది. ఇది ప్రభుత్వానికి తెలిసి చేశారో, తెలియక చేశారో నాకు తెలియదు కాని దీనిని వెంటనే రద్దు చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా, రోడ్లు పూర్తిగా పాడైపోయి చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎక్కడా కూడా రాష్ట్రంలో ఉన్న రోడ్లను జాతీయ రహదార్లుగా కన్వర్ట్ చేసిన దాఖలాలు కనబడడం లేదు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకుంటుంది కాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం దీనిని ఉపయోగించుకోవడం లేదు. అనేక రోడ్లను జాతీయ రహదార్లుగా అనేక రాష్ట్రాలలో కన్వర్ట్ చేయడం జరిగినా మన రాష్ట్రంలో మాత్రం అది జరగడం లేదు. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రాన్ని గుర్తించడం లేదు. కాబట్టి use your influence. కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి, ప్రమాదాలు జరగకుండా రోడ్లను బాగు చేయాల్సిన అవసరం ఉంది. రోడ్లకు సంబంధించి ఆర్ అండ్ బి కాని, పంచాయత్ రాజ్ డిపార్ట్‌మెంట్ ద్వారా కాని రోడ్లన్నింటిని బాగు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం కొంచెం నడిచేలాగా చూడాలని కోరుతున్నాను.

శ్రీ కె. పార్థసారధిః నడవడమేమిటి, పరిగెడుతోంది సార్.

శ్రీ దాడి వీరభద్రరావు ః పరిగెత్తకుండా, నడుస్తూ కొంచెం అటూ, ఇటూ చూసుకోవాలని కోరుతున్నాను. అధ్యక్షా, నాకు ఈ అవకాశం కలుగజేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇంకా మాట్లాడవలసింది చాలా ఉన్నప్పటికినీ కూడా, ఏ మాత్రం కనికరం లేకుండా తమరు టైం ఫిక్స్ చేశారు. అయినప్పటికినీ కూడా మీ ఆదేశానుసారంగా మీరు కేటాయించిన సమయాన్ని తీసుకున్నాను. ఛైర్మన్ గారు నాకు ఎక్కువ సమయాన్ని ఇచ్చినందుకు మరొకసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః అధ్యక్షా, సభలో దళితుల గురించి ఒకరోజు చర్చకు కేటాయించమని అడిగి ఉన్నాం. దయజేసి, ఈ విషయాన్ని ఛైర్మన్ గారి ద్వారా మరల సభకు ఒకసారి గుర్తు చేస్తున్నాను.

MR. CHAIRMAN ః I will give the time.

SRI JUPUDI PRABHAKAR RAO: Thank you very much, Sir.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, బీఏసీ లో కూడా ఈ అంశాన్ని అప్రూవ్ చేయడం జరిగింది.

MR. CHAIRMAN: We will give time. There is no dispute. We will allot the time for discussions.

శ్రీ జల్లి విల్సన్ ః సార్, గవర్నర్‌గారి ప్రసంగంపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు. ఆయన తమ ప్రసంగంలో సామాన్య ప్రజలు, రాష్ట్ర పురోగతి అనే అంశాలు లేకుండా మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి అని చెప్పే మాటలు వట్టి మాటలుగా కనిపిస్తున్నాయి. ఇది కాలక్షేపం చేసే ప్రభుత్వంగా మేము చెప్పదల్చుకున్నాము. ఇందులో దీర్ఘకాలంగా అశాంతి పరిస్థితులు కల్పిస్తున్న తెలంగాణా అంశాన్ని వారి ప్రసంగంలో ఎక్కడా ప్రస్తావించకపోవడం శోచనీయం . ఏదేమైనా మనరాష్ట్రంలో రాజకీయ అనిశ్చితి ఉందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. పరిపాలన సక్రమంగా సాగడం లేదు. 42 రోజులపాటు సకల జనుల సమ్మె జరిగితే దానివల్ల పరిపాలన ఎలా ఉందనేది సెక్రటేరియట్ నుండి తెలంగాణా జిల్లాలలో కూడా మనకు అర్థమయింది. గవర్నర్ గారి ప్రసంగంలో ప్రాధాన్యత గల కార్యక్రమాలు వెనక్కి పోతున్నాయి. గత సంవత్సరంలో ఉన్నటువంటి జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ , భూ పంపిణీ, పక్కా ఇళ్లు వంటివి ఆయన ప్రసంగంలో చోటు చేసుకోకపోవడం చాలా బాధాకరమైన విషయం. జలయజ్ఞం విషయానికి వస్తే, పోలవరం, ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించడం కోసం నిర్మాణాత్మక కార్యక్రమాలను చేపట్టడం కోసం ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించలేదనేది అర్థమవుతోంది. 82 ప్రాజెక్టులకోసం నిర్మాణం చేపట్టడం జరిగిందని చెప్పడం జరిగింది. ఈనాటికీ కోటి ఆరులక్షల ఎకరాలకు సాగునీటిని పంపిణీ చేస్తామని చెప్పడం భ్రమేనని మాకు అర్థమవుతోంది. కనీసం ఇప్పటికైనా జలయజ్ఞం కార్యక్రమాన్ని ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించడం జరిగింది. కేంద్రబృందం రావడం కూడా ఆలస్యమైంది. వచ్చిన తరువాత వారు ఫోటో ఎగ్జిబిషన్ చూసుకోవడం తప్ప ఏమీ జరగలేదు. కనీసం రైతులు, కూలీలు, ఆయా మండలాలలో జరుగుతున్న సహాయక చర్యలగురించి తెలుసుకోవడం శూన్యమైనది. ఈ నాటికీ సహాయక చర్యలు అందడం లేదు. ఏదేమైనా రైతుకు వ్యవసాయం మీద నమ్మకం లేని పరిస్థితి కలుగుతోంది. కాబట్టి, వ్యవసాయాన్ని రక్షించడానికి రైతుకు నమ్మకం కలిగించడం కొరకు, గ్రామీణ ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచేందుకు తగిన చర్యలు తీసుకోవలసిన అవసరమున్నది.

భూపంపిణీ ఆరవ విడత అని చెబుతున్నారు. కానీ, ఇంకా దానిని వాయిదా వేసుకుంటూ రావడం జరుగుతోంది.

మ. 02.10

మీరు నియమించినటువంటి శ్రీ కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సుల అమలు కోసం కనీసం క్షేత్ర స్థాయిలో సిబ్బందిగానీ, క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి అధికారులకు అవగాహన గానీ లేనటువంటి పరిస్థితి కనిపిస్తుంది. అలాగే అన్నింటికీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు ఉపయోగిస్తాం అంటున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం రకరకాల శాఖలకు ఆ నిధులను మళ్లించడం జరుగుతుంది. రోజుకొక జి.వొ. తీసుకువస్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు సక్రమంగా వినియోగించుకుని కష్ట జీవులకు వేతనాలు మరియు ఉపాధి కల్పించే కొరకు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి మన రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధిగా పని చేయడం లేదు. రాష్ట్రంలో విద్యుత్ కోతల గురించి లీడర్ ఆఫ్ ది అపొజిషన్ శ్రీ దాడి వీరభద్రరావు గారు చెప్పడం జరిగింది. వారు చెప్పిన దానికి మనమందరం అంగీకారం తెలుపుతున్నాం. గ్రామాలు, పట్టణాలు, నగరాలలో ఇష్టారాజ్యంగా ప్రభుత్వం విద్యుత్ కోతను విధించడం వల్ల వ్యవసాయరంగానికి, పారిశ్రామిక రంగానికి చాలా నష్టం జరుగుతున్నది. అంతేగాక, ఇళ్లలో నివసించేవారు కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిశ్రమలలో కూడా సరిగా ఉత్పత్తి జరగడం లేదు. అలాగే వ్యవసాయంలో మరియు పరిశ్రమలలో పనిచేస్తున్న కూలీలు ఉపాధిని కోల్పోయే పరిస్థితి నెలకొని ఉంది. విద్యుత్ కోతల మూలంగా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడుతుంది. ప్రభుత్వం విద్యుత్ కోతల విషయంపై దృష్టి సారించి వాటిని తగ్గించడానికి తగిన చర్యలు తీసుకోవలసిన అవసరముంది. మద్యం ముడుపుల విషయం గురించి మనమందరం రోజూ చెప్పుకుంటూనే ఉన్నాము. మద్యం కుంభకోణం మన రాష్ట్రాన్నే కుదిపేస్తు న్న పరిస్థితి ఈ రోజు నెలకొని ఉంది.

లంచాలకు, చందాలకు తేడా లేని పరిస్థితి రాష్ట్రంలో ఈ రోజు కనిపిస్తుంది. చందాలను లంచాలుగా చూపిస్తూ ఆ విషయాన్ని ఎవరో ఒక వ్యక్తి ఎసిబి వారి దృష్టికి తీసుకువెళితే, దానిపై విచారణ జరిపి ఆ విషయంపై వాస్తవాలు బయటపెట్టే విషయంలో ప్రభుత్వం వెనుకాడుతుంది. ఇప్పటికైనా ఎసిబి రిపోర్టు బయటపెట్టి లంచాలకు, చందాలకు గల తేడాను బయట పెట్ట వలసిన అవసరం ఉందని నేను కోరుతున్నాను. ఈ రోజు రాష్ట్రంలో వెలుగులోకి వస్తున్న రకరకాల కుంభకోణాల వల్ల ఐఏయస్ అధికారులందరూ కూడా భయపడుతున్నారు, ఆందోళనలు చేస్తామని చెబుతున్నారు. అనేక శాఖలలో ఉన్న ఉన్నతాధికారులు అభద్రతా భావం కలిగి ఉన్నారు. కొంతమంది అధికారులు జైళ్లలో ఉన్నారు. కాబట్టి ఈ ప్రభుత్వంలో భాగంగా పనిచేస్తున్న అధికారులకు ఆత్మవిశ్వాసం, నమ్మకం కలిగించవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. ఈ రోజు ఆరోగ్యశ్రీ పథకంలో ఉన్నటువంటి కొన్ని వ్యాధులను

రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులలో డాక్టర్లు మరియు సిబ్బంది కొరత, మందుల సరఫరా చేయనటువంటి పరిస్థితి రాష్ట్రంలో ప్రస్తుతం కనిపిస్తుంది.

ప్రజా సంక్షేమం కోసం ప్రజలకు పక్కా ఇళ్ల నిర్మాణము ఇందిరమ్మ ఇళ్లు అనే పథకాన్ని ప్రారంభించి, ఆ ఇళ్ల నిర్మాణం విషయంలో ప్రభుత్వానికి ఎటువంటి చిత్తశుద్ధి లేదు. ఆ ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి పురోగతి కనబడడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఇళ్ల నిర్మాణం కోసం బడ్జెట్ సరిగా కేటాయించకపోవడం వల్ల ఇందిరమ్మ ఇళ్లు పునాదులు, స్లాబుల స్థాయిలోనే ఆగిపోయిన పరిస్థితి ఏర్పడింది.

మరీ ముఖ్యంగా కాంట్రాక్టు మరియు అవుట్‌సోర్సింగు పద్ధతిలో ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తు న్నటువంటి లక్షా అరవై వేలమంది ఉద్యోగులు ఉన్నారు. వారికి సరైనటువంటి ఉద్యోగభద్రత, సంక్షేమం లేదు. కనీస వేతనాలు లేవు, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ లేవు. కాబట్టి ప్రభుత్వం జారీ చేసిన జి.వొ. నెం. 3 ను తప్పకుండా వారికోసం అమలు చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ అవుట్‌సోర్సింగు పద్ధతిలో ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తు న్న దాదాపు లక్షా అరవై వేలమంది ఉద్యోగులను పర్మినెంట్ చేయడానికి శ్రద్ధ వహించాలని కోరుతున్నాము. ఈనాటికీ కూడా ఇందిరమ్మ గ్రామాలలో గానీ, ఇందిరమ్మ వార్డులలో గానీ కనీస మౌలిక సదుపాయాలు లేని పరిస్థితి కనిపిస్తూ ఉంది. రక్షిత మంచినీటి సౌకర్యంతో పాటు రోడ్లు, లైట్లు, డ్రైనేజి మొదలైన సదుపాయాలను ప్రజలకు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

ఈ రోజు ముఖ్యమంత్రిగారు తన ప్రయారిటీలో నిరుద్యోగులకందరికీ ఉద్యోగాలు యిచ్చే కార్యక్రమంగా రాజీవ్ యువకిరణాలు అనే పథకాన్ని తీసుకువచ్చినట్లు వారు చెబుతున్నారు. ఈ రాజీవ్ యువకిరణాలు పథకంలో ఉన్న వాస్తవాలు ఏమిటి ? దీనివల్ల బడుగు, బలహీన వర్గాలైనటువంటి యస్.సి., యస్.టి., బి.సి.లు, మైనారిటీలకు రిజర్వేషన్లు కల్పించే పరిస్థితి ఏమైనా ఉందా? అలానే మనందరం కోరుతున్నట్లు యస్.సి., యస్.టి.ల సంక్షేమానికై ప్రణాళికలలో పేర్కొన్నటువంటి అభివృద్ధి నిధులు ఉన్నాయి. ఆ నిధులన్నిటినీ సక్రమంగా వినియోగించాలంటే దానికి ఏదైనా ఒక ప్రత్యేకమైనటువంటి చట్టం జాతీయ స్థాయిలోగాని, మన రాష్ట్ర స్థాయిలోగాని ఏర్పాటు చేస్తేనే వీలవుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

చివరగా, ధరల నియంత్రణ అనేది గవర్నరుగారి ప్రసంగంలోను, ప్రతీ సందర్భములోనూ చెప్పుకుంటూ ఉంటాము. ఈ విషయంలో ధరల నియంత్రణ మండలిని ఏర్పాటు చేస్తామని మంత్రి

శ్రీ శ్రీధర్‌బాబుగారు కూడా ప్రతి సమావేశములో చెబుతూనే వున్నారు. ఈ రోజు కిలో బియ్యం రూపాయికి ఇచ్చినందువల్లనే మొత్తం మన ఆకలంతా తీరుతుందని మేము అనడంలేదు. ప్రజలు అడగక ముందే యిచ్చారు. కాని వారు ఎన్నికల సందర్భంగా ఇచ్చినటువంటి వాగ్దానం ఆహార భద్రత, అలానే నాలుగు కిలోలుకాదు, ఆరు కిలోల పప్పు దినుసులు ఇస్తాము, చౌకధరలకు అందజేస్తామని చెప్పినమాట వాస్తవంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది.

మిస్టర్ ఛైర్మెన్ః ఒక్క రూపాయికే కిలో బియ్యం అనేది ఎలక్షన్ తరువాత చెప్పిన మాట.

శ్రీ జల్లి విల్సన్ః ఎలక్షన్ తరువాత రూపాయికే కిలో బియ్యం ఇవ్వమని ఎవరూ అడగలేదు. కానీ ఎన్నికల సందర్భంగా వారిచ్చినటువంటి వాగ్దానాలు, అలానే ప్రభుత్వ వేదికలమీద ఇచ్చినటువంటి హామీలు, వీటన్నింటినీకూడా అమలు జరిపేందుకు ఈ ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉండాలని, అప్పుడు మాత్రమే గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పడానికి మాకు, ధన్యవాదాలను స్వీకరించడానికి వారికి అర్హత ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ, ఈ రాష్ట్రంలో అన్ని వర్గాల, అన్ని ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించి, కాలక్షేపం చేయకుండా ప్రజలకు సుపరిపాలన అందించాలని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మెన్ః మీరు లంచాలకు, చందాలకు ఏదో తేడా బయటపెడతానన్నారు. ఏమిటా తేడా ?

జల్లి విల్సన్ః అధ్యక్షా, ఈ మద్యం సిండికేట్లు అధికారులకు మరియు ఇతరులకు లంచాలు ఇస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని రాజకీయ పార్టీలకు గానీ, ముఖ్యంగా వామపక్షాలకు ఇచ్చినటువంటి చందాల్ని కూడా లంచాలుగా చూపించి, దీనిని అవినీతిగా చూపించడం జరుగుతోంది. మా దగ్గర ఎలాంటి చందాలు ఇచ్చినా వాటికి రసీదులు, అకౌంట్సుకు సంబంధించిన అన్ని వివరాలు వుంటాయి. మేము ఛాలెంజ్ చేస్తున్నాము. అవసరమైతే అన్ని వివరాలను చూపించడానికి మేము సిద్ధంగా వున్నాము.

మిస్టర్ ఛైర్మెన్ః దానికి, దీనికి భేదం ఉందంటారు?

జల్లి విల్సన్ః అధ్యక్షా, భేదం ఉందండీ. ఆ తేడాను గమనించాలని సభ్యులను మేము ఈ సందర్భంగా కోరుతున్నాము. వారు చేస్తు న్న ఆరోపణలకు సంబంధించిన రిపోర్టు వస్తే, దానిని మా ముందు పెడితే మేము సమాధానం చెప్పడానికి వీలుంటుంది.

Mr. CHAIRMAN: Now, it is 2.15 p.m. Tomorrow, we will continue the discussions. Now, the House is adjourned to meet at 10.00 a.m. tomorrow the 24th day of February, 2012.

(Then the House adjourned at 2.18 p.m., to meet again on 24.02.2012 at 10.00 a.m.)